సూర్య 19వ వసంతంలోకి ...
www.suryaa.com
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
ఆదివారం | 2 నవంబర్ 2025 | హైదరాబాద్
సంపుటి 19 | సంచిక 12
| పేజీలు 10+8 | వెల: రూ. 8.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞ కరెంట్ అఫైర్స్
☞ నమూనా ప్రశ్నాపత్రాలు
☞ విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం, కార్తీక మాసం ద్వాదశి రా.1.15 వరకు, పూర్వాభాద్ర మ.1.54, వర్జ్యం రా.11.08 నుంచి 12.40 వరకు
రాహుకాలం సా.4.50 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.3.54 నుంచి 4.40 వరకు

# మన స్పందనే ముందు

- అంతర్జాతీయ సంక్షోభాలపై స్పందించేది భారతేనన్న ప్రధాని
- మావోయిస్టు ఉగ్రవాదాన్ని, నక్సలిజాన్ని తుడిచిపెట్టే దిశగా భారత్
- రాష్ట్రాల అభివృద్ధితోనే దేశం పురోగమిస్తుందనేదే మా ప్రభుత్వ విధానం
- నవ రాయపూర్‌లో బ్రహ్మ కుమారీల భవనాన్ని ప్రారంభించిన ప్రధాని
- గురువులైన జానకీ దీదీ, రాజయోగిని దాది హృదయ మోహిని నా జీవితంలో ప్రత్యేక వ్యక్తులు : ప్రధాని నరేంద్ర మోడీ


6 లో

అంతర్జాతీయ సంక్షోభాల సమయంలో భారత్ అందరికంటే ముందే స్పందిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. విపత్కర సమయాల్లో సాయం చేసేందుకు భారత్ ఎప్పుడూ ముందు ఉంటుందని చెప్పారు. శనివారం ఛత్తీస్గఢ్ రాజధాని నవ రాయ్పుర్లో ఏర్పాటు చేసిన బ్రహ్మ కుమారీలకు సంబంధించిన భవనాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. రాష్ట్రాల అభివృద్ధితోనే దేశం పురోగమిస్తుందనేదే తమ ప్రభుత్వ విధానమని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యంలో బ్రహ్మ కుమారీలు కీలక పాత్ర పోషించాలని కోరారు. బ్రహ్మకుమారీ గురువులైన జానకి దీదీ, రాజయోగిని దాది హృదయ మోహిని ఇద్దరు తన జీవితంలో ప్రత్యేకమైన వ్యక్తులని చెప్పారు. "బ్రహ్మకుమారీలతో నాకు ఎన్నో ఏళ్లుగా మంచి అనుబంధం ఉంది. నేను ఇక్కడ అతిథిని కాదు. మీలో ఒకడిని. మీరు చేస్తున్న ప్రయత్నాలను చాలా సార్లు గమనించాను.

# పెట్టుబడులకు పెద్దపీట

- ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ మార్క్ లామీ బృందం సైతం భేటీ
- ప్రభుత్వ సలహాదారుగా తనను నియమించడంపై ఎంఎల్‌ఏ సుదర్శన్ రెడ్డి థ్యాంక్స్
- ఐటీ, ఫార్మా, ఏరోస్పేస్, డిఫెన్స్ అంశాలపై క్రిస్టోఫర్ కూటర్ బృందంతో చర్చ
- తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని కెనడా హైకమిషనర్‌ను కోరిన సీఎం
- కెనడా ప్రతినిధులను కోరిన సీఎం రేవంత్ రెడ్డి


2 లో

తెలంగాణ లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని కెనడా ప్రతినిధులని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. నిన్న శనివారం రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డితో హైకమిషనర్ ఆఫ్ కెనడా టు ఇండియా క్రిస్టోఫర్ కూటర్ బృందం సభ్యులు సమావేశం అయ్యారు. ఈ భేటీలో ఐటీ, ఫార్మా, ఎయిర్‌స్పేస్, డిఫెన్స్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో కెనడాతో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంపై సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు.


6 లో

## దేశాన్ని బలహీనపరుస్తున్న ఎన్‌డిఏ

- ఈ ప్రభుత్వం విభజన రాజకీయాలు చేస్తోంది
- బీహార్‌లోని బెగుసరాయ్‌లో ఎన్నికల ప్రచారంలో ప్రియాంక గాంధీ

## రేపటి నుండి మెట్రో రైలు సమయాల్లో స్వల్పంగా మార్పు


2 లో

- ఉదయం 6 గంటలకు మొదటి రైలు
- రాత్రి 11 గంటలకు చివరి మెట్రో రైలు

హైదరాబాద్ మెట్రో రైలు సమయాల్లో 3 నుంచి స్వల్పంగా మార్పు చేసినట్లు ఎల్ అండ్ టీ సంస్థ ప్రకటించింది. ప్రతిరోజూ అన్ని టెర్మినల్స్ నుంచి ఉదయం 6 గంటలకు మొదటి రైలు బయలుదేరుతుందని, రాత్రి 11 గంటలకు చివరి మెట్రో రైలు అని తెలిపింది.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## గాంధీజీ స్ఫూర్తితో శాంతియుత ప్రార్థనలు

- 42% రిజర్వేషన్లు అమలు అయ్యేలా అందరి మనసులు మారాలి
- తెలంగాణ ప్రభుత్వం చట్ట పరంగా, న్యాయ పరంగా చేయాల్సినవి చేసి గవర్నర్ ద్వారా ఢిల్లీకి పంపినం
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించడానికి సకల జనులు ఇటీవల ఐక్యంగా నిర్వహించిన బంద్ సక్సెస్
- మంత్రి పొన్నం ప్రభాకర్


2 లో

బీసీలకు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నదని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. శనివారం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు సాకారం చేసుకోవడానికి బాపు ఘాట్ వద్ద జరిగిన ప్రార్థనల అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు.

## ఉద్దండ నేతలున్నా నత్తనడకన అభివృద్ధి

ఇది నల్లగొండ పార్లమెంట్ ముఖచిత్రం





2 లో

## కరీంనగర్‌లో జాగృతి జనం బాటకు ప్రజల విశేష స్పందన

రైతులు, విద్య, వైద్యం, మైనారిటీల సమస్యలపై ప్రభుత్వాన్ని ఆక్షేపించిన కవిత

## తెలంగాణను ఎకో టూరిజం హబ్ చేస్తాం

- పర్యావరణాన్ని పరిరక్షిస్తూ... పర్యాటకాన్ని పెంపొందిస్తాం
- రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ


2 లో

తెలంగాణను ఎకో టూరిజం హబ్ చేస్తామని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. హైదరాబాద్ మహా నగరానికి అతి సమీపంలో ఉన్న నర్సాపూర్ అడవులను ప్రకృతి ప్రేమికులతో పాటు పర్యాటకులకు నచ్చేలా అర్బన్ ఎకో పార్క్‌ను తీర్చిదిద్దామన్నారు. శనివారం ఆమె నర్సాపూర్ నియోజకవర్గంలో ఎకో పార్క్, కాటేజీలను ప్రారంభించారు.

## అంతా ఇంతే!



మనం కూడా కేరళకు వెళ్దాం !

## బీసీలకు 42 % రిజర్వేషన్లపై రాజకీయ పార్టీలు చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి

- రిజర్వేషన్ల సాధనకై బీసీలు ఏకం కావాలి
- బంద్ సక్సెస్ స్ఫూర్తితో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలి
- 80 కుల సంఘాల జేఏసీ కో ఆర్డినేటర్ల సమావేశంలో తెలంగాణ బీసీ జేఏసీ ఛైర్మన్ ఆర్.కృష్ణయ్య
- హాజరైన బీసీ జేఏసీ నేతలతో పాటు విద్యార్థి, కుల, కేంద్ర, రాష్ట్ర ఉద్యోగ సంఘాల నేతలు


7 లో

## విద్యార్థి దీక్షను విజయవంతం చేద్దాం


7 లో

బీసీ జేఏసీ కోఆర్డినేటర్ గుజ్జ సత్యం

బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధన కొరకై ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణంలో బిసి విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో నవంబర్ 4వ తేదీ నుండి 8 వరకు ఏర్పాటుచేసిన విద్యార్థి దీక్షకు మద్దతుగా హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య , నారగోని , బిసి జాయింట్ యాక్షన్ కమిటీ స్టేట్ కోఆర్డినేటర్ గుజ్జ సత్యం మాట్లాడుతూ.... బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు న్యాయమైన డిమాండ్ చేశారు.

## ప్రజలు కారును షెడ్డుకి పంపారు


2 లో

- బిల్లా రంగాలు ఆటోల్లో తిరుగుతున్నారు
- జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో సీఎం రేవంత్

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారం ఊపందుకుంది. బోరబండలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్, బీజేపీలపై విరుచుకుపడ్డారు. ప్రజలు కారు (బీఆర్ఎస్)ను షెడ్డుకి పంపించారని, ఇప్పుడు బిల్లారంగాలు జూబ్లీహిల్స్‌లో ఆటోల్లో తిరుగుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు.



జీవించడం ప్రపంచంలో అత్యంత అరుదైన విషయం. చాలా మంది ఉన్నారు, అంతే."

- ఆస్కార్ వైల్డ్



"గొప్ప పని చేయడానికి ఏకైక మార్గం మీరు చేసే పనిని ప్రేమించడం."

- స్టీవ్ జాబ్స్



"మీరు కలలు కనగలిగితే, మీరు దానిని చేయగలరు."

- వాల్ట్ డిస్నీ





# దేవదాయ భూముల రక్షణకు చర్యలు

● రేవంత్ రెడ్డి సర్కార్ కీలక నిర్ణయం ● ఏపీ ఎండోమెంట్ యాక్ట్ 1987 సవరణకు కసరత్తు

● సెక్షన్ 83, 84 తొలగించాలని నిర్ణయం ● వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో.. బిల్లును ప్రవేశపెట్టనున్న తెలంగాణ ప్రభుత్వం

● హైదరాబాద్ పరిధిలో వందల ఎకరాలు, భవనాల ఆక్రమణ ● ఆక్రమించిన ఆస్తులను వెనక్కి తీసుకోనున్న ప్రభుత్వం

● పోలీస్, హైడ్రా సాయంతో ఆక్రమణల తొలగింపునకు కసరత్తు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలోని దేవదాయ భూములను రక్షించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేవదాయ ఆస్తుల సంరక్షణపై చర్యలు వేగవంతం చేస్తూ, ఆంధ్రప్రదేశ్ ఎండోమెంట్ యాక్ట్%-%1987లో సవరణలకు కసరత్తు ప్రారంభించింది. ముఖ్యంగా సెక్షన్ 83, 84లను తొలగించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఈ సవరణ బిల్లును ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. హైదరాబాద్ పరిధిలో వందల ఎకరాల దేవదాయ భూములు, భవనాలు ఆక్రమణకు గురైనట్లు గుర్తించిన అధికారులు, ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకునే చర్యలు ప్రారంభించారు. ఆక్రమణల తొలగింపులో పోలీసు, హైడ్రా సహకారాన్ని తీసుకునే యోచనలో ప్రభుత్వం ఉంది. దేవాలయ ఆస్తులపై ఎలాంటి అక్రమ ఆక్రమణలు ఉండకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది.

**ఇటు ప్రభుత్వ స్థలంలో భారీ అక్రమ నిర్మాణం కూల్చివేత**

మియాపూర్లోని సర్వే నంబర్ 100లో వెలిసిన భారీ అక్రమ నిర్మాణం ను హైడ్రా సహకారంతో హెచ్ఎండీఏ ఫెన్సింగ్ తొలగించింది. హైదరాబాద్ మహానగరంలో ప్రభుత్వ స్థలాల్లో అక్రమ కట్టణాలు, నిర్మాణాలను కూల్చేస్తూ కోట్ల రూపాయల ఆస్తులను కాపాడుతున్న హైడ్రా మరోసారి బుల్డోజర్లకు పని చెప్పింది. నగరంలోని శేరిలింగంపల్లి మండల పరిధిలోని మియాపూర్లో సర్వే నంబరు 100ల వెలిసిన భారీ అక్రమ నిర్మాణాన్ని హైడ్రా కూల్చి వేసింది. సర్వే నంబర్లు మార్చి, ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి అక్రమ నిర్మాణం జరిపారంటూ హైడ్రాకు స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో అక్రమ నిర్మాణాన్ని తొలగించేందుకు హెచ్ఎండీఏ, హైడ్రా అధికారులు ఇవాళ ఉదయం రంగంలోకి దిగారు. దీంతో అక్కడ భారీగా పోలీసులను మోహరించారు. అక్రమ నిర్మాణంపై అనుమతులు : నిర్మాణదారులు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించడమే కాకుండా అనుమతులు పొందేందుకు అక్రమ మార్గాన్ని ఎంచుకున్నారు. ప్రభుత్వ స్థలమైన 100 సర్వే నంబర్కు బదులుగా అమీన్పూర్ మున్సిపాలిటీకి చెందిన 307, 308 సర్వే నంబర్లను ఉపయోగించి నిర్మాణానికి అనుమతులు తీసుకున్నట్లు స్థానికులు ఆరోపించారు. ప్రభుత్వ ఫెన్సింగ్ తొలగించి అక్రమ నిర్మాణం : స్థానికుల ఫిర్యాదు మేరకు నిర్మాణదారులు అక్రమంగా అనుమతులు పొందారని, ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు చేపట్టారని తేలడంతో వారిపై అధికారులు చర్యలు తీసుకున్నారు. కబ్జాదారులు గతంలో హెచ్ఎండీఏ ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ తొలగించి అక్రమ నిర్మాణం చేపట్టారు. గతంలో ఈ స్థలంపై హైకోర్టు ప్రభుత్వ భూమిగా తీర్పు ఇచ్చింది. ఇప్పటికీ సుప్రీంకోర్టులో దీనిపై స్టేటస్ కో కూడా ఉంది. నిర్మాణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ : ఈ నేపథ్యంలో అక్రమ నిర్మాణాన్ని కూల్చేందుకు హెచ్ఎండీఏ, హైడ్రా అధికారులు రంగంలోకి దిగారు. కూల్చివేత సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు అధికారులు భారీగా పోలీసులను, హైడ్రా సిబ్బందిని మోహరించారు. ఈ భూ వివాదంపై, అక్రమ నిర్మాణానికి అనుమతులు ఇచ్చిన వారిపై, అలాగే ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. చెరువుల హద్దులను గుర్తిస్తున్నామన్నా హైడ్రా కమిషనర్ : మేడ్చల్, దుండిగల్, దేవరయాంజాల్, కొంపల్లి, శామీర్పేట, గాజులరామారం, పేట్బషీరాబాద్, కూకట్పల్లి, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి ప్రాంతాల్లోని చెరువుల హద్దులను గుర్తిస్తున్నామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. అయితే ప్రస్తుతం 35-40 చెరువులకు హద్దులను నిర్ణయించామని ఆయన పేర్కొన్నారు. దీనికి సంబంధించిన ప్రాథమిక నోటిఫికేషన్లను త్వరలో విడుదల చేస్తామని రంగనాథ్ వెల్లడించారు.

**తుది నోటిఫికేషన్ త్వరలో విడుదల :** ఈ చెరువుల హద్దుల విషయంలో పౌరుల నుంచి అభ్యంతరాలు, ఫిర్యాదులు, సూచనలను స్వీకరించేందుకు రెండు నెలల సమయం ఉంటుందన్నారు. ఆయన వద్దకు వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించి ఆయా చెరువుల తుది నోటిఫికేషన్ను ప్రకటిస్తామని ఆయన తెలిపారు. గతంలోనే ప్రాథమిక నోటిఫికేషన్ విడుదలైందని, వాటిపై వచ్చిన అభ్యంతరాలను ఇప్పుడు పరిష్కరించి తుది నోటిఫికేషన్ ఇస్తామని రంగనాథ్ తెలిపారు. హైడ్రా ఇప్పటి వరకూ నగరంలో వేల కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ స్థలాలను స్వాధీనం చేసుకుంది. అక్రమార్కుల వల నుంచి ప్రభుత్వ స్థలాలను స్వాధీనం చేసుకుంది.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలి

● కెనడా ప్రతినిధులను కోరిన సీఎం రేవంత్ రెడ్డి ● ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ మార్క్ లామీ బృందం సైతం భేటీ ● ప్రభుత్వ సలహాదారుగా తనను నియమించడంపై ఎంఎల్ఏ సుదర్శన్ రెడ్డి థ్యాంక్స్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని కెనడా ప్రతినిధులని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. నిన్న శనివారం రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డితో హైకమిషనర్ ఆఫ్ కెనడా టు ఇండియా క్రిస్టోఫర్ కూటర్ బృందం సభ్యులు సమావేశం అయ్యారు. ఈ భేటీలో ఐటీ, ఫార్మా, ఎయిర్‌స్పేస్, డిఫెన్స్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో కెనడాతో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంపై సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు . ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను కెనడా హైకమిషనర్‌కు వివరించారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కెనడా హైకమిషనర్‌కి సీఎం విజ్ఞప్తి చేశారు. స్టార్టప్స్, ఎడ్యుకేషన్, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్‌లోనూ పెట్టుబడుల పెట్టడానికి ముందుకు రావాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో కెనడా మినిస్టర్ ఎడ్ జాగర్ , ట్రేడ్ కమిషనర్ విక్రమ్ జైన్, కారెన్ , తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డితో ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ మార్క్ లామీ బృందం భేటీ అలాగే, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఫ్రాన్స్ కాన్సులేట్ జనరల్ మార్క్ లామీ బృందం మర్యాదపూర్వకంగా సమావేశం అయ్యారు. ఈ భేటీలో హైదరాబాద్‌లో ఫ్రాన్స్ ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిపై చర్చించారు. హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఫ్రాన్స్ బృంద సభ్యులని సీఎం కోరారు. హైదరాబాద్‌లో ఫ్రెంచ్ బ్యూరో కార్యాలయాన్ని మరింత బలోపేతం చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మౌద్ మిక్వా, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన సుదర్శన్ రెడ్డి మరోవైపు.. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇవాళ(శనివారం) రాష్ట్ర సచివాలయంలో సుదర్శన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు సుదర్శన్ రెడ్డి. అలాగే, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర నేతలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

# గాంధీజీ స్ఫూర్తితో శాంతియుత ప్రార్థనలు

● 42% రిజర్వేషన్లు అమలు అయ్యేలా అందరి మనసులు మారాలి

● తెలంగాణ ప్రభుత్వం చట్ట పరంగా, న్యాయ పరంగా చేయాల్సినవి చేసి గవర్నర్ ద్వారా ఢిల్లీకి పంపినం

● రాష్ట్ర సాధన కోసం సకల జనులు ఏ విధంగా ఉద్యమం చేశారో ● బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించడానికి సకల జనులు ఇటీవల ఐక్యంగా నిర్వహించిన బంద్ సక్సెస్ ● మంత్రి పొన్నం ప్రభాకర్

తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీసీలకు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నదని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. శనివారం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు సాకారం చేసుకోవడానికి బాపు ఘాట్ వద్ద జరిగిన ప్రార్థనల అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. బాపు ఘాట్ దగ్గర తెలంగాణ బీసీ కమిషన్ ఆధ్వర్యంలో గాంధీజీ ఆలోచన విధానం మేరకు శాంతియుతంగా ఇక్కడ కార్యక్రమం చేపట్టడం జరిగింది. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేలా అందరి మనసులు మారాలని ఇక్కడ ప్రార్థనలు చేయడం జరిగింది

మహాత్మా గాంధీ ఆలోచనలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం చట్ట పరంగా ,న్యాయ పరంగా చేయాల్సినవి చేసి గవర్నర్ ద్వారా ఢిల్లీకి పంపించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సకల జనులు ఏ విధంగా ఉద్యమం చేశారో ఇప్పుడు కూడా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు సాధించడానికి సకల జనులు ఇటీవల ఐక్యంగా బంద్ నిర్వహించి కార్యాచరణ తీసుకోవడం జరిగింది. శివుని పటంలో పాము , నంది , నెమలి ,ఎలుక వీటన్నిటికి ఒకదానికి ఒకటి పడవు..కానీ శివుడి దగ్గర కలిసి ఉంటాయి. ఇప్పుడు రాజకీయాలకు అతీతంగా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు సాధించడానికి అందరూ ముందుకు రావాలి.

అన్ని రాజకీయ పార్టీలుగా వ్యక్తులుగా ,ప్రజా ప్రతినిధులు గా ,రాజకీయ నాయకులుగా వేరు..ఈ కార్యాచరణ సాధించడానికి అందరూ ఐక్యంగా అన్ని వర్గాలు మనం రిజర్వేషన్లు సాధించుకోవాలి. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వంలో 42 శాతం రిజర్వేషన్లు రాహుల్ గాంధీ ఆలోచన మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ముందుకు పోతున్నాం. మేము చిత్తశుద్ధి తో చేయాల్సినవి చేశాం.. ఇంకా ఏమైనా మంచి ఆలోచన ఉంటే చెప్పండి అందరం అక్కడికి వచ్చి సాధించుకుందాం. తెలంగాణ లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు సాధించడానికి దేశానికి రోల్ మోడల్ గా ఉండాలి

**నెహ్రూపై ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి**

స్వర్గీయ మాజీ ప్రధాని నెహ్రూ పై ప్రధాని నరేంద్రమోడీ చేసిన వ్యాఖ్యలు వెకక్కి తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రబాకర్ డిమాండ్ చేశారు. స్వాతంత్ర ఉద్యమం గురించి తెలవని ప్రధాని నరేంద్ర మోడీ నెహ్రూ నీ అవమానించే విధంగా మాట్లాడుతూ పాక్ అక్రమత కశ్మీర్ గురించి మాట్లాడుతున్నారు. ప్రధాన మంత్రి చరిత్ర తెలుసుకోండి. ఆనాడు హైదరాబాద్ నిజాం నవాబు ముస్లిం ప్రజలు హిందువులు.. రాజు కోరుకున్నారు పాకిస్థాన్ లో కలవాలి అని ప్రజలు భారతదేశంలో విలీనం కావాలని కోరుకున్నారు. జమ్మూ కాశ్మీర్ ప్రాంతంలో ఆనాటి రాజు హారిసింగ్ హిందువు ప్రజలు ముస్లింలు ..ప్రజలు పాకిస్తాన్ లో కావాలంటే రాజు భారతదేశంలో విలీనం కావాలనుకున్నారు..ఇది చరిత్ర. నెహ్రూ ఆలోచన మేరకు సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ ఈ రెండు అంశాలు పరిశీలించారు. అనాడు స్వాతంత్ర్య ఉద్యమంలో లేని చరిత్ర ..ఎన్నడూ కూడా భారత రాజ్యాంగంలో భారత దేశ నిర్మాణానికి ఉపయోగపడని మీరు నెహ్రూ ని విమర్శించేదాక దిగజారారు. గాంధీ కుటుంబం పైన స్వతంత్రంలో అహింసా పద్ధతిలో స్వాతంత్రం సాధించిన గాంధీజీ పట్ల ,ఉక్కు మహిళా ఆయన ఇందిరా గాంధీ పట్ల ద్వేషభావం పెంచుకొని మాట్లాడుతున్నారు. ఈవిధంగా అవమానపరిచే విధంగా మాట్లాడితే భారతదేశ ప్రజలు ఊరుకోరు చరిత్ర క్షమించదు.మీరు చరిత్రలో హీనులుగా మారకుండా ఉండాలంటే ఇలాంటి వ్యాఖ్యలు ఉపసహంరించుకోవాలని డిమాండ్ చేస్తున్న.

**కేటీఆర్‌పై ఎన్నికల కమిషన్ కేసు నమోదు చేయాలి**

బీఆర్ఎస్ నేత కేటీఆర్ పై ఎన్నికల కమిషన్ సుమోటో గా తీసుకొని కేసు నమోదు



చేయాలి అని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.

పది సంవత్సరాల పాలనలో అక్రమంగా సంపాదించిన అహంతో జూబ్లీహిల్స్ ఓటర్లను కొనుగోలు చేసే పద్ధతిలో ఓటు కి 5 వేలు అడుక్కోండి అని చెప్తున్న మాట అక్షేపణీయం. ఎన్నికల కమిషన్ కు కాంగ్రెస్ పార్టీ పక్షాన పిర్యాదు చేస్తున్నాం. ఓటుకు 5 వేల చొప్పున ప్రస్తావన తెచ్చిన అంశాన్ని ఎన్నికల కమిషన్ సుమోటో గా తీసుకొని కేటీఆర్ పై కేసు పెట్టాలి. చరిత్రలో అందరికీ తెలుసు హుజురాబాద్ ఉప ఎన్నికల్లో ఓటు కు ఆరు వేలు ఇచ్చిన సంస్కృతి మీది

ప్రజల అభిమానంతో అభివృద్ధి చేస్తూ..మరింత అభివృద్ధి చేస్తామని విశ్వాసం కలిగిస్తూ ఓట్లు అడుగుతున్నాం. జూబ్లీహిల్స్ ప్రజలు ఆలోచన కలిగినవారు.. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో మాదిరి కాంగ్రెస్ కి ఓటు వేసి గెలిపిస్తారు. మేము 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్,నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,వడ్డీలేని రుణాలు,నూతనంగా ఉద్యోగాలు ఇచ్చాం. హైదరాబాద్ అభివృద్ధి చేస్తూ డ్రింకింగ్ వాటర్ ,డ్రైనేజీ ,రోడ్లు మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించాం. మా అభ్యర్థి చదువుకున్న వ్యక్తి పనిచేయగలిగే శక్తి ఉన్న నవీన్ యాదవ్ ను ఆశీర్వదిస్తున్నారు..

ప్రజా పాలన ప్రభుత్వం ప్రజలకు న్యాయం చేయాలనే ఆలోచిస్తున్న ప్రభుత్వం. ఉప ఎన్నికల్లో ఓటుకు 5 వేలు తీసుకోండి అని చెప్తున్న ఆ పార్టీ దుస్థితి చూసి జాలి పడాలి. కాంగ్రెస్ పార్టీ నీ ఎదుర్కోవడానికి బీజేపీ బీఆర్ఎస్ లు కుమ్మక్కై బీజేపీ మూడంకెలు దాటని వ్యక్తిని అభ్యర్థిగా పెట్టింది. మీరు బీజేపీ కి వేసిన బీఆర్ఎస్ కి ఓటు వెళ్తుంది.. బీఆర్ఎస్ కి వేసిన బీజేపీ కి పోతుంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి జూబ్లీహిల్స్ అభివృధినీ కాంక్షించండి అని మంత్రి పొన్నం పేర్కొన్నారు.

# ప్రజలు కారును షెడ్డుకి పంపారు..

● బిల్లారంగాలు ఆటోల్లో తిరుగుతున్నారు"

● జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో సీఎం రేవంత్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారం ఊపందుకుంది. బోరబండలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్, బీజేపీలపై విరుచుకుపడ్డారు. ప్రజలు కారు (బీఆర్ఎస్)ను షెడ్డుకి పంపించారని, ఇప్పుడు బిల్లారంగాలు జూబ్లీహిల్స్‌లో ఆటోల్లో తిరుగుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు.

పేదల దైవం పీజేఆర్ మరణించినప్పుడు ఆయన కుటుంబానికి స్థానాన్ని ఏకగ్రీవంగా ఇవ్వాలని అన్ని పార్టీలు, టీడీపీ కూడా మద్దతు తెలిపినప్పటికీ అప్పటి సీఎం కేసీఆర్ మాత్రం పోటీ అభ్యర్థిని నిలబెట్టారని రేవంత్ గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని పిలుపునిచ్చారు.

కష్టాలు కన్నీళ్లలో మీకు అండగా ఉంటాడని తెలిపారు. వందల కోట్ల నిధులను తీసుకువచ్చి తెలంగాణనుఅభివృద్ధి చేస్తానన్నారు. ముప్పై వేల మెజార్టీతో గెలిపించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు పిలుపు నిచ్చారు.



# తెలంగాణను ఎకో టూరిజం హబ్ చేస్తాం

● పర్యావరణాన్ని పరిరక్షిస్తూ... పర్యాటకాన్ని పెంపొందిస్తాం ● రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

తెలంగాణ బ్యూరో ప్రతినిధి తెలంగాణను ఎకో టూరిజం హబ్ చేస్తామని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. హైదరాబాద్ మహా నగరానికి అతి సమీపంలో ఉన్న నర్సాపూర్ అడవులను ప్రకృతి ప్రేమికులతో పాటు పర్యాటకులకు నచ్చేలా అర్బన్ ఎకో పార్క్ ను తీర్చిదిద్దామన్నారు. శనివారం ఆమె నర్సాపూర్ నియోజకవర్గంలో ఎకో పార్క్, కాటేజీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. పర్యాటకులను మరింతగా ఆకట్టుకోవడంతో పాటు ప్రముఖ పర్యాటక కేంద్రంగా నర్సాపూర్ అడవులను తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో తమ ప్రభుత్వం అర్బన్ ఎకో పార్కులో అధునాతన సౌకర్యాలతో కాటేజీల నిర్మాణాన్ని చేపట్టిందన్నారు. అటవీ శాఖ,ప్రైవేటు భాగస్వామ్యంతో అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. హైదరాబాద్-మెదక్ జాతీయ రహదారికి సమీపంలో ఉన్న ఈ అటవీ ప్రాంతాన్ని మరింత డెవలప్ చేయబోతున్నట్లు తెలిపారు.

నర్సాపూర్‌కు ఎవరు వచ్చినా ...అర్బన్ ఎకో పార్కును సందర్శించి అక్కడి పరిసరాలు, ప్రకృతి అందాలను తనివితీరా ఆస్వాదించేలా సౌకర్యాలు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఇక్కడ వాచ్‌టవర్ అందరినీ ఆకట్టుకుంటుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. వాచ్‌టవర్ ఎక్కి అటవీ ప్రాంతం అంతా చూడటం ఓ గొప్ప అనుభూతిగా ఉంటుదన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ శివార్లలో ఉన్న ప్రైవేట్ కాటేజీలను తలదన్నేలా ఇక్కడ అర్బన్ ఎకో పార్కులో సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు.

ఇక ప్రస్తుతం నగరాలన్నీ కాలుష్యం బారిన పడుతున్నాయి, ఈ నేపథ్యంలో పచ్చదనం కాపాడేందుకు ఎకో పార్కులను మెరుగుపరచడం, మరింత అభివృద్ధి చేయడం అనివార్యంగా మారిందని మంత్రి వివరించారు. గతంలో మన మానవ జీవన విధానం అడవుల్లోనే ప్రారంభమైందని, ఇప్పుడు పట్టణీకరణ పేరుతో పెరిగిన కాలుష్యం కారణంగా%ఠ% ప్రజలంతా మళ్ళీ అడవుల వైపు చూస్తున్నారన్నారు. అందుకే తమ ప్రభుత్వం అర్బన్ ఎకో పార్కు అభివృద్ధి పరిచిందన్నారు. ప్రస్తుత యాంత్రీకరణ జీవన విధానంలో వారంతంలో ఒక్కసారైన కుటుంబం ఇలాంటి ఆహ్లాదకరమైన వాతావరణంలో గడిపేందుకు అర్బన్ ఎకో పార్క్ లో అన్నీ సౌకర్యాలు ఉన్నాయన్నారు. అయితే కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలకు అడవులను ఫోన్‌లలో, ఇన్‌స్టాగ్రాం రీల్స్ లో చూపుతున్నారని, దీనంత దారుణం మరొకటి లేదని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఇవన్నీ కళ్లముందు సహజ సిద్ధంగా సాక్షాత్కరిస్తే అద్భుతంగా ఉంటుందని వివరించారు. అందుకే అర్బన్ ఎకో పార్కులను అటవీ శాఖ ఏర్పాటు చేసిందన్నారు. పర్యాటక పరంగా నర్సాపూర్ మరింత అభివృద్ధి చెందనుందని, ఇప్పటికే అర్బన్ పార్కుకు సందర్శకుల తాకిడి పెరిగిందని అధికారులు చెబుతున్నట్లు మంత్రి తెలిపారు.

ఈ ఎకో పార్క్ లో పాత కాటేజీల పనులు పూర్తి చేయడంతో పాటు కొత్తగా మరిన్ని అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. నీరు నిల్వ ఉండే ప్రాంతంలో 21 కాటేజీలు, ఒకే బ్లాక్‌లో ఉండే విధంగా మరో 12 కాటేజీలు, ఎన్విరాన్‌మెంట్ ఎడ్యుకేషన్ సెంటర్, సెమినార్ హాల్, ఇండోర్, అవుట్‌డోర్ గేమ్స్, నెట్ క్రికెట్‌తో పాటు స్విమ్మింగ్ పూల్, పర్యాటకులకు భోజన సదుపాయం కల్పించేందుకు రెస్టారెంట్, దానిని ఆనుకొని కిచెన్ నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు.

అంతేగాక కాటేజీల పరిసరాల్లో అక్కడక్కడ ఖాళీ స్థలంతో పాటు కొంత ఏరియాలో మొక్కలు నాటామన్నారు. 4,300 ఎకరాలలో జిల్లా అటవీ విస్తీర్ణం ఉండగా 600 ఎకరాలలో నర్సాపూర్ అర్బన్ ఎకో పార్కు, ఆఫీసర్స్ గెస్ట్‌హౌజ్, పర్యాటకుల కాటేజీలు, రిసెప్షన్ సెంటర్స్, కిచెన్ కం స్టోరేజీ తదితర వసతులను మెరుగుపరుస్తున్నట్లు మంత్రి తెలిపారు. పార్కులో చెక్‌డ్యామ్స్, రాక్ ఫీల్ డ్యాం ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అలాగే పార్కులో ట్రెక్కింగ్, సైక్లింగ్ వంటి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. దీంతో పాటు నర్సాపూర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో చిన్న కొండలు, రాతి మైదానాలతో కూడి ఉంటుందన్నారు. చుక్కల జింకలు, నెమళ్లు, నాలుగు కొమ్ముల జింకలు, అడవి పందులు వంటి జంతువులు ఇక్కడ నివసిస్తున్నాయని మంత్రి తెలిపారు.

అతిథి గదులతో కూడిన బ్యాంకెట్ హాల్ , పర్యావరణ విద్యా కేంద్రం (క్లాస్ రూములు, బోర్డ్ రూమ్, మ్యూజియం) ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. నడక మార్గాలు, నీరు, విద్యుత్, అగ్ని మాపక వ్యవస్థ,తో పాటు సీసీ కెమెరాల మానిటరింగ్ వ్యవస్థ, పిల్లల ఆట స్థలం, బాక్స్ క్రికెట్, టేబుల్ టెన్నిస్, చెస్ మొదలైన ఆటలు ఆడుటకు సౌకర్యాలు ఏర్పాటు చేశామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, ప్రిన్సిపల్ సెక్రటరీ పర్యావరణం అడవులు సైన్స్ అండ్ టెక్నాలజీ హమ్మద్ నదీమ్ ,ప్రధాన అటవీ సంరక్షణ అధికారి,సువర్ణ, ముఖ్య అటవీ సంరక్షణ అధికారి ప్రియాంక వర్గీస్,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్,మృగవని గ్రూప్ ఆఫ్ రిసార్ట్స్ ఎండి ,విష్ణు చైతన్య రెడ్డి ,జిల్లా అటవీ అధికారి జోజీ, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి,ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 4 వేల కోట్ల అభివృద్ధి జరిగిందని నిరూపిస్తే..

# రాజీనామాకు నేను సిద్ధం

బీఆర్ఎస్ మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఛాలెంజ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కంటోన్మెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలిచిన తర్వాత రూ. 4 వేల కోట్ల అభివృద్ధి జరిగింది అని నిరూపిస్తే రాజీనామాకు నేను సిద్ధంగా ఉన్నానని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సవాల్ విసిరారు. శనివారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి (%జవీ =వఝుత్ష్ర =వఙఙఎ%) భాష ఇప్పటికైనా మార్చుకోవాలని, ఆయనకు ధైర్యం ఉంటే ఒపీనియన్ పోల్‌కు సిద్ధం కావాలని ఛాలెంజ్ చేశారు. 23 నెలల్లో రేవంత్ రెడ్డి హైదరాబాద్ నగరంలో ఎక్కడ తిరిగారో చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో రూ. 44 వేల కోట్లు హైదరాబాద్ నగరంలో ఖర్చు పెట్టామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ కేవలం రూ. 4,600 కోట్లు మాత్రమే ఉమ్మడి రాష్ట్రంలో ఖర్చు పెట్టిందని అన్నారు. హైదరాబాద్ నగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు అయినా కట్టారా..? అని ప్రశ్నించారు. కేటీఆర్ హైదరాబాద్ తిరగలేదని అంటున్నారు.. రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో ఉన్నారా..? లేక వేరే దేశంలో ఉన్నారా..? అని సెటైర్లు వేశారు. బీఆర్ఎస్ డిమాండ్‌తోనే అజారుద్దీన్‌కు మంత్రి పదవి వచ్చిందని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ముస్లింలకు మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. 23 నెలల్లో రేవంత్ రెడ్డి పాలన పై చర్చకు సిద్ధంగా ఉన్నామని సవాల్ చేశారు. అమీర్‌పేట్‌కు రేవంత్ రెడ్డి వచ్చి 4 నెలలు అయింది ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్‌కు మాగంటి గోపీనాథ్ వీరాభిమాని అని, ఎన్టీఆర్‌తో కలిసి మాగంటి గోపీనాథ్ తిరిగారని చెప్పుకొచ్చారు. సన్నబియ్యం, రేషన్ కార్డులు తప్ప సీఎం రేవంత్ రెడ్డి ఏం మాట్లాడటం లేదని, బీఆర్ఎస్ హయాంలో రేషన్ కార్డులు ఇవ్వలేదని అంటే నేను రాజీనామాకు సిద్ధంగా ఉన్నా అని మరోసారి ఛాలెంజ్ చేశారు.

# రేపటి నుండి మెట్రో రైలు సమయాల్లో స్వల్పంగా మార్పు

● ఉదయం 6 గంటలకు మొదటి రైలు ● రాత్రి 11 గంటలకు చివరి మెట్రో రైలు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ మెట్రో రైలు సమయాల్లో ఈనెల 3 నుంచి స్వల్పంగా మార్పు చేసినట్లు ఎల్ అండ్ టీ సంస్థ ప్రకటించింది. ప్రతిరోజూ అన్ని టెర్మినల్స్ నుంచి ఉదయం 6 గంటలకు మొదటి రైలు బయలుదేరుతుందని, రాత్రి 11 గంటలకు చివరి మెట్రో రైలు అని తెలిపింది. అంటే ప్రస్తుతం కొనసాగుతున్న సమయాన్ని 45 నిమిషాలు కుదించినట్లు ఎల్అండ్టీ యాజమాన్యం స్పష్టం చేసింది. ఈనెల 3వ తేదీ నుంచి ఈ సమయాలు అందుబాటులోకి వస్తాయని, ప్రయాణికులు గమనించాలని ఎల్అండ్టీ సంస్థ ఒక ప్రకటనలో తెలియజేసింది.ప్రస్తుతం కొనసాగుతున్న మెట్రో సమయాలు సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 6 గంటలకు మొదటి మెట్రో, రాత్రి 11.45 గంటలకు చివరి మెట్రో రైలు బయలుదేరుతుంది. శనివారం ఉదయం 6 గంటలకు మొదటి మెట్రో, రాత్రి 11 గంటలకు చివరి మెట్రో రైలు బయలుదేరుతుంది. ఆదివారం మాత్రం ఉదయం 7 గంటలకు మొదటి మెట్రో రైలు, రాత్రి 11 గంటలకు చివరి మెట్రో రైలు బయలుదేరుతుంది. ఈనెల 3వ తేదీ నుంచి అన్ని రోజుల్లో అన్ని టెర్మినల్స్ నుంచి ఉదయం 6 గంటలకు మొదటి మెట్రో, రాత్రి 11 గంటలకు చివరి మెట్రో బయలుదేరుతుందని మెట్రో యాజమాన్యం స్పష్టం చేసింది. ప్రస్తుతం హైదరాబాద్లో వాహనాల రద్దీ విపరీతంగా పెరిగిపోతోంది. మరోవైపు వీటి నుంచి వెలువడే కర్బన ఉద్గారాలు వాతావరణాన్ని కలుషితం చేస్తున్నాయి. ఈ వాహన కాలుష్యాన్ని తగ్గించాలంటే ప్రజలు ప్రజా రవాణాను ఉపయోగించడం మంచిది. విద్యుత్తుతో నడిచే మెట్రో రైలు కిలోమీటర్ దూరానికి 10 యూనిట్లు మాత్రమే వినియోగిస్తుంది.వాహన కాలుష్యం తగ్గేందుకు అవకాశం : ఎల్బీనగర్ నుంచి మియాపూర్ 29 కిలోమీటర్ల మార్గంలో ఒక ట్రిప్ దూరానికి 290 యూనిట్ల విద్యుత్తుతో ఏకంగా 1000 మందిని వారి గమ్యస్థానానికి చేర్చవచ్చు. ఈ విధంగా ఇంధన పొదుపులో హైదరాబాద్ మెట్రో ఇతర రవాణా సాధనాలతో పోలిస్తే కాలుష్య నివారణలో మరింత కీలకంగా మారింది. నగరంలో 70 శాతం కాలుష్యం వాహనాల నుంచి వెలువడుతోంది. మెట్రో రైలును అన్ని ప్రాంతాలకు విస్తరణతో వాహన కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించేందుకు అవకాశం ఉందని రవాణారంగ నిపుణులు చెబుతున్నారు.గత ఆర్థిక సంవత్సరంలో : 2024-25 ఈ ఆర్థిక సంవత్సరంలో 38 మిలియన్ లీటర్ల ఇంధనాన్ని ఆదా చేసింది. ఆ సంవత్సరంలో సుమారు 109 మిలియన్ కిలోల కార్బన్ డై యాక్సైడ్ను నిలువరించింది.

**వ్యక్తిగత వాహనాలకు దూరంగా ఉండటం వల్ల** : ఇప్పుడున్న మెట్రో మార్గంలో హైదరాబాద్‌లోని మూడు కారిడార్లలో 69 కిలో మీటర్ల మేర మెట్రో పరుగులు తీస్తోంది. ప్రతిరోజూ 25,000ల కిలోమీటర్లు నడుస్తోంది. సగటున ప్రతిరోజూ 5 లక్షల మంది ఇందులో ప్రయాణిస్తున్నారు. వారు తమ వాహనాలను మెట్రో స్టేషన్లలో పార్క్ చేసి, మెట్రో ఎక్కి, తిరిగి వస్తున్నారు. వీరంతా తమ వ్యక్తిగత వాహనాలకు దూరంగా ఉండటం వల్ల నిత్యం 10 లక్షల కిలోల కర్బన ఉద్గారాలు తగ్గాయి. ఇందుకు 2.5 లక్షల యూనిట్ల విద్యుత్తు వినియోగిస్తోంది. 40 శాతం ఆదా ఇలా : రైలు బ్రేక్ వేసినప్పుడు 40 శాతం వరకు ఉత్పత్తి అయ్యే విద్యుత్తును తిరిగి వినియోగించుకునే వ్యవస్థతో గణనీయంగా ఇంధనం ఆదా అవుతోంది. అలానే 45 మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఆదా చేసింది. పలకల ఏర్పాటు : మెట్రో రైలు 2 డిపోలు, 41 స్టేషన్లపై సౌర విద్యుత్తు పలకలు ఏర్పాటు చేశారు. వీటి మొత్తం



సామర్థ్యం 11 మెగావాట్ల వరకు ఉంది. మెట్రోరైలు విద్యుత్తు అవసరాల్లో 12 శాతం సోలార్ విద్యుత్తు సమకూరుస్తోంది. ఎల్బీనగర్ నుంచి మియాపూర్ వరకు ప్రతిరోజూ అత్యంత రద్దీగా ఉండే మార్గంలో గంటకు 20 వేలకు పైగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. వీటిలో అత్యధికం ద్విచక్ర వాహనాలే ఉంటాయి. ఇటీవల కార్ల సంఖ్య కూడా బాగా పెరుగుతోంది. ఈ వాహనాలు నిత్యం 65,000ల కిలోల కర్బన ఉద్గారాలను వాతావరణంలోకి వదులుతున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్ దేశంలోనే అత్యంత ఎక్కువ వాహన సాంద్రత ఉన్న రెండో నగరంగా ఉంది. పరిసరాలు వేడెక్క డానికి వాహన కాలుష్యమూ కారణమే. పర్యావరణహిత ప్రజా రవాణాను నగరంలో పెంచడమే ఇందుకుపరిష్కారమనిరవాణా, పర్యావరణ రంగ నిపుణులు అంటున్నారు.

**ఇలా చేస్తే మరింత మేలు** : అర్బన్ హీట్ ఐలాండ్స్ ప్రభావం తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే మొదటిసారిగా కూల్‌రూఫ్ (ఇంటిపై పెయింటింగ్) పాలసీని తీసుకొచ్చింది. హైదరాబాద్‌లోని ఇళ్లపై కూల్‌రూఫ్స్ ఉంటే ఇంట్లో చల్లగా ఉండటమే కాదు అర్బన్ హీట్ ఐలాండ్ ప్రభావం ఉండదని నిపుణులు చెబుతున్నారు.



" కలలు కనండి కలలు
ఆలోచనలుగా రూపాంతరం
చెందుతాయి మరియు ఆలోచనలు
కార్యరూపం దాల్చుతాయి."
- డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం



"మీరు మీపై నమ్మకం ఉంచే
వరకు మీరు దేవుడిని
నమ్మలేరు."
- స్వామి వివేకానంద



"మీరు ఆలోచించేది, చెప్పేది
మరియు చేసేది సామరస్యంగా
ఉంటే ఆనందం ఉంటుంది."
- మహాత్మా గాంధీ

## నల్లగొండ పార్లమెంటు ముఖచిత్రం..

# ఉద్దండ నేతలున్నా..నత్తనడకన అభివృద్ధి



నల్గొండ లోకసభ పరిధిలో రాజకీయ అభివృద్ధి పరిస్థితులు గత కొన్ని నెలలుగా ఆశించిన స్థాయిలో జరగడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు. గతంలో తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ప్రముఖ పాత్ర పోషించిన ఉమ్మడి నల్గొండ జిల్లా నాయకులు ఇప్పుడు ప్రాధాన్యత లేకపోవడంతో ప్రజల్లో నిరుత్సాహం నెలకొంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో నల్గొండ పార్లమెంట్ పరిధిలో ఆరు అసెంబ్లీ సీట్లలో ఐదు అధికార కాంగ్రెస్ పార్టీ విజయం సాధించగా ఒకే ఒక్క స్థానమైన సూర్యాపేట జిల్లా కేంద్రంలో టిఆర్ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి గెలుపొందిన విషయం తెలిసిందే. అయితే జిల్లాలో టిఆర్ఎస్, బిజెపి పార్టీల ప్రాతినిధ్యం పెద్దగా లేకుండా పోయింది. ప్రజలు అధికార పార్టీకి పట్టం కట్టారు. నల్గొండ పార్లమెంటు స్థానానికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుందూరు జానారెడ్డి తనయుడు కుందూరు రఘువీర్ రెడ్డికి భారీ మెజార్టీతో పట్టంకట్టినప్పటికీ అభివృద్ధిలో మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అన్న చందం గా పార్లమెంటు నియోజకవర్గం ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. నాగార్జునసాగర్ సొంత నియోజకవర్గమైనప్పటికీ అభివృద్ధికి నోచుకోలేదు. అదేవిధంగా దేవరకొండ, మిర్యాలగూడ నియోజకవర్గాల్లో పెద్దగా అభివృద్ధి జరగలేదని చెప్పవచ్చు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో అభివృద్ధి అంటే టిఆర్ఎస్ హయాంలోనే జరిగిందని నియోజకవర్గ ప్రజలు పేర్కొంటున్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉన్నందున నల్గొండ పార్లమెంటుకు నిధులు కేటాయించకపోవడంతో నలగొండ పార్లమెంటు సభ్యులు ఆయా నియోజకవర్గాల్లో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదని, కేంద్ర ప్రభుత్వ నిధులు రాబట్టడంలో విఫలమయ్యారని నల్గొండ నియోజకవర్గ ప్రజలు, మేధావులు పేర్కొంటున్నారు.

దోసపాటి సత్యనారాయణ (మేజర్ న్యూస్, ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో)









### 1.నాగార్జునసాగర్ (జనరల్) - కుందూరు జైవీర్ రెడ్డి



నాగార్జునసాగర్ నియోజకవర్గం నుండి మొదటిసారిగా ఎమ్మెల్యేగా గెలుపొందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి తనయుడు కుందూరు జైవీర్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధిలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్ట లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. సోదరుడు పార్లమెంటు సభ్యులైనప్పటికీ ఎలాంటి ఎంపీ నిధులు గాని రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న ప్పటికీ పెద్ద ఎత్తున నిధులు రాబట్ట లేకపోయారని అందుకు అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడ్డాయని నియోజకవర్గ ప్రజలు పేర్కొంటున్నారు.

### 3. నల్గొండ ( జనరల్) కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్గొండ నియోజకవర్గానికి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి నప్పటికీ అభివృద్ధి మాత్రం టిఆర్ఎస్ ప్రభుత్వంలోని జిల్లాలో మెడికల్ కళాశాల, ఐటీ హబ్, ఎస్సీ కాలేజ్ పునరుద్ధరణ, గడియారం సెంటర్,మర్రిగూడ జంక్షన్‌సుందరీకరణ వంటి అభివృద్ధి పనులు జిల్లా ప్రధాన కూడళ్లో రోడ్ల వెడల్పు సెంట్రల్ లైటింగ్ పనులు 2018 నుండి 2023 వరకు టిఆర్ఎస్ సమయంలో 1500కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు చేపట్టారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పనులు పూర్తి కాలేదు. ఆయన ఇంకా ఎలాంటి అభివృద్ధి పనులు పూర్తి చేయలేదని నియోజకవర్గ ప్రజలు పేర్కొంటున్నారు. రోడ్లు భవనాల శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ నల్గొండ నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో రహదారులు అధ్వాన్నంగా ఉన్నా యని ఎలాంటి నిధులు మంజూరు చేసి పనులు చేపట్టలేదని విమర్శలున్నాయి. తమకు రోడ్లు భవనాల శాఖ మంత్రి ఉన్నప్పటికీ గత ప్రభుత్వ హయాంలోనే రోడ్ల మరమ్మతులకు, నిర్మాణాలకు నిధులు కేటాయించిందని నియోజకవర్గ ప్రజలు విమర్శిస్తున్నారు. నల్గొండ నియోజకవర్గ అభివృద్ధి అంతంత మాత్రమేనని ప్రజలు పేర్కొంటున్నారు.

### 4. మిర్యాలగూడ ( జనరల్)బి- బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా తొలిసారి బత్తులలక్ష్మారెడ్డి విజయం సాధించారు. టిఆర్ఎస్ అభ్యర్థి రెండు పర్యాయాలు గెలుపొంది అభివృద్ధికి కొంత బాటలు వేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గం అభివృద్ధిలో ఆమడ దూరంలో ఉందని ఇప్పటివరకు కనీసం శంకుస్థాపన పనులు తప్ప ప్రారంభోత్సవాలు లేవని నియోజకవర్గ ప్రజలు విమర్శలు చేస్తున్నారు. ఎమ్మెల్యే గారి ముందు లక్ష్మారెడ్డి స్వర్గం ది నస్ర అధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తు ఉంతో ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించారని గెలిచిన తర్వాత అది పట్టి చేయడంలో వెనుకబడ్డారని నియోజకవర్గ ప్రజలు విమర్శలు చేస్తున్నారు.

### 5. హుజూర్ నగర్ ( జనరల్)- ఉత్తమ కుమార్ రెడ్డి



హుజూర్ నగర్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా ఉత్తమ కుమార్ రెడ్డి విజయం సాధించి రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇరిగేషన్, రోడ్ల అభివృద్ధికి వందల కోట్ల అభివృద్ధి చేసినట్లు సమాచారం.అదేవిధంగా పౌరసరఫరాల శాఖ మంత్రిగా అర్హులైన పేద ప్రజలందరికీ సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు అందే విధంగా చర్యలు చేపట్టారు. ఐదేళ్ల కాలంలో మూడు వేల మంది నిరుద్యోగుల వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించారు. గత టిఆర్ఎస్ హయాంలో అప్పటి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పెద్దగా అభివృద్ధి పనులు చేప ట్టలేదనీ,ఉత్తమకుమార్ రెడ్డి మంత్రిగా బాధ్యతలుచేపట్టిన నాటి నుండి నేటి వరకు వేలకోట్లల్లో నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపట్టారని నియోజకవర్గ ప్రజలు పేర్కొంటున్నారు.

### 6.కోదాడ (జనరల్)-ఉత్తమ్ పద్మావతి



ఉత్తమ పద్మావతి కాంగ్రెస్ అభ్యర్థిగా కోదాడ నియోజకవర్గం నుండి విజయం సాధించారు. గత టిఆర్ఎస్ హయాంలో అప్పటి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నియోజకవర్గంలో పెద్దగా ఏమి వృద్ధి పనులు చేపట్టకపోవడంతో నియోజకవర్గం వెనుకబడిందని వెనుకబడిందని ప్రస్తుతం ప్రస్తుతం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో పద్మావతి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభి వృద్ధిచేసేందుకు కృషి చేస్తున్నారు. అనేక పనులకు శంకుస్థాపనలు కూడా చేపట్టినట్లు నియోజకవర్గ ప్రజలు పేర్కొంటున్నారు.

### 2. దేవరకొండ ( ఎస్టి) - బాలు నాయక్



దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యేగా 2024లో రెండవసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన బాలు నాయక్ నియోజకవర్గంలో శంకు స్థాపనలకే పరిమితమయ్యాయి తప్ప పనులు అవడంలు సాధ్యం కాలేదని నియోజకవర్గ ప్రజలు పేర్కొంటున్నారు. నియోజకవర్గంలో గత ప్రభుత్వాలలో అభివృద్ధి ఎంతో కొంత జరిగింది తప్ప ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని తెలుస్తుంది. నియోజకవర్గం లో రోడ్లు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని దాంతోపాటు ఇతర అభివృద్ధి పనులు శంకుస్థాపనలకే పరిమితమయ్యాయని నియోజకవర్గ ప్రజలు పేర్కొంటున్నారు.

### 7. సూర్యాపేట (జనరల్): గుంటకండ్ల జగదీష్ రెడ్డి



ఉమ్మడి నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ గాలి వీచినప్పటికీ సూర్యాపేట నియోజకవర్గంలో మాత్రం బి ఆర్ ఎస్ అభ్యర్థి మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొం దారు. సూర్యాపేట నియోజకవర్గంలో ఆయన గత ప్రభు త్వంలో మంత్రిగా ఉన్నప్పుడు మెడికల్ కళాశాల, జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయ భవనం, ఎన్ ట్యాంక్ బండ్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, జిల్లా కేంద్రంలో రోడ్ల వెడల్పు లు తదితర అనేక అభివృద్ధి పనులు ఇప్పటికీ పెద్దగా. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో సూర్యాపేట నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులు శ్రీకారం చుట్ట లేదని నియోజకవర్గ ప్రజలు చెప్తున్నారు.

## కరీంనగర్‌లో జాగృతి జనం బాటకు

# ప్రజల విశేష స్పందన

- రైతులు, విద్య, వైద్యం, మైనారిటీల సమస్యలపై ప్రభుత్వాన్ని ఆక్షేపించిన కవిత
- పర్యావరణ పరిరక్షణ, సామాజిక తెలంగాణ కోసం జాగృతి కట్టుబడి ఉందని హామీ
- ఇప్పుడు నాకు ఎలాంటి బంధనాలు లేవు, నేను ఫ్రీ బర్డ్‌ని అన్న కవిత



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కరీంనగర్ జిల్లా పరిధిలో జాగృతి అధ్యక్షురాలు కవిత చేపట్టిన జాగృతి జనం బాట పాదయాత్ర ఉత్సాహంగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల నుంచి విశేషమైన స్పందన వస్తోందని పేర్కొన్నారు. "సామాజిక తెలంగాణ నిర్మాణం కోసం అన్ని వర్గాల వారినీ కలుపుకొని ముందుకు సాగుతున్నాం. విద్య, వైద్యం వంటి కీలక అంశాలు ఇంకా జనాల మధ్య లోతుగా చేరాల్సి ఉంది," అని కవిత తెలిపారు. సింగరేణి సంస్థను కాపాడడంలో మాజీ సీఎం కేసీఆర్ కీలక పాత్ర పోషించారని గుర్తుచేసిన ఆమె, ఆర్టీసీ విభాగంలో ఉన్న సమస్యలపై విప్లవాత్మక ఆలోచన అవసరమని సూచించారు. "సామాజిక తెలంగాణను సాకారం చేయడం మనందరి బాధ్యత," అని అన్నారు. "తెలుగు భాషకు ప్రాచీన హోదా రావడానికి మనం అందరం కృషి చేశాం. కానీ కరీంనగర్ జిల్లాలో రోడ్ల పరిస్థితి చాలా దయనీయంగా ఉంది. కేంద్ర మంత్రి బండి సంజయ్ గారు ఈ సమస్యలపై దృష్టి పెట్టాలి," అని వ్యాఖ్యానించారు. పంటనష్టంతో ఇబ్బంది పడుతున్న రైతులకు ఎకరాకు రూ.50 వేల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లలు చనిపోతే ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, గురుకుల పాఠశాలల సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరారు. "రాష్ట్రంలో మైనారిటీ సమస్యలను పట్టించుకోవాలి. మైనారిటీ అభివృద్ధికి కనీసం రూ.2,000 కోట్లు కేటాయించాలి. ఎన్నికలు సమీపించాకే మైనారిటీల గుర్తొచ్చాయా?" అని ప్రశ్నించారు. తన రాజకీయ పరిస్థితిపై స్పందిస్తూ కవిత, "ఇప్పుడు నాకు ఎలాంటి బంధనాలు లేవు.. నేను ఫ్రీ బర్డ్‌ని. పర్యావరణ పరిరక్షణను మా జాగృతి ప్రాధాన్యంగా తీసుకుంటుంది. తెలంగాణలో రాజకీయ శూన్యత నెలకొంది, ప్రజల గొంతుకగా మారబోతున్నాం," అని తెలిపారు. మానకొండూర్ నియోజకవర్గంలో పంటనష్టం జరిగినా, అక్కడి ఎమ్మెల్యేలు స్పందించలేదని విమర్శించారు. రాహుల్ గాంధీ ఇప్పటివరకు కార్మిక చట్టాలపై స్పందించలేదని వ్యాఖ్యానించారు. ఫిరాయింపుల ఎమ్మెల్యేలపై ప్రభుత్వం నిశ్శబ్దంగా వ్యవహరిస్తోందని కవిత పేర్కొన్నారు. తన ఎమ్మెల్సీ పదవి రాజీనామా అంశంపై మళ్లీ చైర్మన్, స్పీకర్‌లను కలుస్తానని తెలిపారు. "నేను తెలంగాణ ప్రజల బాణాన్ని, ప్రజల కోసం, సమాజం కోసం నా గొంతు వినిపిస్తూనే ఉంటాను," అని కవిత స్పష్టం చేశారు.

### తెలంగాణలో ప్రస్తుతం "ఆహా నా పెళ్ళంట సినిమా కథ" లాగానే ఉంది..

మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బంజారాహిల్స్ లో తమ పార్టీ తరుపున గెలిచిన కార్పొరేటర్‌ను మేయర్ చేశామని.. ఆమెకు ఏమైందో ఏమో కాంగ్రెస్ లోకి వెళ్ళిపోయిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణలో ప్రస్తుతం "ఆహా నా పెళ్ళంట సినిమా కథ" లాగానే ఉందన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన పలువురు తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. అర చేతిలో వైకుంఠం చూపించి అధికారం లోకి వచ్చారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ రెండేళ్ల లో ఏమన్నా జరిగింది అంటే మహిళలకు ఇచ్చే ఫ్రీ బస్సు మాత్రమే అన్నారు. మహిళలకు ఫ్రీ బస్సు అని.. మగవాళ్ళ దగ్గర ఎక్కువ డబ్బులు గుంజు తున్నారని తెలిపారు. నిన్న సీఎం జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.. ఆయన ఓటర్లను బెదిరిస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి వక్రబుద్ధి లాగా ఫీల్ అవుతున్నారు.

గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్
చందానగర్ సర్కిల్-21, శేరిలింగంపల్లి జోన్, 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
టెండర్ నోటీస్ నెం. 22/EE/GHMC/DIV-21/2025-26, తేదీ: 01.11.2025 (ఐటమ్ నం. 01) ద్వారా సాకారుబడుతున్నది. (01) పని కోసం అంచనా వ్యయం రూ.6.10 లక్షలతో 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ద్వారా. బిడ్‌ల అమ్మకం 03.11.2025 మ. 2.00 గంటల నుండి 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ వెబ్‌సైట్ తెరిచి ఉంటుంది మరియు బిడ్‌ల సమర్పణకు చివరి తేదీ 10.11.2025 మ. 2.00 గంటలకు మరియు బిడ్‌ల అమ్మకం సమర్పణ సమయానికి ఒక గంట ముందు ముగుస్తుంది. మరిన్ని వివరాలకు https://tender.telangana.gov.in వెబ్‌సైట్‌లో చూడవచ్చు.
సం- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, చందానగర్ సర్కిల్-21, SLP జోన్, GHMC
DIPR.RO.No.10095-PP/CL/Advt/1/2025-26 , Dt: 01-11-2025

## వ్యాపార సౌలభ్యాన్ని పెంచేందుకు కొన్ని చట్టాలను సడలిస్తున్నాం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : టీఐఈ (టై) హైదరాబాద్ చాప్టర్ మరియు తెలంగాణ ప్రభుత్వ భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న హైదరాబాద్ ఎంట్రప్రెన్యూర్షిప్ సమ్మిట్ ( హెచ్‌ఈఎస్ రెండు రోజుల మహాసమ్మేళనం శనివారం నాడు ఘనంగా ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమల శాఖ డైరెక్టర్ నిఖిల్ చక్రవర్తి తో పాటు పలువురు ప్రముఖులు హాజరై ఎంటర్ప్రెన్యూర్లను ఉద్దేశించి మాట్లాడారు. వ్యాపార సౌలభ్యాన్ని పెంచేందుకు కొన్ని చట్టాలను సడలిస్తున్నామని నిఖిల్ చక్రవర్తి స్పష్టం చేశారు.టై హైదరాబాద్ మరియు పరిశ్రమల శాఖ మధ్య "500 కోట్ 5ఎక్స్ (గ్రోత్ మిషన్ " అనే వ్యూహాత్మక ఒప్పందం కుదిరిందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా 2029 నాటికి తెలంగాణలోని 500 ఎస్ఎంఈలకు 5 రెట్లు వృద్ధి సాధించేందుకు మెంటార్షిప్, మార్కెట్ యాక్సెస్, మరియు పెట్టుబడి అవకాశాలు కల్పిస్తారు. దీని ద్వారా 3–5 లక్షల కొత్త ఉద్యోగాలు సృష్టించబడతాయన్నారు. ఇందులో తెలంగాణ ఎస్ఎంఈ అసోసియేషన్ సెల్, ఎస్ఎంఈ క్యాపిటల్ అసిస్ట్ క్లినిక్ మరియు 5 రీజనల్ మెంటరింగ్ హబ్‌లు ఏర్పాటు చేయబడతాయని తెలిపారు. రెండు రోజుల పాటు ఈ సమ్మిట్‌ను హైదరాబాద్ ఎంటర్ ప్రెన్యూరియల్ ఎకోసిస్టమ్ కలెక్టివ్ పార్ట్నర్స్ సమిష్టిగా ప్రారంభించారు. ఇది టై హైదరాబాద్ చాప్టర్ ప్రారంభించిన ప్రత్యేక కార్యక్రమం కావడం విశేషం. (ట్రాన్స్‌ఫార్మింగ్ టుమారో, టుగేదర్ " అనే థీమ్‌తో ఈ సమ్మిట్, హైదరాబాద్‌ను భారతదేశంలో అత్యంత చురుకైన స్టార్టప్ మరియు వ్యాపార పర్యావరణ కేంద్రంగా ప్రదర్శిస్తోంది ఎ స్థానిక ఆవిష్కరణలను గ్లోబల్ అవకాశాలతో కలుపుతోంది. ఈ సమ్మిట్‌లో 1,500 మందికి పైగా వ్యాపారవేత్తలు, పెట్టుబడిదారులు, కార్పొరేట్లు, ప్రభుత్వాధికారులు, మరియు ఎకోసిస్టమ్ భాగస్వాములు పాల్గొన్నారు. సమ్మిట్‌లో కీ నోట్ ప్రసంగాలు, ఫైర్‌సైడ్ చాట్స్, పరిశ్రమల ఆధారిత సెషన్లు, మాస్టర్‌క్లాసులు, స్టార్టప్ పిచ్‌లు, ఎక్స్పో ప్రదర్శనలు, మరియు ప్రత్యేక అవార్డులు ఉన్నాయి. టై హైదరాబాద్ అధ్యక్షుడు రాజేష్ పగడాల మాట్లాడుతూ, ఈ సమ్మిట్ టై యొక్క జాతీయ లక్ష్యం "1%x10x%100" > 1 మిలియన్ ఎంట్రప్రెన్యూర్స్, 10 మిలియన్ ఉద్యోగాలు, మరియు 100 బిలియన్ డాలర్ల విలువ సృష్టించే దిశగా కొనసాగుతోందని తెలిపారు. "ఇది తెలంగాణ 2047 నాటికి గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌గా మారాలనే రాష్ట్ర దృష్టికోణంతో సరిపోయే కార్యక్రమం," అన్నారు.

## కాశీబుగ్గ ఘటనపై మంత్రి కొండా దిగ్భ్రాంతి

### మృతుల కుటుంబాలకు సానుభూతి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: ఆంధ్ర ప్రదేశ్ శ్రీకాకుళం కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనపై తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఘటనలో భక్తులు మృతి చెందడం అత్యంత బాధాకర. మృతుల కుటుంబాలకు మంత్రి సురేఖ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అయితే ఏకాదశి, కార్తీక దీపోత్సవం ప్రస్తుత రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సందర్భంగా తెలంగాణలోని అన్ని ఆలయాల్లో క్యూ లైన్ల ఏర్పాట్లు, కనీస వసతుల కల్పనపై ప్రత్యేకంగా ఫోకస్ చేయాలని రాష్ట్ర ఎండోమెంట్ కమిషనర్ హరీష్ ను ఆదేశించడం జరిగింది. మన భక్తులు ఎవరికీ ఎటువంటి ఇబ్బంది రాకూడదని... దేవాదాయ శాఖ ఉన్నతాధికారులను మంత్రి సురేఖ ఆదేశించారు.

## ఆవిష్కర్తలుగా మారిన టీచర్స్

# ఘనంగా వర్ధమాన్ ఇంజినీరింగ్ కళాశాలలో

### సామర్థ్యాభివృద్ధి శిబిరం ముగింపు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఆవిష్కరణ, డిజైన్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (ఐడిఈ) పై విద్యాధికారులకు నిర్వహించిన రెండు రోజుల సామర్థ్యాభివృద్ధి శిబిరం శుక్రవారం సాయంత్రం వర్ధమాన్ ఇంజినీరింగ్ కళాశాలలో ముగిసింది. ఈ శిక్షణ ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని 91 మంది విద్యాధికారులు, జిల్లా విద్యాధికారులు (డీఈఓలు), జిల్లా శాస్త్రాధికారులు (డీఎస్ఓలు), డైట్ అధ్యాపకులు ఆవిష్కరణల్లో మార్గదర్శకులుగా మారారు. ఈ శిబిరం కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ అధ్వర్యంలోని ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో ఏఐసీటీఈ , విద్యా శాఖ , ఎస్‌సీఈఆర్‌టీ, స్కూల్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఎస్ఐసీ), పీఎం శ్రీ పాఠశాలలు, వాధ్వానీ ఫౌండేషన్‌ల భాగస్వామ్యంతో నిర్వహించారు. ఇది దేశవ్యాప్తంగా పాఠశాల విద్యలో ఆవిష్కరణ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను ప్రవేశపెట్టే జాతీయ మిషన్‌లో తెలంగాణ చాప్టర్‌గా నిలిచింది. "ఆవిష్కరణ అనేది నైపుణ్యం కాదు అది ఒక మనస్తత్వం," అని వర్ధమాన్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. రవీంద్ర ముగింపు సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. "ఐడీఈ ద్వారా విద్యార్థులు భవిష్యత్తును స్వీకరించడమే కాకుండా, దాన్ని తీర్చిదిద్దగలిగేలా ఉపాధ్యాయులను తయారు చేస్తున్నాం." అని వాధ్వానీ ఫౌండేషన్‌కు చెందిన డాక్టర్ రాజేష్ కందులా, శ్రీ షేక్ వసీమ్‌లు తెలిపారు. "ఇది కేవలం బోధన కాదు ఇది ఆలోచన విధానంలో మార్పు," అని వారు పేర్కొన్నారు. ఎస్‌సీఈఆర్‌టీ పరిధిలోని పాఠశాల విభాగాధిపతి డాక్టర్ ఇందిరాణి భదిరి పాఠశాల ద్యాష్‌బోర్డ్ ద్వారా సృజనాత్మకతను కొలిచే విధంగా లెర్నింగ్ అవుట్‌కమ్‌లను ఎలా సమన్వయం చేయవచ్చో వివరించారు. డీ-వర్క్స్ ప్రతినిధి ఆదిత్య రవి శంకర్ మాట్లాడుతూ, "టీ-వర్క్స్ అనేది ఆలోచనలను వాస్తవ రూపంలోకి తీసుకెళ్లే వేదిక," అని ఉపాధ్యాయులను ఆహ్వానించారు. అంతకుముందు గురువారం రోజున ఏఐసీటీఈ ప్రెసిడెంట్ ప్రొ. టి.జి. సీతారాం దేశవ్యాప్తంగా 1,500 మంది విద్యాధికారులకు మూడు దశల్లో శిక్షణ ఇవ్వడానికి ఉద్దేశించిన జాతీయ.. ఐడీ బూట్‌క్యాంప్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. "డిజైన్, ఇన్నోవేషన్‌పై ఏఐసీటీఈ నిబద్ధతతో ఉందని తెలిపారు. విద్యాధికారులు ఈ ఉద్యమాన్ని పాఠశాలలకు తీసుకెళ్లే చేంజ్ ఏజెంట్లు," అని ఆయన అన్నారు. వర్ధమాన్ కళాశాలను తెలంగాణ రాష్ట్ర నోడల్ సెంటర్‌గా ఎంపిక చేశారు. ఈ వర్క్‌షాప్‌లో మానవ కేంద్రిత పద్ధతిలో ఆవిష్కరణ, సమస్య పరిష్కారం, డిజైన్ థింకింగ్‌పై ప్రత్యక్ష కేస్ స్టడీలు, సృజనాత్మక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. పాల్గొన్న వారు వర్ధమాన్ ఇంజినీరింగ్ కళాశాల ఇన్‌క్యుబేషన్ సెంటర్, రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ సందర్శించారు. విద్యార్థుల దృష్టి లోపం ఉన్నవారికి సెన్సార్ ఆధారిత కర్ర, సోలార్ రోబో సిస్టమ్, ఆటోమేటిక్ వ్యర్థాల వర్గీకరణ పరికరం వంటి ప్రోటోటైపులను ప్రదర్శించారు. ఈ కార్యశాలలో పాల్గొన్న వారిని కళాశాలలోని ఇంక్యుబేషన్ కేంద్రాన్ని సందర్శింపచేసి మరిన్ని వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాల స్టార్టప్‌లు గెట్‌ఫండ్, ఇన్నోరా ఫోర్స్, టీమ్ నిరాకుల (ఐసీ 2025 హ్యాకథాన్ విజేతలు) తమ ఆలోచనల నుండి ప్రభావం దాకా ప్రయాణాన్ని పంచుకున్నారు.




AZAD

AZAD ENGINEERING LIMITED

EXTRACTS OF STANDALONE AND CONSOLIDATED UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER AND HALF YEAR ENDED SEPTEMBER 30, 2025

₹ In Millions except for EPS/DPS

| Particulars | Standalone | | | | | | Consolidated | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | Quarter Ended | | | Half Year Ended | | Year Ended | Quarter Ended | | | Half Year Ended | | Year Ended |
| | 30-Sep-2025 | 30-June 2025 | 30-Sep-2024 | 30-Sep-2025 | 30-Sep-2024 | 31-March 2025 | 30-Sep-2025 | 30-June 2025 | 30-Sep-2024 | 30-Sep-2025 | 30-Sep-2024 | 31-March 2025 |
| | Unaudited | Unaudited | Unaudited | Unaudited | Unaudited | Audited | Unaudited | Unaudited | Unaudited | Unaudited | Unaudited | Audited |
| Total Income | 1553.90 | 1436.60 | 1131.11 | 2990.50 | 2121.32 | 4644.77 | 1578.71 | 1457.82 | 1130.63 | 3036.53 | 2120.84 | 4679.45 |
| Net Profit/(Loss) for the period before tax | 468.14 | 424.29 | 299.36 | 892.43 | 543.02 | 1260.17 | 464.28 | 418.67 | 297.51 | 882.95 | 541.07 | 1240.26 |
| Net Profit/(Loss) for the period after tax | 329.95 | 299.94 | 210.70 | 629.89 | 382.00 | 885.25 | 326.09 | 294.32 | 208.82 | 620.41 | 380.05 | 865.34 |
| Total Comprehensive Income for the period | 332.79 | 297.91 | 206.39 | 630.70 | 378.86 | 884.31 | 328.93 | 292.29 | 204.51 | 621.22 | 376.91 | 864.40 |
| Equity Share Capital | 129.16 | 129.16 | 118.23 | 129.16 | 118.23 | 129.16 | 129.16 | 129.16 | 118.23 | 129.16 | 118.23 | 129.16 |
| Earnings Per Share -Basic (Face value of ₹2/- each) (not Annualised) | 5.11 | 4.64 | 3.56 | 9.75 | 6.46 | 14.87 | 5.05 | 4.56 | 3.55 | 9.61 | 6.45 | 14.66 |
| Earnings Per Share -Diluted (Face value of ₹2/- each) (not Annualised) | 5.11 | 4.64 | 3.56 | 9.75 | 6.46 | 14.87 | 5.05 | 4.56 | 3.55 | 9.61 | 6.45 | 14.66 |

Note:
The above is an extract of the detailed format of Unaudited Financial Results filed with the Stock Exchange Under Regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the Unaudited Financial Results are available in the Stock Exchange website (www.bseindia.com and www.nseindia.com) and in the Company's website (www.azad.in).

For & on behalf of the Board of Directors
Azad Engineering Limited
Sd/-
Ful Kumar Gautam
Company Secretary & Compliance Officer

Place: Hyderabad
Date: November 1, 2025

Registered Office: 90/C,90/D, Phase 1 I.D.A, Jeedimetla, Hyderabad, Telangana, India, 500055. CIN: L74210TG1983PLC004132

Adfactors 639/25

## ట్రంప్ కోసం పుతిన్ ను వదులుకోవాలా ?

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా రష్యాకు చెందిన అతిపెద్ద చమురు సంస్థలైన రోస్నెఫ్ట్ మరియు లుకోయిల్ లపై నిషేధాలు విధించడంతో ప్రపంచ ఇంధన మార్కెట్లో పెద్ద కలకలం చెలరేగింది. ఉక్రెయిన్పై రష్యా యుద్ధాన్ని దృష్టిలో ఉంచుకుని మాస్కో ఆర్థిక మూలాలను దెబ్బతీయాలనే లక్ష్యంతో అమెరికా ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. అయితే, ఈ నిషేధాల ప్రభావం ఇప్పుడు రష్యా చమురుకు అతిపెద్ద కొనుగోలుదారుగా మారిన భారతదేశంపై తీవ్రంగా పడబోతోంది. భారతదేశం తన మొత్తంముడి చమురు దిగుమతుల్లో 30% నుండి 40% వరకు రష్యా నుంచే కొనుగోలు చేస్తోంది. రష్యా చమురును తగ్గింపు ధరలకు కొనుగోలు చేయడం ద్వారా భారత్ గత కొన్నేళ్లుగా బిలియన్ల డాలర్లను ఆదా చేసింది. ఈ నిషేధాలు భారత ఆర్థిక వ్యవస్థకు ముఖ్యమైన చమురు సరఫరా విషయంలో సవాళ్లను సృష్టిస్తున్నాయి. అమెరికా నిషేధాల కారణంగా, ముఖ్యంగా ప్రైవేట్ శుద్ధి కర్మాగారాలు సహా భారతీయ చమురు సంస్థలు కొత్త ఆర్డర్లను నిలిపివేశాయి. ఎందుకంటే, నిషేధాలు అమలులో ఉన్న కంపెనీలతో లావాదేవీలు చేస్తే అమెరికా ఉప నిషేధాలు పడే ప్రమాదం ఉంది. ఈ ఉప నిషేధాలు అమెరికా బ్యాంకు మరియు ఆర్థిక వ్యవస్థతో భారతీయ కంపెనీల సంబంధాలను దెబ్బతీయగలవు. నిషేధాలు విధించినంత మాత్రాన భారత్ తన చిరకాల మిత్రుడు రష్యాను పూర్తిగా వదులుకోవాల్సిన అవసరం లేదు, కానీ ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వ్యూహాత్మక మార్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టంగా చెప్పినట్లుగా, తమ 140 కోట్ల మంది పౌరుల శక్తి అవసరాలను తీర్చడానికి సరసమైన మరియు నమ్మదగిన వనరుల నుండి చమురును కొనడమే భారత్ యొక్క ప్రధాన లక్ష్యం.

అమెరికా విధించిన నిషేధాలు చమురుపై కాకుండా, కేవలం రోస్నెఫ్ట్, లుకోయిల్ వంటి కొన్ని వ్యక్తులు మరియు కంపెనీలపై మాత్రమే ఉన్నాయి. అందుకే, భారతీయ శుద్ధి కర్మాగారాలు ఇప్పుడు నిషేధాలు లేని ఇతర రష్యన్ సంస్థల నుండి లేదా అంతర్జాతీయ వ్యాపారుల ద్వారా చమురు కొనుగోలుకు ప్రయత్నిస్తున్నాయి. అయితే, రష్యా నుండి చమురు దిగుమతులు తగ్గించడం వలన, భారత్ మళ్లీ పశ్చిమాసియా మరియు అమెరికా వంటి ఇతర దేశాల నుండి చమురు కొనాల్సి వస్తుంది. దీనివల్ల చమురు కొనుగోలు ఖర్చు పెరిగి, దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగే అవకాశం ఉంది. ఈ పరిస్థితి దేశంలోని సామాన్య ప్రజలపై భారం మోపే అవకాశం ఉంది. ఈ క్లిష్ట సమయంలో, భారత్–రష్యా స్నేహబంధం యొక్క చరిత్రను గుర్తు చేసుకోవాలి. ఈ బంధం కేవలం చమురు వ్యాపారానికి మాత్రమే పరిమితం కాదుబీ ఇది దశాబ్దాల తరబడి ఉన్న సైనిక మరియు వ్యూహాత్మక భాగస్వామ్యం. 1971లో భారత్–పాకిస్తాన్ యుద్ధ సమయంలో, అమెరికా మరియు చైనా పాకిస్తాన్కు మద్దతు పలికినప్పుడు, రష్యా భారత్కు గట్టిగా అండగా నిలిచి, ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి లో తన నిషేధాధికారాన్ని ఉపయోగించి భారత్ను రక్షించింది. అలాగే, భారత సైన్యానికి అవసరమైన ఆయుధాలు, విమానాలు, క్షిపణులలో సుమారు 60%వరకు ఇప్పటికీ రష్యా నుంచే సరఫరా అవుతున్నాయి.

భిలాయ్ ఉక్కు కర్మాగారం, బొకారో ఉక్కు ఉత్పత్తి కేంద్రం, ఓఎన్జీసీ వంటి కీలకమైన ప్రభుత్వ రంగ సంస్థల స్థాపనలో కూడా సోవియట్ యూనియన్ భాగస్వామ్యం ఉంది. తాజా నిషేధాల పర్యవసానంగా, భారత్ రష్యా నుండి చమురు కొనుగోళ్లను కొంతవరకు తగ్గించినా, ఇది రష్యాపై ద్రోహం చేసినట్లు కాదు. అంతర్జాతీయ ఒత్తిళ్లు, వాణిజ్య మరియు ఆర్థిక వ్యవస్థలను దృష్టిలో ఉంచుకుని ఒక సమతుల్య నిర్ణయం తీసుకోవడం మాత్రమే. భారత్ అమెరికాతో తన వాణిజ్య సంబంధాలను, ముఖ్యంగా పన్నులు తగ్గింపు వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఒక వ్యూహాత్మక దౌత్యం చేస్తోంది. అంతిమంగా, ఏ దేశమైనా తమ జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడంపైనే దృష్టి పెడుతుంది. భారతదేశం యొక్క విదేశాంగ విధానంలో వ్యూహాత్మక స్వాతంత్ర్యం అనేది ఒక ప్రధాన సూత్రం. దీని అర్థం ఏంటంటే, భారత్ ఏ ఒక్క దేశం లేదా కూటమికి పూర్తిగా కట్టుబడి ఉండకుండా, తన జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని స్వయంగా నిర్ణయాలు తీసుకుంటుంది. ప్రస్తుత రష్యా–అమెరికా ఘర్షణ నేపథ్యంలో ఈ విధానం యొక్క ప్రాముఖ్యత స్పష్టమవుతోంది. రష్యా చమురు కంపెనీలపై అమెరికా నిషేధాలు విధించిన తర్వాత, భారత్ చాలా తెలివిగా వ్యవహరిస్తోంది. ఒకవైపు, చారిత్రక మిత్రుడైన రష్యా నుండి చౌకగా లభించే చమురు మరియు రక్షణ సామగ్రిని కోల్పోకుండా చూసుకోవాలి. మరోవైపు, అమెరికా మరియు పశ్చిమ దేశాలతో ఉన్న కీలకమైన వాణిజ్య, సాంకేతిక, ఆర్థిక సంబంధాలను కాపాడుకోవాలి. రష్యా నుండి చమురు దిగుమతులు తగ్గించడం వలన దేశీయంగా ధరలు పెరగకుండా, ఇంధన భద్రతకు ముప్పు లేకుండా చూసుకోవడం భారత్కు అతిపెద్ద సవాలు. దీని కోసం భారతీయ శుద్ధి కర్మాగారాలు నిషేధం లేని మార్గాల ద్వారా కొనుగోళ్లు కొనసాగించేందుకు ప్రయత్నిస్తున్నాయి. భారత్ ఇప్పుడు అమెరికాతో తన వాణిజ్య పన్నులు తగ్గించుకోవడానికి లేదా రద్దు చేయించుకోవడానికి ప్రయత్నించవచ్చు. రష్యాపై నిషేధాలను పాటిస్తూనే, అమెరికా నుంచి గరిష్ట ఆర్థిక ప్రయోజనాలను పొందడానికి వ్యూహాలు రచిస్తోంది.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల రష్యాకు చెందిన చమురు సంస్థలపై నిషేధాలు విధించినప్పటికీ, వాస్తవానికి భారతీయ చమురు శుద్ధి కర్మాగారాలు తమ కంపెనీల భద్రత కోసం ఈ నిషేధిత సంస్థల నుంచి చమురు కొనుగోలు చేయకూడదని ముందే ఒక నిర్ణయం తీసుకున్నాయి. అమెరికా ఆంక్షలు ఆర్థిక వ్యవస్థపై ఎలాంటి నష్టం కలిగించకుండా ఉండాలంటే, ఆంక్షలు ఉన్న కంపెనీలతో లావాదేవీలు చేయకపోవడమే మంచిదని భారత కంపెనీలు ముందు నుంచే స్పష్టంగా ఉన్నాయి. అందువల్ల, తాజా అమెరికా నిషేధం భారత్కు పెద్ద ఆశ్చర్యం కలిగించే అంశం కాదు, కానీ ఇది ఇప్పటికే ఉన్న ఒత్తిడిని మరింత పెంచింది.

అమెరికా ఒత్తిడి ఉన్నప్పటికీ, భారతదేశం రష్యాతో తన స్నేహాన్ని కొనసాగించడం చాలా ముఖ్యం. ఇది కేవలం పాత మిత్రుడిని గౌరవించడం మాత్రమే కాదు, భారతదేశ జాతీయ భద్రత మరియు వ్యూహాత్మక ప్రయోజనాల కోసం అత్యంత కీలకం. రక్షణ రంగంలో స్థిరత్వం కోసం ఈ బంధం అవసరం. భారత సైన్యానికి అవసరమైన అత్యంత కీలకమైన ఆయుధాలు, విమానాలు, క్షిపణి వ్యవస్థలు ఇంకా రష్యా నుంచే వస్తున్నాయి. ఇతర దేశాల నుంచి ఆయుధాలు కొనుగోలు చేసినా, వాటి నిర్వహణ, విడిభాగాలు మరియు సాంకేతికత కోసం ఇంకా రష్యాపైనే ఆధారపడాల్సి ఉంది. ఈ సమయంలో రష్యాతో సంబంధాలు తగ్గించుకుంటే, భారత రక్షణ వ్యవస్థకు పెద్ద ముప్పు ఏర్పడుతుంది. అంతర్జాతీయ స్థాయిలో మద్దతు విషయంలో కూడా రష్యా భారత్కు చాలా కీలకం. ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ వేదికలపై పాకిస్తాన్ మరియు కాశ్మీర్ వంటి సున్నితమైన అంశాలలో రష్యా ఎల్లప్పుడూ భారత్కు గట్టి మద్దతు ఇస్తుంది. ముఖ్యంగా, రష్యా తన నిషేధాధికారాన్ని ఉపయోగించి భారత్కు రక్షణగా నిలిచింది. ఈ మద్దతును భారత్ ఎప్పటికీ కోల్పోకూడదు. ఆర్థికంగా చూసినా, అమెరికా నిషేధాలు ఉన్నప్పటికీ, నిషేధిత సంస్థలు కాకుండా ఇతర మార్గాల ద్వారా తగ్గింపు ధరలకు రష్యా చమురును పొందగల అవకాశం ఇంకా భారత్కు ఉంది. చౌక ఇంధనం వల్ల ధరల పెరుగుదల అదుపులో ఉండి, భారత ఆర్థిక వ్యవస్థకు ఊతం లభిస్తుంది.

భారతదేశం యొక్క దీర్ఘకాలిక వ్యూహాత్మక ప్రయోజనాల దృష్ట్యా, వ్లాదిమిర్ పుతిన్ (రష్యా అధ్యక్షుడు) డొనాల్డ్ ట్రంప్ (అమెరికా మాజీ అధ్యక్షుడు) కంటే ఎక్కువ విలువైనవారుగా కనిపిస్తారు. రష్యా అధ్యక్షుడిగా పుతిన్ ఎప్పుడూ భారతదేశానికి అవసరమైన రక్షణ సాంకేతికతను షరతులు లేకుండా అందించారు. ముఖ్యంగా, క్లిష్ట సమయాల్లో కూడా పుతిన్ నాయకత్వంలోని రష్యా భారత్కు స్థిరమైన మరియు నమ్మదగిన మిత్రుడిగా నిలబడింది. మరోవైపు, ట్రంప్ పరిపాలనలో భారత్తో వాణిజ్య సంబంధాలు ఉన్నప్పటికీ, రష్యా నుంచి చమురు కొంటున్నందుకు భారత్పై అదనపు పన్నులు విధించారు. అమెరికా తరచుగా తన విధానాలను వేగంగా మారుస్తుంది, ఇది దీర్ఘకాలిక భద్రతా భాగస్వామ్యానికి నమ్మదగినది కాదు. ట్రంప్ తరచుగా భారత్ రష్యా నుంచి చమురు కొనుగోళ్లను ఆపేస్తోందని ప్రకటిస్తూ, భారత్ను ఒత్తిడిలో ఉంచే ప్రయత్నం చేశారు. పుతిన్ వ్యక్తిగత అండదండలు కూడా ఇక్కడ ముఖ్యమైనవి. ఒక అంతర్జాతీయ సమావేశం (దాని గురించి పూర్తి సమాచారం లేకపోయినా) జరిగినప్పుడు, నరేంద్ర మోదీకి అనుకోని ఇబ్బంది వచ్చినప్పుడు, పుతిన్ ముందుకొచ్చి మోదీకి సహాయం చేశారని వార్తలు వచ్చాయి. దీని ద్వారా, పుతిన్ వ్యక్తిగతంగా కూడా మోదీకి మద్దతు ఇచ్చి, దౌత్యపరమైన చిక్కుల నుండి రక్షించారని చెప్పబడుతోంది. ఈ విధమైన వ్యక్తిగత సంబంధాలు కూడా రెండు దేశాల మైత్రిని బలోపేతం చేస్తాయి. అందుకే, భారత్ అమెరికాతో మంచి సంబంధాలు కొనసాగిస్తూనే, రష్యాతో తన ప్రత్యేకం మరియు విశేషాధికార వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కాపాడుకోవడం అత్యంత అవసరం. చారిత్రక మద్దతు, రక్షణ రంగంలో స్థిరత్వం, మరియు అంతర్జాతీయ వేదికలపై రష్యా మద్దతు భారత్కు అత్యంత కీలకం. అందుకే, భారత్ తన వ్యూహాత్మక స్వాతంత్ర్యాన్ని కొనసాగిస్తూ, ఒకవైపు అమెరికాతో వాణిజ్య ప్రయోజనాలను కాపాడుకుంటూనే, మరోవైపు రష్యాతో తన ప్రత్యేకం మరియు విశేషాధికార వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తోంది. అంతిమంగా, భారత్ ఏ ఒక్క దేశం ఒత్తిడికి తలొగ్గకుండా, తన జాతీయ ప్రయోజనాలే ప్రాథమికంగా నిర్ణయాలు తీసుకుంటుంది.

# అవినీతి చెదలను వదిలించుకోలేమా?



- అన్ని స్థాయిలలోనూ రెచ్చిపోతున్న అవినీతి భూతం
- దిగువ ఉద్యోగి నుంచి అధికార పీఠ అగ్రస్థానం వరకు అవినీతి
- సామాన్యుడు సణుగులతోనే సరిపెట్టుకుంటున్న మూల్యం చెల్లిస్తున్న తీరు
- అవినీతిని చీల్చి చెండాడేదెన్నడంటూ ఎదురు చూపులు
- నేటితో ముగుస్తున్న "విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు"

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

ఎక్కడ, ఎప్పుడూ చూసినా అవినీతి దుర్వాసనలు గుప్పుమంటున్నాయి. అనాదిగా స్థానిక సంస్థల నుంచి కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వశాఖల వరకు అన్ని విభాగాల్లో /స్థాయిల్లో అవినీతి భూతం రెచ్చిపోతున్నది. వార్డు మెంబర్ నుంచి కేంద్ర మంత్రుల వరకు అన్ని విభాగాల్లో ఆయా స్థాయిలో అవినీతి చెదలు దేశ శ్రేయస్సును భోంచేస్తున్నారు. ప్రభుత్వ శాఖల్లో పని కావాలంటే అమ్యామ్యాలు ముట్టచెప్పాల్సిన అనివార్య అగత్యం ఏర్పడింది. అక్రమార్జనలకు అంతు లేకుండా పోతున్నది. అవినీతి నిరోధక శాఖలు ప్రతి రోజు ఏదో ఒక అవినీతి చేపను వలపన్ని పట్టుకుంటున్నది, తర్వాత అవినీతికి తలవంచి వదిలేస్తున్నది. స్కామ్లు, లంచాలు నిత్యకృత్యం అయ్యాయి. ప్రభుత్వ శాఖలో పని జరగాలంటే ముట్టచెప్పాల్సిందే అని ప్రజలు దృఢ అభిప్రాయానికి వస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతిని పెంచి పోషిస్తున్న యంత్రాంగాలు, ఆహార సరుకుల కల్తీల లీలలు, నాణ్యతకు తిలోదకాలిస్తూ ప్రాజెక్టుల నిర్మాణాలు, పట్టపగలే లంచాలు తీసుకుంటున్న ప్రబుద్ధులు మన ముందు కాలరెగిరేస్తూ కార్లల్లో షికార్లు కొడుతున్నారు. మనిషిలో నైతికతకు గండి పడితే అవినీతి వరదలు ప్రవహిస్తాయని తెలుసుకోవాలి. అవినీతి చెదలుకు అడ్డుకట్ట వేయడానికి కేంద్ర ప్రభుత్వం విజిలెన్స్ లేదా అప్రమత్తత విభాగాలను ఎన్ని ఏర్పాటు చేసినా ఆయా శాఖల స్వయం ప్రతిత్తికి భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ప్రబుద్ధుల్లో చిత్తశుద్ధి లోపించి అనవసర స్వార్థ పూరిత జోక్యంతో మూడు పువ్వులు ఆరుకాయలుగా అక్రమార్కులు విర్థిల్లడం విచారకరం.

**అవినీతి రహిత నవ భారత నిర్మాణానికి:**

భారత కేంద్ర ప్రభుత్వ వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, సంస్థల్లో పని తీరును మెరుగు పరచడం, పారదర్శకత పెంచడం, కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమాలు నిర్వహించడం, పిర్యాదుల విభాగాలను బలోపేతం చేయడం, ఆరోపణలు గుప్పుమన్నపుడు వెంటనే నిష్పాక్షిక విచారణ జరపడం, విజిలెన్స్ విషయంలో అత్యాధునిక డిజిటల్ సదుపాయాలను వినియోగించుకోవడం లాంటి లక్ష్యాలతో ప్రతి ఏట 27 అక్టోబర్ నుండి 02 నవంబర్ వరకు "విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు లేదా విజిలెన్స్ అవేర్నెస్ వీక్"ను ఘనంగా నిర్వహించడానికి ప్రభుత్వం పూర్తి ఏర్పాట్లు చేసింది. ఈ వారోత్సవాల్లో భాగంగా దేశ సమగ్రతను కాపాడడం, అవినీతి నిర్మూలన, బంధు ప్రీతి చూపడం, పక్షపాతాన్ని పెంచి పోషించడం, లంచం ఇవ్వడమూ కాదు లంచాన్ని తీసుకోవడం కూడా నేరమని అవగాహన పర్చడం కొనసాగుతున్నది. నవ భారతదేశాన్ని నిర్మించడానికి మన జీవితాల్లో నైతిక విలువలను పెంపొందించడం, ప్రోత్సహించడం అత్యవసరమని అవగాహన కల్పించడం కొనసాగుతున్నది.

**దేశ శ్రేయస్సుకు నైతిక సమాజ స్థాపన:**

"విజిలెన్స్: మన సమిష్టి బాధ్యత (విజిలెన్స్: అవర్ షేర్డ్ రెస్పాన్సిబులిటీ)" అనే థీమ్ను తీసుకొని ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నది. భారత రత్న సర్దార్ వల్లభ్బాయ్ పటేల్ జన్మదినాన్ని (31 అక్టోబర్) పురస్కరించుకొని ప్రతి ఏట విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ప్రతి 'భారతీయుడు' అప్రమత్తంగా ఉండాలని, ఎల్లవేళల నిజాయితీ/చిత్తశుద్ధి అత్యున్నత ప్రమాణాల్లో ఉండాలని, అవినీతి రహిత సమాజ స్థాపనకు ప్రతినబూనాలని ప్రజలను కోరుతున్నారు.

**సెంట్రల్ విజిలెన్స్ కమీషన్(సివిసీ):**

"సంతానం కమిటీ" సిఫార్సుల ఆధారంగా దేశ సమగ్రత కాపాడడం, పారదర్శకత పెంచడం, జవాబుదారీతనాన్ని అమలు చేయడం, అవినీతి నిర్మూలన లాంటి ధ్యేయాలతో 1964లో భారత ప్రభుత్వం 'సెంట్రల్ విజిలెన్స్ కమీషన్ లేదా సివిసీ' అనబడే అత్యున్నత ప్రభుత్వ సంస్థను ఏర్పాటు చేసింది. విజిలెన్స్ కార్యకలాపాల్లో సున్నితమైన ప్రాంతాల్లో సిబ్బంది పర్యవేక్షణ, పిర్యాదుల విచారణ, దుష్ప్రవర్తనలకు ఆస్కారం లేకుండా విధుల నిర్వహణకు సలహాలు ఇవ్వడం, కాంట్రాక్టుల పర్యవేక్షణ/ ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం లాంటి ప్రధాన విధులతో సివిసీ, ఇతర విజిలెన్స్ శాఖలు పని చేస్తున్నాయి. విజిలెన్స్ అవగాహన వారోక్సవాల్లో భాగం గా విద్యాలయాల్లో నైతిక ప్రవర్తన ప్రాధాన్య అంశాలను తీసుకొని పలు పోటీలను నిర్వహించడం, విజిలెన్స్ విభాగాలు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం, నైతిక ప్రవర్తన ప్రదర్శించిన సిబ్బందిని సన్మానించడం, విజిలెన్స్ అవగాహన ప్రతిజ్ఞను సామూహికంగా చేయించడం, దేశ శ్రేయస్సు కోరి నీతి నిజాయితీలను పెంచి పోషించడం లాంటి పలు కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా మారింది.

రాజకీయ నాయకుల్లో నైతిక ప్రవర్తన పెరిగితే ప్రభుత్వ శాఖల్లో కూడా అవినీతి తగ్గుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. నేడు మెజారిటీ ఎంఎల్ఏ, ఎంపీలు అవినీతి ఆరోపణల అభియోగాలను ఎదుర్కొంటున్నారు. దీపావళి పర్వదిన వేళల్లో మన జీవితాల్లో వెలుగులు ప్రసరించడానికి నైతిక సమాజ స్థాపన జరగాలని, ప్రతి ఒక్కరు అసలుసిసలైన 'భారతీయుడు' కావాలని, అవినీతి రహిత భారత కలలను సాకారం చేయడానికి అందరం చేయి చేయి కలిపి అవినీతి అనకొండలను ఆమెడ దూరం తరిమేద్దాం, నీతి నిజాయితీ వర్ధిల్లే సమాజ స్థాపనకు కృషి చేద్దాం.

# మైనారిటీ మద్దతుతో జూబ్లీలో పాగా వేసేదెవరు?



- విజయం ఖాయమంటూ అన్ని పార్టీలు ధీమా
- కేటీఆర్ చదరంగ వ్యూహంతో బిఆర్ఎస్ ఎత్తులు
- హామీల అమలు - ప్రభుత్వ వ్యతిరేకతపైనే ఆశలు
- సంప్రదాయ ఓట్లు తమకు కలసి వస్తున్నందన్న ధీమాలో కాంగ్రెస్
- కాంగ్రెస్ ప్రచార వైఫల్యాలు బోలెడంటున్న పార్టీ కేడర్

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కేవలం స్థానిక పోరు కాదు, రాష్ట్ర రాజకీయాలకు కీలక సంకేతం. ఈ నియోజకవర్గంలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు ఉన్నారు (2023 తుది జాబితా ప్రకారం). వీరిలో పురుష ఓటర్లు 2,08,561 మహిళా ఓటర్లు 1,92,779. ఈ నియోజకవర్గంలో మూడు రకాల ఓటర్ల సమూహాలు ఉన్నాయి. అత్యధిక అభివృద్ధి చెందిన ప్రాంతాల ఓటర్లు స్థిరత్వం కోరుకునేవారు, బస్తీ ప్రాంతాల ఓటర్లు సంక్షేమం ఆశించేవారు నిర్ణయాత్మక ముస్లిం ఓటర్లు. ఈ మిశ్రమ ఓటింగ్ కూర్పు, ఉపఎన్నిక ఫలితాన్ని అనూహ్యంగా మలుపు తిప్పే శక్తిని కలిగి ఉంది.

**గత ఫలితాల విశ్లేషణ..**

బీఆర్ఎస్కు గత ఎన్నికల ఫలితాలే బలమైన పునాది. 2023 సాధారణ ఎన్నికలలో, బీఆర్ఎస్ అభ్యర్థి 80,549 ఓట్లు సాధించి, కాంగ్రెస్ అభ్యర్థి కంటే 16,337 ఓట్ల స్పష్టమైన మెజారిటీని నమోదు చేశారు. ఈ గణాంకాలు బీఆర్ఎస్ అభ్యర్థి పట్ల నియోజకవర్గంలో ఉన్న స్థానిక విశ్వాసాన్ని, ఆమోదాన్ని సూచిస్తున్నాయి. ఉపఎన్నికలో, బీఆర్ఎస్ తన 16,337 ఓట్ల ఆధిక్యాన్ని కాపాడుకోవడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకుంది. కాంగ్రెస్ ఈ అంతరాన్ని తగ్గించడానికి ప్రభుత్వ అనుకూలతపై ఆధారపడుతోంది.

జూబ్లీహిల్స్లో ముస్లిం ఓటర్లు గెలుపు ఓటములను శాసించే సామర్థ్యం కలిగి ఉన్నారు. సాంప్రదాయకంగా ఓట్లు కాంగ్రెస్ ఏఐఎంఐఎం ల మధ్య చీలిపోతాయి. అయితే, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అమలు చేసిన వ్యూహం అద్భుతంగా పనిచేసింది. కీలకమైన ఏఐఎంఐఎం నాయకులు బీఆర్ఎస్కు మద్దతు ప్రకటించడం ద్వారా, ముస్లిం ఓటర్లలో ఒక భాగం బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపడానికి స్పష్టమైన సంకేతం లభించింది. ఈ 'ఓటు బదిలీ' ప్రక్రియ బీఆర్ఎస్కు అనుకూలంగా మారితే, 2023లో దక్కిన ఆధిక్యం మరింత బలపడడం ఖాయం. ఇది కాంగ్రెస్ పార్టీ మైనారిటీ ఓటు బ్యాంకు అంచనాలను దెబ్బతీస్తుంది.

రాష్ట్రంలో అధికారంలో ఉనప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు హామీల అమలులో జాప్యం. ఆరు ప్రధాన హామీలలో కీలకమైనవి ?4,000 పింఛను, ?2,500 ఆర్థిక సహాయం అమలు కాకపోవడం, పట్టణ మధ్యతరగతి ఓటర్లలో అసంతృప్తిని పెంచింది. ఈ అసంతృప్తిని కేటీఆర్ తన ప్రచారంలో బలంగా ప్రస్తావిస్తూ, 'నిలకడ అభివృద్ధి కొనసాగింపు' అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. ప్రభుత్వ వ్యతిరేకత ఓటు బ్యాంకు చీలిక బీఆర్ఎస్కు అనుకూలంగా మారేందుకు బలమైన కారణంగా ఉంది.

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పక్షాన ప్రచారంలో కనిపించిన ఆలస్యం, నిదానాన్ని రాజకీయ విశ్లేషకులు 'రాజకీయ బద్ధకం' గా పరిగణిస్తున్నారు. బీఆర్ఎస్ మొదటి నుంచి దూకుడుగా వ్యూహాత్మకంగా ప్రచారం నిర్వహించింది. స్థానిక సంస్థల నాయకుల మద్దతును కూడగట్టుకుంది. కాంగ్రెస్ ప్రచారం కేవలం అధికార అనుకూలతపై అతిగా ఆధారపడడంతో, స్థానిక ఓటర్ల సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించలేకపోయింది. దీనికి తోడు, బీఆర్ఎస్ అభ్యర్థికి నియోజకవర్గంలో ఉన్న వ్యక్తిగత విశ్వసనీయత, 'హాట్రిక్ విజయం' సెంటిమెంట్ కూడా బీఆర్ఎస్కు అదనపు బలాన్ని చేకూర్చాయి.

**బీఆర్ఎస్కు మెరుగైన విజయావకాశాలు..**

పైన వివరించిన 4,01,365 మంది ఓటర్ల సంఖ్యాబలం, ముస్లిం ఓటర్లలో వచ్చిన సానుకూల ధోరణి, కాంగ్రెస్ హామీల అమలులో ఉన్న జాప్యం వంటి అంశాలను సమగ్రంగా విశ్లేషిస్తే, జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీఆర్ఎస్కే మెరుగైన విజయ అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. 16,337 ఓట్ల మెజారిటీని నిలబెట్టుకోవడం బీఆర్ఎస్కు సవాలే అయినప్పటికీ, కేటీఆర్ వ్యూహం, ముస్లిం ఓటు బదిలీ అంశాలు గులాబీ పార్టీ విజయానికి దోహదపడతాయి. జూబ్లీహిల్స్ ఓటర్లు 'అభివృద్ధి కొనసాగింపు' నిలకడనే ఎంచుకునే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎటిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి**

**మెయిల్ : suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

## ఏపిని సాయిబాబా రాష్ట్రంగామార్చేస్తే సరి

మన విశ్వం పేరును "సత్య సాయి విశ్వం" గా, మన భూమి పేరును "సత్య సాయి భూమి" గా తక్షణం మార్చడానికి ఒక మహోద్యమం రావాలి. ఆయనను దేవుడు అని రాజుల నుండి, రాష్ట్రపతుల నుండి, ప్రధాన మంత్రుల నుండి, ముఖ్య మంత్రుల నుండి, సుప్రీమ్ కోర్ట్ చీఫ్ జస్టిస్ ల నుండి, డీజీపీ ల దాకా కొలిచి, ఆయనను నమ్మి భక్తులు, వ్యాపారవేత్తలు ఇచ్చిన ఆస్తులను గీతా, రఘువీరాలు ప్రాణాలు పణంగా పెట్టి మరీ పదిలంగా కాపాడీ , అందరూ ఇంతా చేసి,చివరికి ఆయన పేరును దేశంలో 806 జిల్లాలలో కేవలం ఒక జిల్లాకు పరిమితం చేయడం అన్యాయం, శోచనీయం. ఆయన దేవుడు అయినప్పుడు పక్క జిల్లా ఆయనది కాదా? అమెరికా ఆయనది కాదా? ఉగాండా ఆయనది కాదా? ఆయన మళ్ళీ పునర్జన్మ ఎత్తే లోపునే భక్తులు ఆయనకు సరైన గుర్తింపు వచ్చేటట్లు చేయాలి. ఇందుకో మహోద్యమం రావాలి. కావాలి.అయినా, దివంగత భగవాన్ పుట్టిన రోజును 29 రాష్ట్రాలలో కేవలం ఒక రాష్ట్రానికి మాత్రమే రాష్ట్ర దినం గా ప్రకటిస్తే ఎలా? హెూలు మొత్తం విశ్వానికి సాయి పేరు పెడితేనే ఎవరైనా విజనరీ.కాబట్టి మొదలు పెట్టండి: సాయి సూర్య, సాయి అంగారక, సాయి కుజ, సాయి భూమి, సాయి చంద్ర, సాయి శని లెదూ సాయి సాటర్న్. సాయి కృష్ణ బిలం. యక్స్ట్రా. పునర్జన్మ ఆలస్యం అవుతుంది కాబట్టి కనీసం 23 నవంబర్ 2025 కల్లా సాయి అమరావతి, సాయి వైజాగు, సాయి డేటా సెంటర్ అన్న పేర్లు అయినా పెట్టండి: వందేళ్ళు పూర్తి అవుతాయి ఆ రోజుకు 1918 లో చనిపోయిన షిర్డీ స్వామి ఎనిమిదేళ్ళ మజిలీల తరువాత 1926 లో అనంతపురం లో పుట్టి. ప్రేమ స్వరూపులారా,.. మహిమాన్విత సాయి విభూతి కొంత పూసుకుని మనమందరము కలిసి పోరాడి ఆయనను గుర్తించడంతో పాటు కొందరు పిల్ల స్వాముల పేరుతొ బాల సాయి కర్నూల్ , బాలయోగి ముమ్మిడివరం, దొంగస్వామినెల్లూరుజిల్లా ,కల్కిస్వామి తిరుపతిజిల్లా, ఆధునిక వైద్య సిరోమణుల పేరుతొ %ఎ=ఖ% పేరుతొ కృష్ణ , ఆనందయ్య పేరుతొ మరొక జిల్లాను తెచ్చుకుందాం. ఇలా సాయి రాష్ట్రాన్ని , సాయి దేశం , సాయి విశ్వం గా సాధించుకుందాం.

నార్నెవెంకట సుబ్బయ్య
92906 17819

# ప్రకృతి వైపరీత్యాలు ఓ వైపు - మానవతప్పిదాలు ఇంకో వైపు!

- విపత్తులు తీర ప్రాంతాల ప్రజల జీవితాలపై పెను ప్రభావం
- ఆకస్మిక వరదలు ఆ పర్వత ప్రాంత ప్రజల జీవనం అస్తవ్యస్తం
- సరైన నిర్వహణా ప్రణాళిక లేకపోవడం వల్లే పలు చోట్ల తొక్కిసలాటలు
- క్లౌడ్ బరెస్టులతో ఊహించని వర్షపాతం తీవ్రతతో భారీ నష్టాలు
- అత్యవసర సమయాల్లో స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడం కూడా పెనుముప్పే

తేజస్విని
హైదరాబాద్

(నిన్నటి సంచిక తరువాయి)

ప్రమాదం జరిగిన వెంటనే ప్రయాణికులు బయటికి వెళ్లడానికి ఉపయోగపడే ఈ ద్వారాలు మూసివేసి ఉండటం, లేదా వాటిని తెరవడానికి సామాను అడ్డుగా పెట్టడం వల్ల ప్రయాణికులు బయటపడలేక పోయారు. రాత్రిపూట చాలామంది నిద్రలో ఉండటం వల్ల, సమయానికి స్పందించే అవకాశం మరింత తగ్గింది.

చివరి కారణం, బస్సులో చేసిన అనధికార మార్పులు. కొన్నిసార్లు బస్సు లోపల ప్రయాణికుల సౌకర్యం కోసం అదనపు ఛార్జింగ్ పాయింట్లు పెట్టడం లేదా నాణ్యత లేని వస్తువులతో లోపలి భాగాలను అలంకరించడం వంటి మార్పులు చేస్తారు. ఈ నాణ్యత లేని మార్పులు విద్యుత్ వ్యవస్థపై అదనపు భారం పెంచి, షార్ట్ సర్క్యూట్లకు కారణమవుతాయి. ఈ విధంగా, అనేక లోపాలు ఒకదానితో ఒకటి కలిసి, చిన్న పొరపాటును కూడా ఇంతటి ఘోర ప్రమాదానికి దారి తీశాయి.

ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాన్ని తగ్గించుకోవడానికి ముందస్తు సన్నద్ధత చాలా అవసరం. తుఫానులు, వరదలు వంటి వాటిని ఎదుర్కోవడానికి, మెరుగైన, వేగవంతమైన ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను ప్రభుత్వం ఏర్పాటు చేయాలి. ఈ హెచ్చరికలు ప్రజలకు సకాలంలో చేరేలా టెక్నాలజీని ఉపయోగించుకోవాలి. తీర ప్రాంతాలలో నివసించే ప్రజల కోసం పటిష్టమైన ఆశ్రయాలను నిర్మించడం, నివాసాలను విపత్తు నిరోధక ప్రమాణాలకు అనుగుణంగా మార్చడం ముఖ్యం. నదీ పరీవాహక ప్రాంతాలలో వరద నీటిని నియంత్రించడానికి మరియు దారి మళ్లించడానికి ఆనకట్టలు (డ్యాములు) మరియు ఇతర నిర్మాణాలను బలోపేతం చేయాలి.

కొండచరియలు విరిగిపడటం మరియు ఆకస్మిక వరదలు సంభవించే పర్వత ప్రాంతాలలో పర్యావరణానికి అనుకూలమైన నిర్మాణ పద్ధతులను మాత్రమే పాటించాలి. రోడ్లు, ఇతర ప్రాజెక్టుల కోసం కొండలను ఇష్టానుసారంగా తవ్వడం పూర్తిగా నిలిపివేయాలి. అడవుల పెంపకాన్ని ఒక బాధ్యతగా చేపట్టాలి, ఎందుకంటే చెట్ల వేర్లు నేలను గట్టిగా పట్టి ఉంచుతాయి. ఢిల్లీ వాయు కాలుష్యం వంటి సమస్యలకు పరిష్కారంగా, రైతులు వ్యవసాయ వ్యర్థాలను (పొలాల్లోని గడ్డి) తగలబెట్టకుండా ఉండేందుకుప్రత్యామ్నాయ పరికరాలను, ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందించాలి. నగరాలలోప్రజా రవాణాను ప్రోత్సహించడం, పాతబడిన వాహనాలను నిలిపివేయడం ద్వారా కాలుష్యాన్ని నియంత్రించాలి. మానవ తప్పిదాల వల్ల సంభవించే ప్రమాదాలను నివారించడానికి, అన్ని రంగా లలో నిబంధనల కఠిన అమలుతప్పనిసరి. రవాణా రంగంలో, వాహనాల నిర్వహ ణను కఠినంగా పర్యవేక్షించాలి. బస్సులు మరియు ఇతర రవాణా వాహ నాలను తరచుగా, లోతుగా భద్రతాతనిఖీలు చేయాలి.బస్సులలో విద్యుత్ వ్యవస్థ సరిగా ఉందో లేదో ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి, అలాగే అగ్నిమాపక పరికరాలు పని చేస్తున్నాయో లేదో నిర్ధారించుకోవాలి. డ్రైవర్లకు సరైన శిక్షణ ఇవ్వడం, వారి పని వేళలనునియంత్రించడం ద్వారా ప్రమాదాలకు కారణమయ్యే అలసటను నివారించాలి.

తొక్కిసలాటలు మరియు అగ్ని ప్రమాదాలు వంటివి జరగకుండా ఉండాలంటే, సామూహిక సమావేశాల నిర్వహణలో భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి. పెద్ద కార్యక్రమాలకు ముందే ప్రణాళిక సిద్ధం చేయాలి, జన నియంత్రణ (క్రౌడ్ కంట్రోల్) పద్ధతులను ఉపయోగించడానికి తగినంత మంది శిక్షణ పొందిన సిబ్బందిని నియమించాలి. అత్యవసర ద్వారాలు (ఎమర్జెన్సీ ఎగ్జిట్స్) ఎల్లప్పుడూ అడ్డంకులు లేకుండా అందుబాటులో ఉండేలా, స్పష్టంగా కనిపించేలా చూడాలి. నివాసాలు మరియు వాణిజ్య భవనాలలో అగ్ని ప్రమాదాల నివారణ వ్యవస్థలు



(ఫైర్ అలారాలు, స్ప్రింక్లర్లు) తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. అన్నిటికంటే ముఖ్యంగా, భద్రతా నిబంధనలను ఉల్లంఘించే వ్యక్తులు లేదా సంస్థలపై కఠినమైన జరిమానాలు మరియు చట్టపరమైన చర్యలు తీసుకోవడం ద్వారానే నిర్లక్ష్యాన్ని అరికట్టవచ్చు.

ప్రస్తుతం భారతదేశం మంథ తుఫాను వంటి తీవ్ర ప్రకృతి వైపరీత్యాల నుండి, కర్నూలు బస్సు అగ్ని ప్రమాదం వంటి నివారించదగిన మానవ తప్పిదాల వరకు బహుళ సవాళ్లను ఎదుర్కొంది. ఈ రెండు రకాల విపత్తులు కూడా ప్రాణ నష్టాన్ని, ఆర్థిక వ్యవస్థకు తీరని నష్టాన్ని కలిగిస్తున్నాయి. వాతావరణ మార్పుల కారణంగా ప్రకృతి విపత్తుల తీవ్రత పెరుగుతుంటే, నిర్లక్ష్యం, కఠిన నిబంధనలు లేకపోవడం వల్ల మానవ తప్పిదాల ప్రమాదాలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో, దేశం యొక్క సుస్థిర అభివృద్ధి మరియు పౌరుల భద్రత కోసం ఈ విపత్తులను సమగ్రంగా ఎదుర్కోవాల్సిన తక్షణ అవసరం ఉంది.

ఈ సవాళ్లను సమర్థంగా అధిగమించడానికి, ప్రభుత్వం మరియు ప్రజలు ఇద్దరూ ఉమ్మడి బాధ్యత వహించాలి. ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, విపత్తు నిరోధక మౌలిక వసతులు, పర్యావరణ అనుకూల నిర్మాణాలు వంటివి ప్రకృతి విపత్తుల నుండి రక్షణ కల్పిస్తాయి. అదే సమయంలో, రవాణా భద్రతా నిబంధనలను కఠినంగా అమలు చేయడం, సామూహిక సమావేశాల నిర్వహణలో మెరుగైన ప్రణాళిక మరియు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా మానవ తప్పిదాల ప్రమాదాలను పూర్తిగా అరికట్టవచ్చు. నిరంతర శిక్షణ, అవగాహన మరియు నిర్లక్ష్యాన్ని సహించని వైఖరితో మాత్రమే భారతదేశం సురక్షితమైన మరియు సంసిద్ధమైన భవిష్యత్తును సాధించగలుగుతుంది.

బిజినెస్

# టాటా కెమికల్స్ ఆర్థిక ఫలితాలు క్యూ2 హెచ్1

క్యూ2 ఆర్థిక సంవత్సరం 2025-26లో, టాటా కెమికల్స్ లిమిటెడ్ ఏకీకృత ఆదాయం 3,877 కోట్ల రూపాయలుగా నమోదై 3% తగ్గింది. ఈ తగ్గుదల ప్రధానంగా యూకె రీకాన్ఫిగరేషన్ మరియు మార్కెట్ పరిస్థితుల కారణంగా వచ్చింది. ఇబిఐటిడిఎ 537 కోట్ల రూపాయలకు చేరగా, గత సంవత్సరం 618 కోట్ల రూపాయలతో పోలిస్తే తగ్గింది, ఇది తక్కువ వాల్యూమ్ మరియు తక్కువ రియలైజేషన్ కారణంగా జరిగింది. పన్ను తరువాత లాభం 219 కోట్ల రూపాయలకు చేరగా, గత సంవత్సరం 267 కోట్ల రూపాయలుగా ఉన్నది.

కంపెనీ స్టాండలోన్ ప్రదర్శన సానుకూలంగా ఉంది, ఆదాయం 1,204 కోట్ల రూపాయలుగా పెరిగింది, ఇది వాల్యూమ్ పెరుగుదల వల్ల. ఇబిఐటిడిఎ 240 కోట్ల రూపాయలకు చేరగా, గత సంవత్సరం తో పోలిస్తే 67% వృద్ధి, దీని వెనుక ప్రధాన కారణం ఖర్చు నియంత్రణ. పన్ను తరువాత లాభం 178 కోట్ల రూపాయలుగా 80% వృద్ధి సాధించింది.

హెచ్1 ఆర్థిక సంవత్సరం 2025-26లో ఏకీకృత ఆదాయం 7,596 కోట్ల రూపాయలకు, గత సంవత్సరం కంటే 2% తగ్గింది, అన్ని ప్రాంతాలలో ధరల ఒత్తిడి మరియు తక్కువ వాల్యూమ్ కారణంగా. ఇబిఐటిడిఎ 1,186 కోట్ల రూపాయలకు చేరగా, గత సంవత్సరం 1,192 కోట్ల రూపాయలతో పోలిస్తే కొద్దిగా తగ్గింది. పన్ను తరువాత లాభం 535 కోట్ల రూపాయలకు చేరగా, గత సంవత్సరం 442 కోట్ల రూపాయలతో పోలిస్తే మెరుగ్గా ఉంది.

స్టాండలోన్ హెచ్1 ప్రదర్శనలో, ఆదాయం 2,373 కోట్ల రూపాయలకు పెరిగింది, గత సంవత్సరం కంటే 15% వృద్ధి. ఇబిఐటిడిఎ 510 కోట్ల రూపాయలుగా 35% వృద్ధి సాధించింది, ఇది ఎక్కువ వాల్యూమ్ మరియు ఖర్చు నియంత్రణ కారణంగా. పన్ను తరువాత లాభం 485 కోట్ల రూపాయలుగా, గత సంవత్సరం తో పోలిస్తే 37% పెరుగుదల.ధరల తగ్గుదల కారణంగా మార్కెట్ ఎదురుగాలులు ఉన్నప్పటికీ, అధిక వాల్యూమ్‌ల కారణంగా స్వతంత్రంగా కంపెనీ పనితీరు సానుకూలంగా ఉంది, క్రమశిక్షణ కలిగిన వ్యయ నిర్వహణ ద్వారా మొత్తం పనితీరు స్థితిస్థాపకంగా ఉంది. విలువ ఆధారిత చక్రీయం కాని ఉత్పత్తులపై దృష్టి సారించడంతో యుకె యొక్క పునర్నిర్మాణం పూర్తయింది. "



## మహీంద్రా హాలిడేస్ బలమైన ఫలితాలు లాభాలు 47% పెరుగుదల



దేశంలోని అగ్రగామి లీజర్ హాస్పిటాలిటీ సంస్థ మహీంద్రా హాలిడేస్ అండ్ రిసార్ట్స్ ఇండియా లిమిటెడ్ 2025 సెప్టెంబర్ 30తో ముగిసిన త్రైమాసికానికి బలమైన ఫలితాలను ప్రకటించింది. కంపెనీ కన్సాలిడేటెడ్ స్థాయిలో పన్ను తరువాత లాభం 47 శాతం పెరిగి రూ.16.9 కోట్లకు చేరింది. మొత్తం ఆదాయం రూ.749.5 కోట్లుగా నమోదై 6 శాతం వృద్ధిని సాధించింది. రిసార్టు ఆదాయం రూ.84 కోట్లకు పెరిగి 8 శాతం వృద్ధి చూపింది. కంపెనీ రిసార్టుల సంఖ్య 118కి పెరగగా, మొత్తం 5,742 గదుల (కీస్) ఇన్వెంటరీతో 73.4 శాతం ఆక్యుపెన్సీ నమోదు చేసింది. మహారాష్ట్రలోని మహాబలేశ్వర్‌లో కొత్త రిసార్టును ప్రారంభించగా, హిమాచల్ ప్రదేశ్ (కందాఘాట్), ఆంధ్రప్రదేశ్ (దిండీ), ఉత్తరాఖండ్ (పట్కోట్), రాజస్థాన్ (జైపూర్)లో నాలుగు రిసార్టులను విస్తరించింది.అదనంగా 1,432 కొత్త సభ్యులను చేర్చుకోవడంతో మొత్తం సభ్యుల సంఖ్య 3.04 లక్షలకు చేరింది. సభ్యత్వ విక్రయ విలువ రూ.134 కోట్లుగా ఉండగా, యావరేజ్ యూనిట్ రియలైజేషన్ రూ.9.3 లక్షలుగా 85 శాతం వృద్ధి చూపింది. సంస్థ క్యాష్ పొజిషన్ రూ.1,532 కోట్లకు పెరిగింది. యూరోప్‌లోని అనుబంధ సంస్థ హాలిడే క్లబ్ రిసార్ట్స్ (ఫిన్లాండ్) సైతం స్థిరమైన పనితీరు ప్రదర్శించింది. త్రైమాసికంలో ఐదు రిసార్టులను మూసివేసినప్పటికీ, కొత్త రిసార్టుల ప్రారంభం, మెంబర్ అప్‌గ్రేడ్స్, ప్రీమియం సర్వీసుల విస్తరణతో కంపెనీ స్థిరమైన వృద్ధి దిశగా అడుగులు వేస్తోందని ఎండీ మరియు సీఈఓ మనోజ్ భాట్ తెలిపారు.

## మహీంద్రా రికార్డు విక్రయాలు అక్టోబర్‌లో భారీ వృద్ధి



భారత ఆటోమొబైల్ రంగంలో అగ్రగామి సంస్థ మహీంద్రా అండ్ మహీంద్రా అక్టోబర్ 2025లో భారీ స్థాయిలో వాహనాలను విక్రయించింది. సంస్థ మొత్తం 1,20,142 వాహనాలను విక్రయించి గత ఏడాది అక్టోబర్‌తో పోలిస్తే 26 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇందులో దేశీయ మార్కెట్లో ఎస్‌యూవీ విభాగం అత్యధికంగా నిలిచి 71,624 వాహనాలు విక్రయించగా, ఇది 31 శాతం పెరుగుదలగా కంపెనీ వెల్లడించింది. ఇదే ఒక నెలలో మహీంద్రా ఎస్‌యూవీల అత్యధిక విక్రయాలుగా గుర్తించబడింది. థార్, బొలెరో, బొలెరో నియో మోడళ్ల కొత్త ఎడిషన్లు వినియోగదారుల నుండి విశేష స్పందన పొందాయి.వాణిజ్య వాహనాల విభాగంలో కూడా వృద్ధి కొనసాగి 31,741 యూనిట్ల విక్రయాలు నమోదయ్యాయి. 3 వీలర్లు, ఎలక్ట్రిక్ వాహనాలు, తేలికపాటి వాణిజ్య వాహనాలు అన్ని విభాగాల్లో డిమాండ్ పెరిగింది. ఎగుమతులు కూడా 15 శాతం పెరిగి 4,015 యూనిట్లకు చేరాయి. మొత్తం వాహన విక్రయాల్లో దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్లలో బలమైన పెరుగుదల కనిపించింది. వాహనాల వార్షిక విక్రయాలు 17 నుండి 32 శాతం మధ్య వృద్ధి చూపడం మహీంద్రా యొక్క మార్కెట్ స్థిరత్వాన్ని ప్రతిబింబిస్తోంది.

## మహీంద్రా ట్రాక్టర్ విక్రయాల్లో దూసుకెళ్లిన వృద్ధి 12% పెరుగుదల



మహీంద్రా & మహీంద్రా లిమిటెడ్ ఫార్మ్ ఎక్విప్‌మెంట్ బిజినెస్ (ఎఫ్ఈబీ) అక్టోబర్ 2025లో ట్రాక్టర్ విక్రయాల్లో బలమైన వృద్ధి సాధించింది. దేశీయ మార్కెట్లో కంపెనీ 72,071 ట్రాక్టర్లను విక్రయించింది. గత ఏడాది అక్టోబర్‌లోని 64,326 యూనిట్లతో పోలిస్తే 12 శాతం వృద్ధి నమోదు చేసింది. సెప్టెంబర్, అక్టోబర్ నెల కలిపిన పండుగ కాలంలో 27.4 శాతం పెరుగుదల కనిపించింది. ఈ వృద్ధికి అనుకూలమైన వర్షపాతం, అలాగే సెప్టెంబర్‌లో ప్రకటించిన జీఎస్‌టీ రేటు తగ్గింపు ప్రధాన కారణాలుగా కంపెనీ పేర్కొంది.మొత్తం విక్రయాలు (దేశీయ ఎగుమతులు) 73,660 యూనిట్లుగా ఉండగా, గతేడాది ఇదే కాలంలో 65,453 యూనిట్లు మాత్రమే విక్రయించబడ్డాయి. ఎగుమతులు 41 శాతం పెరిగి 1,589 యూనిట్లకు చేరాయి. రాబోయే రోజుల్లో రబీ విత్తన సీజన్ సమయానికి ప్రారంభమవడం, ఖరీఫ్ పంటల కోత సజావుగా సాగడం వంటి అంశాలు ట్రాక్టర్ మార్కెట్ వృద్ధికి అనుకూలమని ఎఫ్ఈబీ అధ్యక్షుడు విజయ్ నక్రా తెలిపారు. యేటీడీ అక్టోబర్ వరకూ మహీంద్రా మొత్తం 3.30 లక్షల ట్రాక్టర్లను విక్రయించి 18 శాతం వృద్ధిని సాధించింది.

## పిడిలైట్ బలమైన వృద్ధి ఆదాయాలు, లాభాలు రెండింటిలో పెరుగుదల

దేశంలో ప్రముఖ అతికించే పదార్థాలు, సీలెంట్లు మరియు నిర్మాణ రసాయనాల తయారీ సంస్థ పిడిలైట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ 2025 సెప్టెంబర్ 30తో ముగిసిన త్రైమాసికానికి బలమైన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. కంపెనీ నికర విక్రయాలు రూ.3,272 కోట్లకు చేరి 10.4 శాతం వృద్ధి సాధించాయి. కన్స్యూమర్ %c% బజార్ విభాగం ఆదాయం 10.8 శాతం పెరిగి 2,650 కోట్లకు చేరింది. బిజినెస్ టు బిజినెస్ విభాగం 8.7 శాతం వృద్ధి సాధించింది. తక్కువ ఇన్‌పుట్ ఖర్చుల కారణంగా స్థూల లాభాల మార్జిన్ 47 బేసిస్ పాయింట్లు మెరుగుపడింది. త్రైమాసిక లాభం రూ.586 కోట్లుగా ఉండి 8 శాతం పెరిగింది. కంపెనీ యూనిట్ 10.3 శాతం నమోదు చేసింది.కన్సాలిడేటెడ్ స్థాయిలో పిడిలైట్ నికర విక్రయాలు రూ.3,540 కోట్లుగా ఉండి 9.8 శాతం వృద్ధి చూపాయి. స్థూల మార్జిన్లు 67 బేసిస్ పాయింట్లు మెరుగుపడ్డాయి. పన్ను అనంతరం లాభం రూ.585 కోట్లకు పెరిగి 8.3 శాతం వృద్ధి సాధించింది. మొదటి అర్ధవార్షికంలో కంపెనీ మొత్తం ఆదాయం రూ.7,283 కోట్లుగా, నికర లాభం రూ.1,263 కోట్లుగా నమోదయ్యాయి. వినియోగదారుల విభాగాల్లో స్థిరమైన వృద్ధి, ఖర్చుల నియంత్రణ, మెరుగైన మార్కెట్ డిమాండ్ పిడిలైట్ పనితీరుకు ప్రధాన కారణాలని సంస్థ వెల్లడించింది.

## బిలియన్‌బ్రెయిన్స్ ఐపీవో నవంబర్ 4న ప్రారంభం అవుతోంది



బిలియన్‌బ్రెయిన్స్ గ్యారేజ్ వెంచర్స్ లిమిటెడ్ ప్రాథమిక షేర్ ఆఫర్ నవంబర్ 4, 2025 న ప్రారంభమై నవంబర్ 7 వరకు కొనసాగుతుంది. ఈ ఐపీవోకు ప్రైస్ బ్యాండ్ ₹95 నుండి ₹100గా నిర్ణయించారు. ఒక్కో షేరు ముఖ విలువ ₹2 కాగా, ఫ్లోర్ ప్రైస్ ముఖ విలువకు 47.5 రెట్లు, క్యాప్ ప్రైస్ 50 రెట్లు ఉంటుంది. యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ తేదీ నవంబర్ 3, 2025 గా నిర్ణయించారు. కనీసం 150 షేర్లకు బిడ్ వేయాల్సి , ఆ తరువాత 150 షేర్ల గుణకారాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ ఆఫర్‌లో రూ.10,600 మిలియన్ విలువైన కొత్త షేర్ల జారీ (ఫ్రెష్ ఇష్యూ)తో పాటు 5,57,23,051 షేర్ల విక్రయం (ఆఫర్ ఫర్ సేల్) ఉంటుంది. షేర్లు బీఎస్ఈ మరియు ఎన్ఎస్ఈ లో లిస్టింగ్ అవుతాయి. కోటక్ మహీంద్రా క్యాపిటల్, జె.పి. మోర్గాన్, సిటీగ్రూప్ గ్లోబల్ మార్కెట్స్, ఆక్సిస్ క్యాపిటల్, మోతీలాల్ ఓస్వాల్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్ బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా ఉన్నారు. ఈ ఐపీవో నిబంధనల ప్రకారం బుక్ బిల్డింగ్ విధానంలో జరుగుతుంది. కనీసం 75% షేర్లు క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్లకు కేటాయించబడతాయి, 15% నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు, 10% రిటైల్ ఇన్వెస్టర్లకు కేటాయించనున్నారు. ఈ ఐపీవో ద్వారా సంస్థ విస్తరణ ప్రణాళికలకు పెట్టుబడులను సమకూర్చుకోవడమే లక్ష్యంగా పెట్టుకుంది.

## టీసీఎస్, టాటా మోటార్స్ ఏఐ ఆధారిత సస్టైనబిలిటీ భాగస్వామ్యం ప్రారంభం

ముంబై, అక్టోబర్ 31, 2025 - టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) మరియు టాటా మోటార్స్ సంస్థలు ఐదు సంవత్సరాల వ్యూహాత్మక భాగస్వామ్యంతో సస్టైనబిలిటీ రంగంలో నూతన మార్గాన్ని ప్రారంభించాయి. టాటా మోటార్స్ యొక్క ప్రకృతి అనే సస్టైనబిలిటీ ప్లాట్‌ఫామ్, టీసీఎస్ రూపొందించిన ఇంటెలిజెంట్ అర్బన్ ఎక్స్చేంజ్ ఆధారంగా పనిచేస్తూ, పర్యావరణ, సామాజిక, పరిపాలనా డేటాను డిజిటల్ రూపంలో సమీకరించి, సమయానుకూల పర్యవేక్షణ, ఆటోమేటెడ్ నివేదికలు మరియు డేటా ఆధారిత విశ్లేషణ ద్వారా టాటా మోటార్స్ తయారీ యూనిట్లలో పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడానికి సహకరించనుంది. టాటా మోటార్స్ నెట్-జీరో ఉద్గారాలను సాధించాలనే లక్ష్యంతో 2040 నాటికి ప్రయాణికుల వాహనాలు, 2045 నాటికి వాణిజ్య వాహనాలను ఉద్గార రహితంగా చేయాలనే దీర్ఘకాల ప్రణాళికలో ఈ భాగస్వామ్యం ముఖ్య పాత్ర పోషిస్తుంది.టాటా మోటార్స్ చీఫ్ సస్టైనబిలిటీ ఆఫీసర్ ఎస్.జె.ఆర్. కుట్టీ మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యం ప్రాజెక్ట్ ఆలింగన కింద టాటా గ్రూప్ యొక్క పర్యావరణ రక్షణ దృక్పథాన్ని ముందుకు తీసుకెళ్తుందని తెలిపారు. డీకార్బనైజేషన్, సర్క్యులర్ ఎకానమీ, ప్రకృతి సంరక్షణ వంటి మూడు సూత్రాలపై ఆధారపడి ఉన్న ఈ యత్నం, టీసీఎస్ టెక్నాలజీ నైపుణ్యంతో కలిసి టాటా మోటార్స్ ఆపరేషన్లలో బుద్ధిమంతమైన, ఆటోమేటెడ్ మరియు పర్యావరణ బాధ్యత గల వ్యవస్థలను నెలకొల్పుతోంది. టీసీఎస్ అధ్యక్షుడు అనుపమ్ సింఘాల్ మాట్లాడుతూ, "సస్టైనబిలిటీ వ్యాపారానికి మాత్రమే కాదు, సమాజానికి ఉన్న బాధ్యత కూడా. ఈ భాగస్వామ్యం ద్వారా మేము పారదర్శకత, జవాబుదారీతనం, మరియు పర్యావరణ సమతుల్యతను తయారీ రంగంలో అభివృద్ధిస్తున్నాం" అని అన్నారు. టీసీఎస్ రూపొందించిన ప్లాట్‌ఫామ్ ఆటోమొబైల్ పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా రూపుదిద్దుకొని, ఉద్గారాలు, వనరుల వినియోగం మరియు సరఫరా గొలుసులోని ప్రతి స్థాయిలో పర్యావరణ సస్టైనబిలిటీని నిర్ధారించనుంది. ఈ భాగస్వామ్యం టాటా గ్రూప్ అంతర్గత సమన్వయానికి మరొక ఉదాహరణగా నిలుస్తోంది.

## భారత పరిశ్రమల శుద్ధి ప్రాజెక్టుల వేగవంతమైన ప్రగతి

భారతదేశం పరిశ్రమల శుద్ధి మార్గంలో ప్రపంచంలో మూడవ స్థానంలో ఉంది. 65 వాణిజ్య స్థాయి ప్రాజెక్టులు పైప్‌లైన్ లో ఉన్నాయి. ఇండస్ట్రియల్ ట్రాన్సిషన్ అక్సిలేటర్ (ఐటిఎ) నవంబర్ 4, 2025 న న్యూఢిల్లీ లో భారత ప్రాజెక్ట్ సపోర్ట్ ప్రోగ్రామ్ ప్రారంభిస్తోంది. ఈ కార్యక్రమం ప్రభుత్వ, పరిశ్రమ, ఆర్థిక సంస్థల సహకారంతో దాదాపు సున్నా ఉద్గార పరిశ్రమలను ఫైనల్ ఇన్వెస్ట్‌మెంట్ డెసిషన్ (ఎఫ్ఐడి) దిశగా వేగవంతం చేయడానికి లక్ష్యంగా ఉంది.

ఐటిఎ, సిఒపి28 లో ప్రారంభించబడిన గ్లోబల్ మల్టీ-స్టేక్‌హోల్డర్ ఇనిషియేటివ్, తక్కువ కార్బన్ సాంకేతికతలను పెద్ద స్థాయిలో అమలు చేయడానికి ఫైనాన్స్, పాలసీ, పరిశ్రమ భాగస్వామ్యాలను ప్రోత్సహిస్తుంది.

భారత్, బ్రెజిల్, మెనా ప్రాంతాలను లక్ష్యంగా పెట్టుకొని, ఎఫ్ఐడి కి చేరువతం చేయడం, సృష్టించిన మౌలిక సదుపాయాలను పునరుద్ధరించడం, ఉత్తర-భారత పరిశ్రమలలో సామర్థ్యాన్ని బలోపేతం చేయడం వంటి కార్యక్రమాలను చేపడుతోంది.

నవంబర్ 4న ఐటిఎ మరియు బిసిజి 'ఇండియా ఇన్సైట్స్ బ్రీఫింగ్'ను విడుదల చేస్తాయి. ఇది పరిశ్రమల శుద్ధి ప్రాజెక్టుల ద్వారా పెట్టుబడి ప్రేరేపణ, గ్లోబల్ ప్రతిష్ఠ, శక్తి భద్రతను బలోపేతం చేసే మార్గాలను వివరించనుంది. సవాళ్లను గుర్తించి, పెట్టుబడిని ప్రోత్సహించే దారులను సూచిస్తుంది. ఈ సమాచారం వేర్వేరు పరిశ్రమల నైపుణ్యాలను, పాలసీ, ఆర్థిక, సాంకేతిక అడ్డంకులను అధిగమించడానికి ఉపయోగపడుతుంది.

ఈ కార్యక్రమంలో ఉన్నత స్థాయి ప్రభుత్వ అధికారులు, పరిశ్రమ నాయకులు, ఆర్థికవేత్తలు సమావేశమై, దాదాపు సున్నా ఉద్గార పరిశ్రమలకు ప్లాంట్ దిశగా మార్పే చర్చలను చర్చిస్తారు.

ఐటిఎ మరియు భాగస్వాములు అడ్డంకులను తొలగించి, ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్టుల ద్వారా గ్లోబల్ ప్రమాణాలను నెలకొల్పడానికి ప్రయత్నిస్తారు. ఈ మార్పు కొత్త ఉద్యోగాలు, పెట్టుబడిని ఆకర్షించడం, శక్తి సామర్థ్యాన్ని పెంపొందించడం వంటి లాభాలను ఇస్తుంది.

## మోహన్ బాబు విశ్వవిద్యాలయం స్మార్ట్ హాకథాన్ సమర్థ 2025

మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో సమర్థ 2025 అనే 36 గంటల జాతీయ స్థాయి హాకథాన్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఐఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ మరియు ఎ.ఐ.సి.టి.ఇ. ఐడియా ల్యాబ్ సంయుక్తంగా ఏర్పాటు చేశారు.

"స్మార్ట్ సొల్యూషన్స్ ఫర్ సస్టైనబుల్ ఫ్యూచర్" అనే ప్రధాన అంశంతో, ప్రాచీన భారత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆధునిక ఏఐ తో కలపడం ముఖ్యంగా ప్రోత్సహించబడింది.

హాకథాన్ లో యువతరుస్తులు ఆవిష్కరణల, నమస్య పరిష్కారాలు దేశవ్యాప్తంగా పాల్గొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, ఐఓటీ, ఆటోమేషన్, రోబోటిక్స్, గ్రీన్ టెక్నాలజీ, ప్రివెంటివ్ హెల్త్‌కేర్, సైబర్ సెక్యూరిటీ, బ్లాక్‌చైన్, ఏఆర్/వీఆర్ వంటి వివిధ రంగాలలో స్మార్ట్ పరిష్కారాలను అభివృద్ధి చేశారు.

పురస్కారాలుగా విజేతకు ₹1.5 లక్షలు, ఫస్ట్ రన్నర్-అప్ కు ₹1.25 లక్షలు, సెకండ్ రన్నర్-అప్ కు ₹1 లక్ష, అలాగే ప్రత్యేక విభాగాలలో ఉన్న స్టాండ్ అవుట్ టీమ్‌లకు ₹15,000 వరకు పారితోషికం అందించారు.

ఈ అవకాశంలో మెంటర్‌షిప్ సెషన్స్, నిపుణుల ప్రసంగాలు, నెట్‌వర్కింగ్ వంటి కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి.ప్రో-చాన్సలర్ విష్ణు మంచు చెప్పిన ప్రకారం, హాకథాన్ భారత ప్రాచీన సాంకేతిక విజ్ఞానాన్ని ఆధునిక సాంకేతికతతో కలిపి కొత్త ఆవిష్కరణలకు ప్రేరణనిచ్చింది. 36 గంటల నిరంతర ఇన్నోవేషన్ తో, మైండ్ గేమ్స్, ఇంటరాక్టివ్ కార్యకలాపాలు మరియు మెంటర్‌షిప్ ద్వారా భాగస్వాములు వారి ఆలోచనలను వాస్తవ పరిష్కారాలుగా మార్చగలిగారు.

## పెటోనిక్ ఏఐ సాల్వ్ఎఐతో వినూత్న నిర్ణయాలను వేగవంతం



హైదరాబాద్‌లోని పెటోనిక్ ఏఐ తన కొత్త ఏఐ ఆధారిత ఇన్నోవేషన్ మేనేజ్‌మెంట్ ప్లాట్‌ఫామ్ సోల్వ్ ను టెక్ డిస్ట్రప్ట్ 2025 లో విడుదల చేసింది. సోల్వ్ ఐడియా నుండి అమలు వరకు ఇన్నోవేషన్ లైఫ్‌సైకిల్‌ను ఆటోమేటిక్‌గా నిర్వహిస్తూ, 200% వేగవంతమైన సైకిల్ మరియు 90% ఖర్చు తగ్గింపును అందిస్తుంది. 99.5% ఖచ్చితత్వంతో ఏఐ-ఆధారిత ఎవల్యూయేషన్, 300% కంటే ఎక్కువ కొత్త ఆలోచనలను ఉత్పత్తి చేస్తుంది.

ప్రపంచ ఇన్నోవేషన్ మార్కెట్ దాదాపు అమెరికా %%970 బిలియన్, 2026 నాటికి %1%1.3 ట్రిలియన్ చేరనుందని అంచనా. అయినప్పటికీ, చాలా సంస్థలు పూర్వగ్రాహాల ఆధారిత, మానవ-ఆధారిత పరిష్కారాలపై ఆధారపడతాయి. సోల్వ్ పూర్వగ్రహాలను తొలగిస్తూ, ప్రిడిక్టివ్ మోడలింగ్, రియల్-టైం ఇంటెలిజెన్స్, ఇంపాక్ట్ ఫోర్కాస్టింగ్ ద్వారా 80% పైగా ప్రాజెక్ట్ విజయాన్ని అందిస్తుంది.

సోల్వ్ విస్తృత స్థాయిలో ఇన్నోవేషన్‌కి అవకాశం కల్పిస్తూ, సిబ్బందిలోని ప్రతి ఒక్కరిని ఇన్నోవేషన్‌లో భాగస్వామ్యం చేస్తుంది. ఏఐ-సహాయక ఐడియా-జనరేషన్ ఇంజిన్ ప్రతి ఆలోచనను ఫిల్టర్ చేసి, ర్యాంక్ చేసి, వ్యాపార విలువను నిర్ధారిస్తుంది. దీని ద్వారా సంస్థలు సుస్థిర, స్వయం-పోషిత ఇన్నోవేషన్-ఆధారిత వ్యవస్థలుగా మారతాయి.

పెటోనిక్ ఏఐ యూఎస్, యూకె, ఇండియా, దక్షిణ పూర్వ ఆసియాలో విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఫైనాన్స్, మాన్యుఫ్యాక్చరింగ్, హెల్త్‌కేర్, టెక్నాలజీ వంటి రంగాల్లో ఏఐ ఆధారిత ఇన్నోవేషన్ ప్లాట్‌ఫామ్‌లను అందిస్తూ, డేటా ఆధారిత, అంచనా-ఆధారిత వినూత్నతను ప్రజాస్వామ్యం అందించడమే లక్ష్యం ఉంది.

## బ్యాంక్ ఆఫ్ బరోడా ఆర్థిక ఫలితాల నివేదిక

బ్యాంక్ ఆఫ్ బరోడా ఈ ఆర్థిక త్రైమాసికంలో మరియు ఆరు నెలల వ్యవధిలో స్థిరమైన లాభాలను నమోదు చేసింది. క్యూ2ఎఫ్ వై26లో నికర లాభం 4,809 కోట్ల రూపాయలుగా ఉండగా, హెచ్ 1 ఎఫ్ వై 26లో 9,351 కోట్ల రూపాయలుగా ఉంది. ఆపరేటింగ్ లాభం, నికర వడ్డీ ఆదాయం మరియు ఇతర ఆదాయాలలో మెరుగుదల కనిపించింది, ఇది వ్యాపార వృద్ధికి సంకేతం. గ్రాస్ ఎన్‌పిఎ 2.16%కి తగ్గింది మరియు నెట్ ఎన్‌పిఎ 0.57%కి పడింది. ప్రొవిజన్ కవరేజ్ రేషియో 93.21%గా ఉంది, బ్యాంక్ స్థిరమైన ఆస్తి నాణ్యతను కలిగి ఉంది.

క్యాపిటల్ అడిక్వసీ రేషియో 16.54%గా, టియర్-1 14.15% (సి.ఇ.టి-1 13.36%, ఎటి.1 0.79%) మరియు టియర్-2 2.39%గా ఉంది. లిక్విడిటీ కవరేజ్ రేషియో 121%కి చేరింది. ఇది బ్యాంక్ ఆర్థిక స్థిరత్వాన్ని సూచిస్తుంది.దేశీయ ఋణాలు 10,46,506 కోట్ల రూపాయలుగా, గ్లోబల్ పుస్తకంతో 12,78,847 కోట్లు రూపాయలుకు పెరిగాయి. రిటైల్, అగ్రి మరియు ఎంఎస్ఎంఇ కట్టుబాట్లలో 17%ల వృద్ధి కనిపించింది. కాసా డిపాజిట్లు 6.6% పెరిగాయి, దేశీయ డిపాజిట్లు 9.7% పెరిగాయి.నికర వడ్డీ మార్జిన్ గ్లోబల్‌లో 2.96%, దేశీయంగా 3.10%కి చేరింది. ఆర్ఓఏ 1.07%, ఆర్ఓఈ 15.37% వద్ద ఉంది. ఆపరేటింగ్ ఖర్చుల క్రమానుసారం నియంత్రించబడ్డాయి, బ్యాంక్ లాభకరతను పెంచింది. ఇన్ఫోస్ ఋణాల్ని 0.91%కి తగ్గి, క్రెడిట్ ఖర్చులు 0.29% వద్ద నిలిచాయి.

## సీఐఐ 'ఎరైజ్' జాతీయ నైపుణ్య మిషన్ ప్రారంభం



సీఐఐ, కోకా-కోలా ఇండియా మరియు జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ సంయుక్తంగా 'ఎరైజ్ మిషన్'ను ప్రారంభించింది. ఈ కార్యక్రమం ప్రధానంగా దేశంలోని 25 లక్షల చిన్న వ్యాపారులను రిటైల్ ట్రేడర్లను నైపుణ్యవంతులుగా, స్వావలంబులుగా తీర్చి దిద్దే లక్ష్యంతో ఉంది. ఈ మిషన్ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ యొక్క "స్కిల్డ్ ఇండియా"-"ఆత్మనిర్భర్ భారత్" కల్పనకు అనుగుణంగా ఉంది.ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా మరియు చాందినీ చౌక్ ఎంపీ, సీఐఐటీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ఖండేల్వాల్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశవ్యాప్తంగా సీనియర్ ప్రభుత్వ అధికారులు, వ్యాపార ప్రతినిధులు, కోకా-కోలా ఇండియా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ మిషన్ క్రియాశీలంగా ట్రేడర్లకు డిజిటల్ పరిజ్ఞానం, వ్యాపార నిర్వహణ, వినియోగదారుల ప్రవర్తన విశ్లేషణ, మార్కెట్ అనుకూలతలో శిక్షణను అందిస్తుంది. కోకా-కోలా 'కోక్ బడీ' పద్ధతిని వినియోగించి, కిరాణా వ్యాపారులు డిమాండ్ అంచనా, ఇన్వెంటరీ నిర్వహణ మరియు వ్యక్తిగతీకృత వినియోగదారుల అనుభవాన్ని పొందగలుగుతారు.

ఈ మిషన్ ద్వారా ట్రేడర్లు ఆధునిక వ్యాపార పద్ధతులు, డిజిటల్ సాధనాలు మరియు ఆర్థికసహాయ్యాన్ని పొందుతారు. స్థానిక వ్యాపారాలు సామర్థ్యం పెరగడం ద్వారా సమగ్ర ఆర్థిక అభివృద్ధి, స్వదేశీ ఉద్యమానికి తోడ్పాటు, దేశీయ వాణిజ్య వ్యవస్థలో బలమైన పాత్ర ఏర్పడుతుంది.

ఎరైజ్ మిషన్ దేశవ్యాప్తంగా ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్ నుండి ప్రారంభమై, ఇతర రాష్ట్రాల్లో విస్తరించబడుతుంది. ప్రతి ట్రేడర్ నైపుణ్యాలను పెంచి, స్వావలంబనగా మారడం ద్వారా మిషన్ ప్రధాన లక్ష్యం. ఇది ఆత్మనిర్భర భారత్, నైపుణ్యాభివృద్ధి కృషి తో అనుసంధానమై ఉంది.

## మారుతి సుజుకి ఆర్థిక ఫలితాలు క్యూ2 హెచ్1

క్యూ2 ఆర్థిక సంవత్సరం 2025-26లో, మారుతి సుజుకి ఇండియా లిమిటెడ్ డొమెస్టిక్ విక్రయాలు 5.1% తగ్గి 4,40,387 యూనిట్లకు చేరాయి. ప్రధాన కారణం 22 సెప్టెంబర్ నుండి జీఎస్టీ తగ్గింపు వల్ల వినియోగదారులు కొనుగోళ్లు వాయిదా వేయడం. అయితే ఎగుమతులు 42.2% పెరిగి 1,10,487 యూనిట్లకు చేరి అన్ని సమయాలలో గరిష్ట స్థాయికి చేరాయి. మొత్తం అమ్మకాలు 1.7% పెరిగి 5,50,874 యూనిట్లకు చేరాయి. ఈ క్వార్టర్‌లో నికర అమ్మకాలు 4,01,359 మిలియన్ రూపాయలుగా, నికర లాభం 32,931 మిలియన్ రూపాయలుగా, గత సంవత్సరం కంటే 7.3% వృద్ధి చెందాయి.హెచ్1 ఆర్థిక సంవత్సరం 2025-26లో, మొత్తం అమ్మకాలు 10,78,735 యూనిట్లకు చేరగా, డొమెస్టిక్ అమ్మకాలు 8,71,276 యూనిట్లు, ఎగుమతులు 2,07,459 యూనిట్లుగా, అన్ని సమయాల్లో గరిష్టంగా నమోదయ్యాయి. మొత్తం అమ్మకాలు వృద్ధి 1.4% కాగా, ప్రధానంగా ఎగుమతులలో 39.9% వృద్ధి కారణం. హెచ్1 నికర అమ్మకాలు 7,67,606 మిలియన్ రూపాయలకు, నికర లాభం 70,048 మిలియన్ రూపాయలకు చేరి, గత సంవత్సరం కంటే సానుకూలంగా ఉన్నది.

## ఎచ్‌సీఎల్‌టెక్, టాలెన్ ఏఐ ఆధారిత లెర్నింగ్ ఫ్రేమ్‌వర్క్ ప్రారంభం



ప్రపంచ ప్రముఖ టెక్నాలజీ సంస్థ ఎచ్‌సీఎల్‌టెక్ మరియు టాలెంట్స్ ఆఫ్ ఎండియర్‌మెంట్ (టాలెన్) సంయుక్తంగా కృత్రిమ మేధస్సు ఆధారిత లెర్నింగ్ అండ్ డెవలప్మెంట్ ఫ్రేమ్‌వర్క్‌ను ప్రకటించాయి. ఈ భాగస్వామ్యం లక్ష్యం భవిష్యత్‌లో ఏఐ ఆధారిత ప్రపంచంలో వృత్తి నిపుణులు, సంస్థల రెండింటినీ నైపుణ్యంగా సిద్ధం చేయడం. ఎచ్‌సీఎల్‌టెక్ యొక్క కెరీర్ షేపర్ ప్లాట్‌ఫామ్‌ను టాలెన్ యొక్క విద్యా, నియామక రంగాల్లోని సృజనాత్మక విధానంతో కలిపి, ఉద్యోగులకు భవిష్యత్ అవసరాలకు సరిపోయే శిక్షణను అందించనుంది. ఈ ప్రాజెక్టులో నియామక పరిష్కారాలు, కెరీర్ ఆప్టిమల్ అంచనాలు, పాత్ర ఆధారిత నైపుణ్యాభివృద్ధి, నాన్‌టెక్ ఉద్యోగుల కోసం టెక్ ప్రోగ్రామ్‌లు, నిర్వహణాధికారుల కోసం మాస్టర్‌క్లాస్‌లు, ఏఐ ఆధారిత లెర్నింగ్ ప్రోడక్టులు మరియు విద్యార్థుల కోసం ఫినిషింగ్ స్కూల్స్ ఉంటాయి. ఈ ప్రణాళిక 2026 ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికం నుండి అమల్లోకి రానుంది.ఎచ్‌సీఎల్‌టెక్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ మరియు గ్లోబల్ హెడ్ శ్రీమతి శివకంకర్ మాట్లాడుతూ, "టెక్నాలజీ నిజమైన మార్పు తెచ్చేది అది మానవ విలువలతో సమన్వయమైనప్పుడు మాత్రమే. ఏఐ అభివృద్ధి వేగం, విస్తృతి తీసుకురాగలదే గానీ దిశను నిర్దేశించేది మన మానవతా దృష్టి" అని అన్నారు. టాలెన్ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ దార్లో అలెక్ బైకాల్ మాట్లాడుతూ, "భవిష్యత్ పనిస్థలాలు కేవలం డిజిటల్ ఫ్లూయెన్సీతో కాదు, మానవ విలువలతో కూడిన సంస్కృతితో నిలవాలి. ఈ భాగస్వామ్యం సామర్థ్యాన్ని, నైతికతను, నాయకత్వాన్ని సమతుల్యం చేసే నేర్చుకునే వాతావరణాన్ని సృష్టించడమే లక్ష్యంగా పెట్టుకుంది" అని తెలిపారు.

## టర్కిష్ ఎయిర్‌లైన్స్-చైనా బ్యాంక్ ఆర్థిక ఒప్పందం



ఇస్తాంబుల్, అక్టోబర్ 2025 - ప్రపంచంలో అత్యధిక దేశాలకు విమాన సర్వీసులు నిర్వహించే టర్కిష్ ఎయిర్‌లైన్స్, బ్యాంక్ ఆఫ్ చైనాతో 2.9 బిలియన్ యువాన్ (సుమారు 412 మిలియన్ అమెరికన్ డాలర్లు) విలువైన ఐదు సంవత్సరాల ఆర్థిక ఒప్పందాన్ని విజయవంతంగా పూర్తి చేసింది. ఈ నిధులు సంస్థ యొక్క కీలక అభివృద్ధి ప్రాజెక్టులకు - ముఖ్యంగా విమానాల విస్తరణ, వ్యాపార వృద్ధి, ఇస్తాంబుల్ విమానాశ్రయంలో కొత్త సదుపాయాలు మరియు మౌలిక వసతుల నిర్మాణం వంటి కార్యక్రమాలకు - ఉపయోగించబడతాయి. ఈ ఒప్పందం టర్కిష్ ఎయిర్‌లైన్స్ తన నిధుల వనరులను విభిన్నంగా మార్చే దిశలో కీలకమైన అడుగు కాగా, టర్కీ మరియు చైనా దేశాల మధ్య ఆర్థిక సహకారాన్ని మరింత బలపరుస్తుంది.టర్కిష్ ఎయిర్‌లైన్స్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ మరియు డైరెక్టర్ల బోర్డు సభ్యుడు మురాత్ షెకర్ మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యం సంస్థ యొక్క దీర్ఘకాల వృద్ధి దిశలో ప్రధాన ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. బ్యాంక్ ఆఫ్ చైనా వంటి అంతర్జాతీయ సంస్థలతో ఉన్న నమ్మకం, భాగస్వామ్యం ద్వారా సంస్థ తన ఆర్థిక స్థితిని బలపరుచుకోవడంతో పాటు, రెండు దేశాల మధ్య ఆర్థిక మరియు సాంస్కృతిక బంధాలను కూడా మరింతగా పెంచుతున్నదని ఆయన అన్నారు. ఈ ఆర్థిక ఒప్పందం టర్కిష్ ఎయిర్‌లైన్స్ సస్టైనబిలిటీ లక్ష్యాలు, ఆర్థిక వైవిధ్యానికి కట్టుబాటు, మరియు 2033 నాటి సంస్థ శతాబ్దోత్సవ లక్ష్యాల సాధనకు దోహదం చేస్తూ అంతర్జాతీయ విమానయాన రంగంలో తమ నాయకత్వాన్ని మరింత పటిష్టం చేస్తున్నదని పేర్కొన్నారు.

## బచుపల్లిలో కాఫ్ కొత్త ప్రత్యేక బ్రాండ్ స్టోర్



హైదరాబాద్, అక్టోబర్ 2025 - కాఫ్ ఇండియా, ఉన్నత స్థాయి మాడ్యులర్ కిచెన్ పరిష్కారాల్లో ముందున్న బ్రాండ్, బచుపల్లి లో కొత్త ప్రత్యేక బ్రాండ్ స్టోర్ ప్రారంభం చేసింది. ఈ స్టోర్ ద్వారా కస్టమర్లకు సంపూర్ణ కిచెన్ పరిష్కార అనుభవాన్ని ఒకే చోట అందించడం లక్ష్యం ఉంది. నూతన స్టోర్‌లో కాఫ్ యొక్క నిర్మాణాత్మక కిచెన్ యంత్రాలు, హాబ్స్, యూక్స్ట్రెసర్స్, సింక్‌లు ప్రదర్శించబడతాయి, కస్టమర్లు ఆధునిక, సమర్థవంతమైన, స్టైలిష్ కిచెన్‌లను అన్వేషించవచ్చు.సి.ఓ. నవీన్ కుమార్ ప్రకారం, స్టోర్ కొత్త డిజైన్, అధునాతన సాంకేతికత మరియు నిత్యావసర సౌకర్యాన్ని కలిపి కస్టమర్లకు ఉత్తమ అనుభవాన్ని అందిస్తుంది. బచుపల్లి స్టోర్ ప్రారంభంతో కాఫ్ తన భారతదేశ వ్యాప్తి విస్తరించడం కొనసాగిస్తూ, కస్టమర్ల నేరుగా ప్రపంచ స్థాయి కిచెన్ ఆవిష్కరణ అనుభవించే అవకాశాన్ని పొందుతారు. కస్టమర్లు ఇప్పుడు ఇన్నోవేషన్, ఎలిగెన్స్ మరియు పనితీరు కలిపిన కిచెన్లను ఒకే చోట అన్వేషించవచ్చు.

## హైదరాబాదులో జి గైటర్ రోబోటిక్ పునరావాసం ప్రారంభం



హైదరాబాద్, అక్టోబర్ 2025 -హెచ్‌సిఏహెచ్ రీహాబిలిటేషన్ సెంటర్ లో జి గైటర్, ఆధునిక రోబోటిక్ గైట్ ట్రైనర్, మొదటి సారిగా ప్రారంభించబడింది. ప్రపంచ స్ట్రోక్ దినోత్సవం సందర్భంగా జరిగిన ఈ ప్రారంభం, స్ట్రోక్ మరియు న్యూరోరిహాబిలిటేషన్ కోసం రోబోటిక్స్ మరియు ఎవిడె సమర్థవంతంగా వినియోగించే భారతీలో పెరుగుతున్న దృష్టిని సూచిస్తుంది. భారతలో ప్రతి సంవత్సరం సుమారు 18 లక్షల కొత్త స్ట్రోక్ కేసులు నమోదవుతాయి, అలాగే న్యూరోలాజికల్ మరియు ఆర్థోపెడిక్ కారణాలతో గైట్ సమస్యలు పెరుగుతున్నాయి, కాబట్టి నమ్మక మరియు సంఖ్యాతక పునరావాస పరిష్కారాల అవసరం ఉంది.జి.ఐఇరోబోటిక్స్ మరియు హెచ్‌సిఏహెచ్ కలిసి భారతదేశంలో రోబోటిక్ పునరావాసాన్ని మరింత విస్తరించడానికి పనిచేస్తున్నారు. జి గైటర్ ద్వారా క్రమపద్ధతిగా, నియంత్రిత మరియు కొలిచిన మోషన్ ట్రైనింగ్ అందించబడుతుంది, ఫిజికల్ మెడిసిన్ మరియు మొబిలిటీ రీస్టోరేషన్‌లో రోగి ఫలితాలను గణనీయంగా మెరుగుపరుస్తుంది. హైదరాబాద్ లో మొదటి సారి ప్రారంభం అయిన జి గైటర్, దేశంలోని ఆధునిక పునరావాస కేంద్రాల్లోకి రోబోటిక్ మరియు ఎఐ ఆధారిత పునరావాసాన్ని సమీకరించడానికి దోహదపడుతుంది.

## మహీంద్రా లైఫ్‌స్పేస్ మరియు టాటా ప్రాజెక్ట్స్ భాగస్వామ్యం



ముంబై, అక్టోబర్ 31, 2025 - మహీంద్రా లైఫ్‌స్పేస్ డెవలపర్స్ లిమిటెడ్ మరియు టాటా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ మధ్యలో అవగాహన ఒప్పందం పై సంతకం చేశారు. ఈ భాగస్వామ్యం, ముంబైలో కొండివాలి ప్రాజెక్ట్ "మహీంద్రా విస్టా" లో నిర్మాణ సామర్థ్యం మరియు సేఫ్టిలను మెరుగుపరచడానికి లక్ష్యంగా ఉంది. ఈ అవగాహన ఒప్పందం కింద, టాటా ప్రాజెక్ట్స్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూషన్‌లో స్ట్రాటెజిక్ కంస్ట్రక్షన్ భాగస్వామిగా పనిచేస్తుంది. ఈ భాగస్వామ్యం ముంబైలోని నిర్మాణ సాంకేతికతలు, సస్టైనబుల్ మెటీరియల్ వాడకం మరియు డిజిటల్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ పద్ధతులను వినియోగించి సమయపాలన, స్థిరమైన నాణ్యత మరియు కార్బన్ ఫుట్‌ప్రింట్ తగ్గింపును లక్ష్యంగా పెట్టుకుంది. మహీంద్రా లైఫ్‌స్పేస్ యొక్క ఆపరేషన్ ఎక్సలెన్స్ కాంట్రాక్టులకు సరిపడే విధంగా, టాటా ప్రాజెక్ట్స్ నైపుణ్యం ఆధునిక, భవిష్యత్ సన్నద్ధమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణంలో ఉపయోగపడుతుంది.టాటా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ %c% సి.ఇ. వినాయక్ పాయ్ మాట్లాడుతూ, "ఆధునికమైన నిర్మాణ సాంకేతికతలు మరియు సమర్థవంతమైన ఇంజినీరింగ్ ప్రక్రియలను ఉపయోగించి భాద్యతాయుతంగా నిర్మించడానికి మా ఉమ్మడి నిబద్ధతను ఈ సహకారం నొక్కి చెబుతుంది. టాటా ప్రాజెక్ట్స్‌లో, భవిష్యత్తుకు సిద్ధంగా ఉండటమే కాకుండా పర్యావరణ స్పృహతో కూడిన మౌలిక సదుపాయాలను సృష్టించడంలో మేము విశ్వసిస్తున్నాము. నాణ్యత, భద్రత మరియు స్థిరత్వంలో కొత్త ప్రమాణాలను నిర్దేశించే ప్రాజెక్టులను అందించడానికి స్థిరమైన మరియు కస్టమర్-కేంద్రీకృత రియల్ ఎస్టేట్‌లో అగ్రగామి అయిన మహీంద్రా లైఫ్‌స్పేస్‌తో భాగస్వామ్యం చేసుకోవడానికి మేము సంతోషిస్తున్నాము."



"ఎప్పుడూ తప్పు చేయని వ్యక్తి ఎప్పుడూ కొత్తగా ఏమీ ప్రయత్నించడు."
- రవీంద్రనాథ్ ఠాగూర్



"జ్ఞానమే శక్తి. పాత్ర అంతకంటే ఎక్కువ."
- డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్



"నిశ్శబ్దం జ్ఞానాన్ని పోషించే నిద్ర."
- చాణక్య

# మన స్పందనే ముందు

● అంతర్జాతీయ సంక్షోభాలపై స్పందించేది భారత్ అన్న ప్రధాని ● మావోయిస్టు ఉగ్రవాదాన్ని, నక్సలిజాన్ని తుడిచిపెట్టే దిశగా భారత్ ● రాష్ట్రాల అభివృద్ధితోనే దేశం పురోగమిస్తుందనేదే మా ప్రభుత్వ విధానం ● నవ రాయ్‌పూర్‌లో చేసిన బ్రహ్మ కుమారీల భవనాన్ని ప్రారంభించిన ప్రధాని ● గురువులైన జానకీ దీదీ, రాజయోగిని దాది హృదయ మోహిని నా జీవితంలో ప్రత్యేక వ్యక్తులు ప్రధాని నరేంద్ర మోడీ




రాయ్పూర్ : అంతర్జాతీయ సంక్షోభాల సమయంలో భారత్ అందరికంటే ముందే స్పందిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. విపత్కర సమయాల్లో సాయం చేసేందుకు భారత్ ఎప్పుడూ ముందు ఉంటుందని చెప్పారు. శనివారం ఛత్తీస్గఢ్ రాజధాని నవ రాయ్పుర్లో ఏర్పాటు చేసిన బ్రహ్మ కుమారీలకు సంబంధించిన భవనాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. రాష్ట్రాల అభివృద్ధితోనే దేశం పురోగమిస్తుందనేదే తమ ప్రభుత్వ విధానమని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యంలో బ్రహ్మ కుమారీలు కీలక పాత్ర పోషించాలని కోరారు. బ్రహ్మకుమారీ గురువులైన జానకీ దీదీ, రాజయోగిని దాది హృదయ మోహిని ఇద్దరు తన జీవితంలో ప్రత్యేకమైన వ్యక్తులని చెప్పారు."బ్రహ్మకుమారీలతో నాకు ఎన్నో ఏళ్లుగా మంచి అనుబంధం ఉంది. నేను ఇక్కడ అతిథిని కాదు. మీలో ఒకడిని. మీరు చేస్తున్న ప్రయత్నాలను చాలా సార్లు గమనించాను. మీరు తక్కువ మాట్లాడుతూ ఎక్కువ సేవ చేస్తారు. మనం ప్రతి జీవిలో శివుడిని చూస్తుంటాం. మీరు ప్రసంగం ప్రారంభించే ముందు ఓం శాంతి అని అంటారు. మన సంప్రదాయంలో, ప్రతి మతపరమైన ఆచారంలో కూడా ప్రపంచ శాంతి, అభివృద్ధిని కాంక్షిస్తామన్నారు ప్రధానమంత్రినరేంద్ర మోదీ,

**నక్సలిజాన్ని తుడిచిపెట్టే దిశగా భారత్**

మరోవైపు మావోయిస్టు ఉగ్రవాదాన్ని, నక్సలిజాన్ని తుడిచిపెట్టే దిశగా భారత్ కదులుతోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దేశ వారసత్వం, అభివృద్ధిని కలిపి తీసుకొని ముందుకు సాగుతోందని చెప్పారు. ప్రభుత్వ ప్రతి విధానం, నిర్ణయంలో ఈ భావన స్పష్టంగా కనిపిస్తుందని తెలిపారు. ఛత్తీస్గఢ్లోని నవ రాయ్పుర్లో 324 కోట్లతో నిర్మించిన నూతన అసెంబ్లీ భవనాన్ని ప్రధాని ప్రారంభించారు. అసెంబ్లీ కాంప్లెక్స్ ఆవరణలో మాజీ ప్రధాని దివంగత అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహాన్ని కూడా ఆవిష్కరించారు. బాబాసాహెబ్ అంబేద్కర్ నాయకత్వంలో దేశ రాజ్యాంగాన్ని రూపొందించడంలో ఛత్తీస్గఢ్కు చెందిన అనేక మంది నాయకులు ముఖ్యమైన పాత్ర పోషించారని ప్రధాని గుర్తు చేశారు. ఒకప్పుడు నక్సల్స్ ప్రభావం ఉన్న ప్రాంతాల్లో ఇప్పుడు అభివృద్ధి వేగంగా జరుగుతోందని తెలిపారు."గత 25 ఏళ్లలో ఛత్తీస్గఢ్ చూసిన పరివర్తన అద్భుతం, స్ఫూర్తిదాయకం. ఒకప్పుడు, ఛత్తీస్గఢ్ నక్సలిజం, వెనుకబాటుతనానికి ప్రసిద్ధి చెందింది. నేడు అదే రాష్ట్రం శ్రేయస్సు, భద్రత, స్థిరత్వానికి చిహ్నంగా మారుతోంది. నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో ఈ రోజు అభివృద్ధి జరుగుతోంది. ఈ పరివర్తన వెనుక ఛత్తీస్గఢ్ ప్రజల కృషి, బీజేపీ ప్రభుత్వాల దార్శనిక నాయకత్వం ఉంది." అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అన్నారు.

**రూ.14,260 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులను శంకుస్థాపన**

ఛత్తీస్గఢ్ 25వ ఆవిర్భావ దినోత్సవం నేపథ్యంలో రాజధాని రాయ్పుర్లో పర్యటించిన ప్రధాని మోదీ, రూ.14,260 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులను శంకుస్థాపన,




ప్రారంభోత్సవాలు చేశారు. ఆ తర్వాత హృదయ సంబంధిత వ్యాధులకు చికిత్స తీసుకున్న 2,500 మంది చిన్నారులతో ప్రధాని మోదీ మాట్లాడారు. గిఫ్ట్ ఆఫ్ లైఫ్ కార్యక్రమం కింద శ్రీ సత్య సాయి సంజీవని ఆస్పత్రి చిన్నారులకు విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహించింది.

## కాశీబుగ్గ ఆలయం ప్రభుత్వానికి చెందినది కాదు

**దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**



శ్రీకాకుళంః శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ వెంకటేశ్వర ఆలయంలో జరిగిన తొక్కిసలాట దుర్ఘటనపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పందించారు. ఈ ఘటన పూర్తిగా ఆలయ నిర్వాహకుల వైఫల్యం వల్లే జరిగిందని ఆయన స్పష్టం చేశారు. సదరు ఆలయం ప్రభుత్వ దేవాదాయ శాఖ పరిధిలోనిది కాదని, అది ఒక ప్రైవేట్ దేవాలయమని కీలక విషయాలు వెల్లడించారు.మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ, "కాశీబుగ్గలోని వెంకటేశ్వర ఆలయాన్ని హరిముకుంద్పండా అనే వ్యక్తి తన సొంత నిధులతో, తనకు చెందిన 12 ఎకరాల స్థలంలో నిర్మించారు. ఈ ఆలయం ప్రభుత్వ నిర్వహణలో కానీ, దేవాదాయ శాఖ ఆధీనంలో కానీ లేదు. ఇది పూర్తిగా ఒక ప్రైవేట్ వ్యవహారం" అని వివరించారు.ఆలయ సామర్థ్యానికి మించి భక్తులు రావడం వల్లే ఈ దుర్ఘటన చోటుచేసుకుందని ఆయన తెలిపారు. "ఆలయ సామర్థ్యం కేవలం 2,000 నుంచి 3,000 మంది మాత్రమే. కానీ, శనివారం ఏకాదశి కావడంతో ఒక్కసారిగా దాదాపు 25,000 మంది భక్తులు తరలివచ్చారు. ఇంత పెద్ద సంఖ్యలో భక్తులు వస్తున్నప్పుడు నిర్వాహకులు అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేయడంలో విఫలమయ్యారు. కనీసం ప్రభుత్వానికి లేదా పోలీసులకు కూడా సమాచారం ఇవ్వలేదు. ఈ నిర్లక్ష్యమే తొక్కిసలాటకు దారితీసింది" అని మంత్రి పేర్కొన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. మంత్రులు, అధికారులు ఘటనా స్థలంలో సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారని, క్షతగాత్రులను సమీప ఆసుపత్రులకు తరలించి మెరుగైన వైద్యం అందిస్తున్నామని ఆయన వివరించారు.

# దేశాన్ని బలహీనపరుస్తున్న ఎన్‌డిఏ

● ఈ ప్రభుత్వం విభజన రాజకీయాలు చేస్తోంది ● బీహార్‌లోని బెగుసరాయ్‌లో ఎన్నికల ప్రచారంలో ప్రియాంక గాంధీ

పట్నా : ఎన్డీఏ ప్రభుత్వం విభజన రాజకీయాలకు పాల్పడుతోందని, నిజమైన సమస్యల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు నకిలీ జాతీయ వాదాన్ని ప్రచారం చేస్తోందని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకాగాంధీ మండిపడ్డారు. బిహార్లోని బెగుసరాయ్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ప్రియాంకా, రాష్ట్రంలో నిరుద్యోగం, వలస సమస్యలను ఎన్డీఏ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు.ప్రజలను బీజేపీ ప్రభుత్వం బలహీనపరచింది. వారు ఇరవై ఏళ్లుగా అధికారంలో ఉన్న ఈ ప్రభుత్వం బలహీనంగా మారింది. వారు మీ ఓటును ప్రమాదంలో పడేశారు. వారు విభజన రాజకీయాలను అనుసరిస్తున్నారు. తద్వారా మతాల మధ్య, కులాల మధ్య శత్రుత్వం ఏర్పడుతుంది. మిమ్మల్ని దృష్టి మరల్చడానికి, వారు ఏదో ఒక అంశాన్ని లేవనెత్తుతున్నారు. ఓటు హక్కు భారత రాజ్యాంగం ఇచ్చిన వరం. ఎన్డీఏ ప్రభుత్వం ఆ హక్కును, ఈసీతో కలిసి బలహీనపరిచిందని అన్నారు. రాష్ట్రంలో 65 లక్షల ఓట్లను తొలగించారు. మీ హక్కులు తగ్గిస్తున్నారు. మీరు పొందుతున్న అన్ని ప్రభుత్వ పథకాలు, ప్రయోజనాలను బలహీనపరుస్తున్నారు. దేశంలో ఐఐటీలు, ఐఐఎంలు, పరిశ్రమలను నెలకల్పింది కాంగ్రెసే. ఎన్డీఏ హయాంలో దేశంలో ప్రైవేటీకరణ తీవ్రమైంది" అని ప్రియాంక అన్నారు.'డబుల్ ఇంజిన్ ప్రభుత్వం నడుస్తోందని మోదీ చెబుతున్నారు. డబుల్ ఇంజిన్ ఏం లేదు. సింగిల్ ఇంజిన్ మాత్రమే ఉంది. అది ఢిల్లీ నుంచి నడుస్తుంది. మీ మాట వినడానికి ఎవరు లేరు. మీ సీఎం మాట వినడానికి కూడా ఎవరు లేరు. నీతీశ్ కుమార్కు ఎలాంటి ఆధారం లేదు. అంతా కేంద్రం నుంచే నడిచే పరిస్థితి బిహార్లో నెలకొంది. విదేశాల్లోని పెద్దపెద్ద వ్యాపారులకు భూమిని కేటాయిస్తున్నారు. మీకేం అందుతోంది. ఇప్పుడు అవకాశం వచ్చింది. మేలుకోకపోతే మీ భవిష్యత్ మీ చేతిలో ఉండదు. ఏదీ మారదు' అని ప్రియాంక గాంధీ అన్నారు.

**'నిరుదోగ్య సమస్యను పరిష్కరించడంలో బీజేపీ ఫెయిల్'**

బిహార్లో నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో ఎన్డీఏ ప్రభుత్వం విఫలమైందని ప్రియాంక గాంధీ ఆరోపించారు. దాని ఫలితంగా ప్రజలు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్తున్నారని విమర్శించారు. 'ప్రధానమంత్రి, సీఎంలు, హోంమంత్రి, బీజేపీ అగ్రనేతలు అందరూ బిహార్ వచ్చినప్పుడల్లా గతం లేదా భవిష్యత్తు గురించే మాట్లాడుతున్నారు. ఎప్పుడూ నెహ్రూ, ఇందిరా గాంధీ అది చెడగొట్టార, ఇది నాశనం చేశారు అనే మాట్లాడతారు. కానీ మీరు ఇప్పుడు ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడుగుతున్నారా? నిరుద్యోగం, వలసల గురించి ప్రస్తావించారు ద్రవ్యోల్బణంలో మీరు ఎలా జీవిస్తున్నారో తెలుసుకుంటున్నారా? బిహార్లో ఉద్యోగాలు లేవు. ఉపాధి



లేదు. దేశవ్యాప్తంగా ప్రజలు వలస వెళ్లాల్సి వస్తోంది. కేరళ నుంచి కశ్మీర్ వరకు ప్రజలు బిహార్ను వదిలి వెళ్తున్నట్లు న్నే చూశా. కశ్మీర్లో రోడ్డు నిర్మిస్తున్న కార్మికుడిని ఎక్కడి నుంచి వచ్చావ్ అని ప్రశ్నించగా బిహర్ అని సమాధానిమిచ్చాడు' అని ప్రియాంక గాంధీ తెలిపారు.

అంతకుముందు పట్నా విమానాశ్రయంలో ఆమె మీడియాతో ప్రియాంక గాంధీ మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమి విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. బీజేపీ కోటి ఉద్యోగాల హామీపై స్పందిస్తూ ఇన్నేళ్ల పాలనలో ఏం చేసిందని ప్రశ్నించారు.

## దుర్భర పేదరికాన్ని నిర్మూలించిన తొలి రాష్ట్రంగా కేరళ

**కేరళ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర అసెంబ్లీలో సిఎం వెల్లడి**



తిరువనంతపురం : విద్య, అక్షరాస్యతలో దూసుకెళ్తున్న కేరళ మరో అద్భుతం సృష్టించింది. దేశంలోనే అతిదారిద్ర్యాన్ని నిర్మూలించిన తొలి రాష్ట్రంగా నిలిచింది. ఈ మేరకు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రకటించారు. కేరళ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర అసెంబ్లీలో జరిగిన ప్రత్యేక సెషన్లో విజయన్ ఈ విషయాన్ని వెల్లడించారు.

**'ప్రభుత్వం ఏర్పడ్డాక తొలి నిర్ణయం పేదరిక నిర్మూలనపైనే'**

2021లో ఎల్డీఎఫ్ సర్కార్ అధికారంలోకి వచ్చి, కొత్త మంత్రివర్గం ప్రమాణస్వీకారం చేసిన తర్వాత జరిగిన తొలి కేబినెట్ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాల్లో పేదరిక నిర్మూలన కూడా ఒకటని ముఖ్యమంత్రి పినరయి విజయన్ తెలిపారు. శాసనసభ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన అతి ముఖ్యమైన హామీలను నెరవేర్చడానికి ఇది నాంది అని వెల్లడించారు."నేటి కేరళ ఆవిర్భావ దినోత్సవం చరిత్రలో నిలిచిపోయింది. ఎందుకంటే కేరళను అత్యంత పేదరికం లేని మొదటి రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో మేము విజయం సాధించాం. ఈ శాసనసభ అనేక చారిత్రక చట్టాలు, విధాన ప్రకటనలకు సాక్షిగా నిలిచింది. నవ కేరళ సృష్టిలో మరో మైలురాయిని గుర్తించే తరుణంలో అసెంబ్లీ ఇప్పుడు సమావేశమైంది. కేవలం రెండు నెలల్లో అత్యంత పేదరికంలో ఉన్న కుటుంబాలను గుర్తించాం. స్థానిక స్వపరిపాలన శాఖ నాయకత్వంలో కేరళ ఇనిస్టిట్యూట్ ఆఫ్ లోకల్ అడ్మినిస్ట్రేషన్ (కిలా) సమన్వయంతో ఈ ప్రక్రియ ప్రజల భాగస్వామ్యంతో జరిగింది. సమాజంలోని అన్ని వర్గాల భాగస్వామ్యం ద్వారా లబ్ధిదారుల కుటుంబాలను గుర్తించడం ద్వారా ఈ చారిత్రక ప్రాజెక్ట్ ప్రారంభమైంది. కడు పేదరికాన్ని గుర్తించడం మొదట వడక్కంచెరి మున్సిపాలిటీ, అంచుతెంగు, తిరునెల్లి గ్రామ పంచాయతీల్లో ప్రయోగాత్మకంగా అమలు చేశాం." అని , కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ అన్నారు.

**విపక్షాలపై ఫైర్**

అలాగే కేరళలో అత్యంత పేదరికం నిర్మూలన గురించి విపక్ష నేత వీడీ సతీశన్ చేసిన వ్యాఖ్యలను కేరళ సీఎం విజయన్ తోసిపుచ్చారు. విపక్ష నేత వ్యాఖ్యలు అప్రస్తుతమన్నారు. అతిదారిద్ర్యం నిర్మూలనపై ఇంతకుముందే ప్రకటించామని, ప్రతిపక్షాలు ఎందుకు భయపడుతున్నాయో అర్థం కావడం లేదన్నారు. ఇది చారిత్రక ప్రకటన అని, ప్రపంచానికి తెలియజేసేందుకు అసెంబ్లీలో ప్రకటిస్తున్నామని చెప్పారు. విపక్ష నేత దీన్ని మోసం అంటున్నారని మండిపడ్డారు.

**'వీరు చరిత్రలో దోషులుగా మిగిలిపోతారు'**

అలాగే అత్యంత పేదరికం నిర్మూలన గురించి విపక్షాలు చేసిన విమర్శలపై మంత్రి ఎంబీ రాజేశ్ మండిపడ్డారు. రాష్ట్రం చరిత్రాత్మక విజయం సాధించినా కేరళ పైరవీ రోజున ప్రతిపక్షాలు అసెంబ్లీని బహిష్కరించాయని విమర్శించారు. చైనా తర్వాత, తీవ్ర పేదరికాన్ని నిర్మూలించడంలో ప్రపంచంలో కేరళ రెండో స్థానంలో నిలిచిందన్నారు. "కేరళ పైరవీ రోజున రాష్ట్రం సాధించిన చరిత్రాత్మక విజయాన్ని చూసి గర్వపడానికి బదులుగా, ప్రతిపక్షాలు అసెంబ్లీని బహిష్కరించాలని నిర్ణయించుకున్నాయి. చరిత్రలో విపక్ష నేతలు దోషులుగా మిగిలిపోతారు." అని ఎంబీ రాజేశ్ తెలిపారు."2021లో వరుసగా రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత విజయన్ సర్కార్ తన మొదటి కేబినెట్ సమావేశంలో అత్యంత పేదరికాన్ని నిర్మూలించడానికి ఒక ప్రత్యేక పథకాన్ని ప్రారంభించాలని నిర్ణయం తీసుకుంది. అతిదారిద్ర్యంలో ఉన్న కుటుంబాలను గుర్తించిన తర్వాత, వారి కోసం సూక్ష్మ ప్రణాళికలను సిద్ధం చేశాం. ప్రభుత్వం 64,006 కుటుంబాలను తీవ్ర పేదరికం నుంచి బయటకు తీసుకువచ్చింది." అని ఎంబీ రాజేశ్ వెల్లడించారు.

**సీపీఎంపై బీజేపీ విమర్శలు**

అయితే ఈ ప్రకటనలను కేరళ బీజేపీ చీఫ్ రాజీవ్ చంద్రశేఖర్ ఖండించారు. రాష్ట్రంలోని పాలక సీపీఎం ప్రభుత్వం తీవ్ర పేదరికాన్ని తగ్గించినట్లు క్రెడిట్ పొందిందని విమర్శించారు. ఈ ప్రకటన పేదలను ఎగతాళి చేయడమేనన్నారు. "నిజానికి కొన్ని లక్షల మందిని మాత్రమే తీవ్ర పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చింది సీపీఎం ప్రభుత్వం. కానీ ప్రజలందర్నీ తీవ్ర పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చామని చెప్పడం పేదలను ఎగతాళి చేయడమే. ప్రజలను తప్పుదారి పట్టించడానికి, అబద్ధాలను వ్యాప్తి చేసి రాజకీయ ప్రయోజనం పొందడానికి కేరళ సర్కార్ ప్రయత్నిస్తోంది." అని రాజీవ్ చంద్రశేఖర్ మండిపడ్డారు.అలాగే ఇటీవలే ప్రపంచ బ్యాంకు డేటాను కూడా రాజీవ్ చంద్రశేఖర్ ఉదహరించారు. పేదరికం నిర్మూలనలో కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రభావాన్ని హైలైట్ చేశారు. "గత పదేళ్లలో ప్రధాని మోదీ విధానాల వల్ల భారీ సంఖ్యలో ప్రజలు అత్యంత పేదరికం నుంచి బయట పడ్డారని 2025 ఏప్రిల్లో ప్రపంచ బ్యాంకు ఓ నివేదికను విడుదల చేసింది. ఇది ప్రపంచ బ్యాంకు కనుగొన్న వాస్తవం. ప్రధాని దృష్టి సారించిన విధానాలు, పథకాల కారణంగా ఇది జరిగింది. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, జల్ జీవన్ మిషన్ వంటి పథకాలు పేదలకు బాగా సాయపడ్డాయి." అని రాజీవ్ చంద్రశేఖర్ తెలిపారు.

# బిల్ లేని ఆసుపత్రి

● శ్రీ సత్యసాయి సంజీవనీ హాస్పిటల్‌ను సందర్శించిన మోదీ ● చిన్నారులతో ముచ్చటించిన ప్రధాని ● సద్గురు శ్రీ మధుసూదన్ సాయితో మోదీ భేటి ● దిల్ కీ బాత్‌లో చిన్నారులతో 2500మంది చిన్నారులతో సమావేశం



నయా రాయ్ పూర్ : బిల్ కౌంటర్ ఊసేలేని ఆస్పత్రులుగా ప్రపంచ ప్రసిద్ధి చెందిన శ్రీ సత్యసాయి సంజీవనీ ఆస్పత్రులలో ఒకటైన రాయ్పుర్ శ్రీ సత్యసాయి సంజీవనీ ఆస్పత్రిని ప్రధాని నరేంద్ర మోదీ సందర్శించారు. చిన్నపిల్లల గుండె సంబంధ శస్త్రచికిత్సలకు ప్రత్యేకమైన ఆ ఆస్పత్రిలో ఆపరేషన్లు పూర్తయి ఆరోగ్యంగా ఉన్న చిన్నారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధాని నరేంద్ర మోదీని వన్ వరల్డ్ వన్ ఫ్యామిలీ మిషన్ వ్యవస్థాపకులు సద్గురు శ్రీ మధుసూదన్ సాయి ఆహ్వానం పలికారు. అనంతరం శ్రీ సత్యసాయి సంజీవనీ ఆస్పత్రుల ఛైర్మన్ శ్రీనివాసన్ ప్రధానికి సత్యసాయి చిత్ర పటాన్ని అందజేశారు. ముందుగా ప్రధాని భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి విగ్రహానికి పూజలు నిర్వహించిన అనంతరం చికిత్సపొందిన చిన్నారులకు సర్టిఫికేట్లు అందజేశారు. అనంతరం ప్రధాని చిన్నారులతో ప్రత్యేకంగా ముచ్చటించారు. వారి ప్రశ్నలకు ఓపిగ్గా సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ క్రికెటర్ శ్రీ సత్య సాయి సంజీవనీ హాస్పటల్స్ ట్రస్టీల్లో ఒకరైన సునీల్ గవాస్కర్ కూడా పాల్గొన్నారు.వన్ వరల్డ్ వన్ ఫ్యామిలీ మిషన్లో భాగమే శ్రీ సత్యసాయి సంజీవనీ ఆస్పత్రులు. ఈ మిషన్ వందకు పేదా దేశాల్లో వైద్యం, విద్య, పోషకాహార రంగాలలో సేవలందిస్తోంది. ప్రపంచంలోనే అతి పెద్ద ఉచిత పిడియాట్రిక్ కార్డియక్ చైన్ ఆఫ్ హాస్పటల్స్ సంజీవనీ ఆస్పత్రులు గుర్తింపు పొందాయి. అలాగే 25 రాష్ట్రాలలో 4 కేంద్ర పాలిత ప్రాంతాలలో రోజూ కోటి మంది ప్రభుత్వ పాఠశాలల చిన్నారులకు పోషకాహారాన్ని అందిస్తోంది వన్ వరల్డ్ వన్ ఫ్యామిలీ మిషన్. అంతే కాదు దేశంలోనే మొట్ట మొదటి ఉచిత ప్రైవేటు వైద్య కళాశాలను కూడా ఏర్పాటు చేసింది. 2023లో ఈ మెడికల్ కాలేజీని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు.

**దేశవ్యాప్తంగా సూపర్ స్పెషాలిటీ హస్పటల్స్**

వైద్యం విషయానికి వస్తే దేశ వ్యాప్తంగా 12 సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు, శ్రీలంక, ఫిజీ, నైజీరియా, అమెరికా దేశాల్లో మరో 4 ఆస్పత్రులు ఉన్నాయి. ఆంధ్ర-కర్నాటక సరిహద్దుల్లోని బెంగళూరు ఎయిర్ పోర్టుకు 30 కిలోమీటర్ల దూరంలో




ముద్దెనహళ్లిలోని సత్యసాయి గ్రామం ఈ సంస్థ గ్లోబల్ హెడ్ క్వార్టర్స్. ఇక్కడ గడిచిన మూడున్నరేళ్లుగా 340 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిత్యం వేలాది మంది రోగులకు ఉచితంగా సేవలందిస్తోంది. మరి కొద్ది రోజుల్లో 600 పడకల ఆస్పత్రిని ఇక్కడ ప్రారంభించబోతున్నారు. ప్రపంచంలో గ్రామీణ ప్రాంతాల్లో ప్రారంభానికి సిద్ధమవుతున్న అతి పెద్ద ఆస్పత్రి ఇదే. ఇక్కడ కూడా బిల్లింగ్ కౌంటర్ అన్న ఊసే ఉండదు. వన్ వరల్డ్ వన్ ఫ్యామిలీ మిషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ ఆస్పత్రులలో ఇప్పటి వరకు 37 వేల మంది చిన్నారులకు ఉచితంగా గుండె శస్త్రచికిత్సలు అందించారు. 15 వేల 900 మంది గర్భిణిలకు ఉచితంగా డెలివరీలు చేశారు. 30 లక్షల మందికిపైగా ఔట్ పేషంట్లకు చికిత్సనందించారు. లక్ష40 వేల మందికి పైగా ఇన్ పేషంట్లకు చికిత్సనందించారు.విద్య విషయానికొస్తే దేశంలోనే ఉచిత వైద్య కళాశాలతో పాటు శ్రీ సత్య సాయి యూనివర్సిటీ ఫర్ హ్యూమన్ ఎక్సెన్స్ పేరిట ఓ విశ్వ విద్యాలయం కూడా ఉంది. వాటితోపాటు కర్నాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల్లో 6వ తరగతి నుంచి పీహెచ్డీ వరకు విద్యార్థులకు పూర్తిగా ఉచితంగా విద్యను అందిస్తున్నారు. కట్టుబట్టలతో విద్యార్థులు చేరితే చాలు వాళ్లు తమకు నచ్చిన రంగాలలో డిగ్రీలు తీసుకొని బయటకు రావచ్చు.దేశంలోని చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడమే లక్ష్యంగా అన్నపూర్ణ ట్రస్ట్ ద్వారా సాయి ష్యూర్ పోషకాహారాన్ని దేశ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల చిన్నారులకు అందిస్తోంది. 2012లో సద్గురు శ్రీ మధుసూదన్ సాయి నేతృత్వంలో ప్రారంభమైన వన్ వరల్డ్ వన్ ఫ్యామిలీ మిషన్ కేవలం 13 ఏళ్లలోనే 100 దేశాల్లో విస్తరించి భగవాన్ శ్రీ సత్యాసాయి బాబా వారి ఆశయ సాధనకు కృషి చేస్తోంది.

## అమెరికా సంపదలో రూ.62వేలకోట్లు ఆవిరి..!



వాషింగ్టన్ : కీలకమైన బిల్లుల విషయంలో అధికార, విపక్ష చట్టసభ సభ్యుల మధ్య సయోధ్య కుదరకపోవడంతో అమెరికా ప్రభుత్వం షట్డౌన్ను ఎదుర్కొంటోంది 31 రోజులుగా అగ్రదేశ ఆర్థిక వ్యవస్థ మూసివేత కొనసాగుతోంది. దానివల్ల అమెరికా సంపదలో 7 బిలియన్ డాలర్లు (రూ.62,149 కోట్లకు పైగా) ఆవిరయింది. ఈ మేరకు కాంగ్రెషనల్ బడ్జెట్ ఆఫీస్ అంచనా వేసింది."ఈ షట్డౌన్ వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థ నుంచి 7 బిలియన్ డాలర్ల సంపద శాశ్వతంగా ఆవిరైంది. ఇది ఇంకా కొనసాగితే.. ఆరు వారాలకు 11 బిలియన్ డాలర్లు, ఎనిమిది వారాలకు 14 బిలియన్ డాలర్ల మేర ఆర్థికనష్టం ఏర్పడుతుంది" అని బడ్జెట్ ఆఫీస్ అంచనాలు విడుదల చేసింది."ఆర్థికవ్యవస్థ బలహీనంగా ఉంది. ఈ షట్డౌన్ వంటివి ఊహించిన దానికంటే పెద్ద సమస్యగా పరిణమించొచ్చు" అని మూడీస్ అనలిటిక్స్కు చెందిన మార్క్ జాండీ హెచ్చరించారు.

**వాణిజ్య పోరుకు తాత్కాలిక విరామం**

1981 నుంచి అమెరికా ప్రభుత్వం 15 సార్లు మూతపడింది. అమెరికాలో డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో.. 2018-19 మధ్య దాదాపు 35 రోజుల పాటు ప్రభుత్వం మూత పడింది. ప్రస్తుతం చట్టసభ సభ్యుల్లో రాజీ సూచనలు కనిపించకపోవడంతో.. గత రికార్డును దాటి ఈ షట్డౌన్ మరింతకాలం కొనసాగుతుందా..? అనే ఆందోళన వ్యక్తమవుతోంది .ఇప్పటికే బలహీనంగా ఉన్న జాబ్ మార్కెట్పై ఈ ప్రభావం కనిపిస్తోందని ఆర్థిక నిపుణులు వెల్లడించారు. ఈ మూసివేత ( వల్ల వెంటనే ఆర్థిక ప్రభావం పడకపోయినా... మార్కెట్లకు అంతరాయం కలిగిస్తుంది. ఇవన్నీ ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని, ప్రతివారం ఆర్థిక వృద్ధిలో 0.1 నుంచి 0.2 పాయింట్లు తగ్గొచ్చని విశ్లేషకులు అంచనా వేశారు.



# ఇంతమంది భక్తులు వస్తారని ఊహించలేదు

● కాశీబుగ్గ ఘటనపై స్పందించిన ఆలయ నిర్వాహకుడు హరిముకుంద్‌పండా ● పోలీసులకు సమాచారం ఇవ్వని మాట వాస్తవమేనని వెల్లడి

శ్రీకాకుళం : శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వెంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై ఆలయ నిర్వాహకుడు హరిముకుంద్పండా స్పందించారు. సాధారణంగా ఆలయానికి రెండు వేల మంది వరకు భక్తులు వస్తుంటారని, ఇంత పెద్ద సంఖ్యలో వస్తారని ఊహించలేదని తెలిపారు. "భక్తులకు ప్రసాద వితరణ చేసి పంపిస్తాను. ఇలా జరుగుతుందని ఊహించలేదు. ఇంత మంది వస్తారని తెలియక పోలీసులకు సమాచారం ఇవ్వలేదు" అని అన్నారు. ఆలయంలోనే హరిముకుంద్ పండాతో కలెక్టర్, ఎస్పీ మాట్లాడారు. అనంతరం బాధితులు చికిత్స పొందుతున్న ఆస్పత్రికి వెళ్లారు. ప్రస్తుతం ఆలయ పరిసరాలను పోలీసులు తమ అధీనంలోకి తీసుకున్నారు. ఆలయ ఆవరణలోనే హరిముకుంద్పండా కూడా ఉన్నారు.12 ఎకరాల సొంత భూమిలో ఆలయ నిర్మాణం : అయితే నాలుగేళ్ల క్రితం హరిముకుంద్ పండా అనే వ్యక్తి 12 ఎకరాల సొంత భూమిలో ఆలయాన్ని నిర్మించారు. సుమారు రూ.20 కోట్లతో ఆలయాన్ని నిర్మించారు. గతేడాది మేలో ఈ దేవస్థానంలో దర్శనాలు ప్రారంభం అయ్యాయి. ప్రతి శనివారం దర్శనానికి భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఆలయానికి హరిముకుంద్ పండా ధర్మకర్తగా ఉన్నారు. ప్రతి శనివారం భక్తులు భారీగా వస్తున్నా ఈ రోజు పెద్ద ఎత్తున భక్తులు వస్తారని నిర్వాహకులు అంచనా వేయలేదని తెలుస్తోంది.శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో తీవ్ర విషాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. నేడు ఏకాదశి రోజున వెంకటేశ్వర స్వామి ఆలయంలో దర్శనానికి వెళ్లిన భక్తుల్లో తొమ్మిది మంది మృతి చెందారు. భారీగా భక్తులు రావడంతో తొక్కిసలాట జరిగి ఈ ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుల్లో 8 మంది మహిళలు, ఒక బాలుడు ఉన్నారు. మరికొంతమంది భక్తులు స్పృహతప్పి పడిపోయారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. వారిని రిమ్స్కు తరలించారు. మిగిలిన స్పృహతప్పి పడిపోయిన వారిని పలాస ఆస్పత్రికి తరలించారు.కొనసాగుతున్న సహాయచర్యలు : విజయ వెంకటేశ్వరస్వామి ఆలయానికి ఏకాదశి సందర్భంగా ఆలయానికి భారీగా భక్తులు వచ్చారు. సరైన నియంత్రణ, క్యూ లైన్ల నిర్వహణ లేకపోవడంతో భారీగా తరలివచ్చిన భక్తులు ఆలయం లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. లోపలికి వెళ్లే దారి నుంచి కాకుండా బయటికి వచ్చేందుకు ఉన్న దారిలో భక్తులు లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. తొక్కిసలాట జరగడంతో తొమ్మిది మంది భక్తులు చనిపోయారు. ఈ క్రమంలో ఇనుప రెయిలింగ్ను పట్టుకుని వెళ్లే ప్రయత్నం చేశారు. అయితే రెయిలింగ్ ఊడిపడటంతో భక్తులు కిందికి పడిపోయినట్లు తెలుస్తోంది. అలా తొక్కిసలాట జరిగి ప్రమాదం జరిగినట్లు సమాచారం. ప్రస్తుతం ఘటనాస్థలిలో సహాయచర్యలు కొనసాగుతున్నాయి.కాశీబుగ్గ తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, మంత్రులు, ఎమ్మెల్యేలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రధాని ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు చొప్పున పరిహారం ప్రకటించారు. క్షతగాత్రులకు 50 వేల చొప్పున పరిహారం ప్రకటించారు.తొక్కిసలాట ఘటనపై హోంమంత్రి అనిత జిల్లా ఎస్పీ, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడారు. ప్రమాదంపై సమగ్ర విచారణకు ఆదేశించారు. సహాయ చర్యలను ముమ్మరం చేయాలని అధికారులకు సూచించారు.

ఆ ఆలయంతో దేవాదాయశాఖకు సంబంధం లేదు : కాశీబుగ్గలోని వెంకటేశ్వరస్వామి దేవాలయంతో దేవాదాయశాఖకు సంబంధం లేదని శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ఇది పూర్తిగా ప్రైవేటు వ్యక్తులకు చెందినదని, సొంత నిధులతో ఓ వ్యక్తి ఆలయం నిర్మించారని పేర్కొన్నారు. భవిష్యత్లో ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇక నుంచి ఆలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.

**భద్రత కావాలని తమను కోరలేదు**

కాశీబుగ్గ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బయటకు వచ్చే మార్గంలో ఉన్న రెయిలింగ్ ఊడిపోవడంతోనే ప్రమాదం జరిగిందని తెలిపారు. బయటికి వెళ్లే మార్గం నుంచి కొందరు భక్తులు లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా అక్కడే ఉన్న రెయిలింగ్ను పట్టుకున్నారని, అది ఊడిపోవడంతోనే ఘటన జరిగిందని వెల్లడించారు. భద్రత కావాలని ఆలయ నిర్వాహకులు తమను కోరలేదని ఎస్పీ మహేశ్వర్రెడ్డి స్పష్టం చేశారు.



"మనస్సే ప్రతిదీ. మీరు ఏమి ఆలోచిస్తారో, మీరు అవుతారు."
- లార్డ్ బుద్ధ



"ప్రతి క్లిష్ట పరిస్థితిలోనూ ఎదగడానికి ఒక అవకాశం ఉంటుంది."
- రతన్ టాటా



"అద్భుతంగా ఉండటానికి నువ్వు పరిపూర్ణంగా ఉండవలసిన అవసరం లేదు."
- జె.కె. రౌలింగ్

# బొట్టు పెట్టు... ఓటు అడుగు...




- జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిజెపి వినూత్న ప్రచారం
- మహిళా నేతలు ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి ఓటు వేయమని విజ్ఞప్తి
- హిందూయిజాన్ని తట్టి లేపుతున్న బిజెపి వర్గాలు
- ప్రచారంలో పాల్గొన్న కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి
- క్రింది స్థాయి నేతల నుండి కేంద్ర మంత్రుల వరకు ప్రచారం
- ఒకవైపు మహిళలు, మరోవైపు యువత పెద్ద ఎత్తున ప్రచారం
- లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేసిన కేంద్ర మంత్రులు జి కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్

తెలంగాణ, బ్యూరో ప్రతినిధి: ప్రతిష్టాత్మకంగా మారిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక గెలుపే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ ప్రచారం నిర్వహిస్తోంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టింది. మహిళా నేతలు ఇంటింటికి వెళ్లి మహిళలకు బొట్టు పెట్టి భారతీయ జనతా పార్టీకి ఓటు వేయాలని కోరుతున్నారు. రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షురాలు చెన్నమనేని ప్రవంతి ఇంటింటికి వెళ్లి మహిళలకు బొట్టు పెట్టి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.
మరోవైపు భారతీయ జనతా పార్టీ నాయకుల నుండి మొదలు కార్యకర్తల వరకు కాషాయం కండువాలు ధరించి, హిందూయిజాన్ని కాపాడాలని, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అభివృద్ధి కోసం పనిచేస్తుందన్నారు.
కేంద్ర మంత్రులు జి కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ లు భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో రహదారులు, నూతన రైల్వే స్టేషన్ లతోపాటు, కేంద్ర ప్రభుత్వ పథకాలను అమలు చేస్తుందన్నారు. గత మూడు పర్యాయాలుగా మోడీ ప్రభుత్వం భారతదేశ రూపురేఖలు అనే మార్చి వేసిందని, తెలంగాణ రాష్ట్రంలో సైతం భవిష్యత్తులో బిజెపి అధికారంలోకి వస్తే రాష్ట్ర అభివృద్ధిని మార్చి వేయడం జరుగుతుందన్నారు. జూబ్లీహిల్స్ లో జరిగే ఉప ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలని కార్నర్ మీటింగ్ లో పాల్గొని విజ్ఞప్తి చేస్తున్నారు.
గత ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం జూబ్లీహిల్స్ ను అభివృద్ధి చేసింది ఏమ లేదని విమర్శిస్తున్నారు. భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి బిజెపి అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.
మరోవైపు సభలు, సమావేశాలు, ర్యాలీలు, గ్రూప్ మీటింగ్ లు కొనసాగిస్తూనే పాదయాత్ర సైతం చేస్తున్నారు. గతంలో కంటే భిన్నంగా ప్రచారాన్ని చేస్తూ బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించుకునే విధంగా చేస్తుంది.

# బీసీలకు 42 % రిజర్వేషన్లపై రాజకీయ పార్టీలు చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి

- రిజర్వేషన్ల సాధనకై బీసీలు ఏకం కావాలి
- బంద్ సక్సెస్ స్ఫూర్తితో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలి
- 80 కుల సంఘాల జేఏసీ కోర్డినేటర్ల సమావేశంలో తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ ఆర్.కృష్ణయ్య
- హాజరైన బీసీ జేఏసీ నేతలతో పాటు విద్యార్థి, కుల, కేంద్ర, రాష్ట్ర ఉద్యోగ సంఘాల నేతలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై రాజకీయ పార్టీలన్నీ చిత్తశుద్ధితో సహకరించాలని తెలంగాణా బిసి జాక్ ఛైర్మన్, ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రభుత్వానికి, అన్ని పార్టీలకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల జరిగిన రాష్ట్ర బంద్ కు అన్ని పార్టీలు బేషరతుగా మద్దతు ఇచ్చాయి. ఈ చారిత్రాత్మకమైన బంద్ తో రాజ్యాంగబద్ధమైన సంస్థలు దిమ్మ తిరిగేలా బెదిరాయి. గత 76 సంవత్సరాలుగా పార్టీలు, ప్రభుత్వాలు బీసీలను నిర్లక్ష్యం చేశాయి. ఇక బీసీలకు ధర్మబద్ధమైన, న్యాయబద్ధమైన వాటా ఇవ్వడానికి ముందుకు రావాలి. అన్ని కుల సంఘాలు, బీసీ సంఘాలు అందరూ కలిసి రావాలని, బీసీ ఉద్యమాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.
రాజకీయాలకతీతంగా, పార్టీలకతీతంగా ఉద్యమాన్ని బలోపేతం చేద్దామన్నారు. జాక్ ను బలోపేతం చేయడంలో అన్ని కుల సంఘాల, ప్రజా సంఘాల అధ్యక్షులు జాక్ లో కన్వీనర్లగా నియమించడం జరిగింది. మిగతా వారితో సంప్రదింపులు జరిపి భాగస్వాములుగా చేద్దామన్నారు. అన్ని జిల్లాలలో, నియోజకవర్గాలలో బి.సి జాక్ ను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు.
కొండ దేవయ్య (రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యకులు), శంకర్ ముదిరాజ్ (ముదిరాజ్ సంఘం అధ్యకులు), మేకల రాములు యాదవ్ (యాదవ సంఘం రాష్ట్ర అధ్యకులు), విజయ్ కుమార్ %-% (పెరిక సంఘం), ప్రతాని రామకృష్ణ గౌడ్ (ఫిలిం చాంబర్), రాజ్ కుమార్ (పద్మశాలి సంఘం అధ్యక్షులు) లాలకోట వెంకట చారి (రాష్ట్ర విశ్వ బ్రాహ్మణా సంఘం అధ్యక్షులు), జయంత్ రావు (రాష్ట్ర కుమ్మమ సంఘం అధ్యక్షులు), పాల్వాయి శ్రీనివాస్ (నాయి బ్రాహ్మణా సంఘం), మన్నారం నాగరాజు (రజక సంఘం), , కోలా శ్రీనివాస్ (38 కులాల సంచార జాతుల అధ్యక్షులు). ఈశ్వరప్ప (వీరశైవ లింగ బలిజ సంఘం), న శ్రీనివాస్ గౌడ్ (గౌడ్ సంఘం), మల్లేష్ (వంశ రాజ్ సంఘం), టి. శ్రీనివాస్ (మేదర సంఘం), శ్రీనివాస్ (రాష్ట్ర వారాల సంఘం), శివాజీ (రాష్ట్ర ఆర్య సంఘం), కె. శ్రీనివాస్ (కురుమ సంఘం), ఎంబిసి సంఘం బెక్కం వెంకటేష్, బడె సాబ్, నిమ్మల వీరన్న (సంచార జాతుల సంఘం), రాజేశ్వర్ రావు (వీర భాద్రియ), సురేందర్ (అరెకటిక), శ్రీనివాస్ (గోత్రాల సంఘం), ఒంటేద్దుల నరేందర్, డివిస్టీ, దివార్ సింగ్ (కాచు సంఘం), కృష్ణ రావు (విశిష్ట కరణం సంఘం), కె. శివకృష్ణ (దాసరి సంఘం ప్రధాన కార్యదర్శి), మునగా గోపి ( బోయ సంఘం) బొల్లా కరుణాకర్ (రాష్ట్ర ఎంపిటిసి, జడ్పీటీసీ సంఘం), ఉద్యోగ సంఘాలు కుమార స్వామి (విద్యుత్ ఉద్యోగుల సంఘం), యాదయ్య గౌడ్ (రాష్ట్ర సర్పంచుల సంఘం), హనుమంతు ముదిరాజ్ ఆర్టీసీ (చైర్మన్ ఉద్యోగుల జాక్) కృష్ణుడు (బి.సి టీచర్ల సంఘం), డి. చంద్ర శేఖర్ గౌడ్ (తెలంగాణా బి.సి ఉద్యోగుల సంఘం), రామాంజనేయులు ( రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం), దాన కర్ణ చారి (కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం), శ్రీనివాస్ (వైద్య ఆరోగ్య శాఖా ఉద్యోగుల సంఘం), రామరాజు (వాటర్ వర్క్స్ ఉద్యోగుల సంఘం), జంపాల రాజేష్ (ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల జాక్), స్వామి గౌడ్ (ఉస్మానియా బి.సి విద్యార్థుల జాక్ వర్కింగ్ ప్రెసిడెంట్), శ్రీనివాస్ గౌడ్ (బి.సి ఉద్యోగుల సంఘం),గుజ్జ సత్యం (ఉపాధ్యక్షులు జాతీయ బి.సి సంక్షేమ సంఘం), రాం మూర్తి గౌడ్ (బి.సి విద్యార్థి యువజన సంఘం), గవ్వల భరత్ కుమార్ (బి.సి సంఘం), అల్లంపల్లి రామకోటి (తెలంగాణా బి.సి సంక్షేమ సంఘం), బర్క కృష్ణ (అధ్యక్షులు రాష్ట్ర బి.సి సేన), కొమ్ము శ్రీనివాస్ యాదవ్ (బి.సి మహాసభ), టిఈఆర్ చందర్ (తెలంగాణా బి.సి సంఘం), నియమించారు.
తీర్మానాలు : కన్వినర్లు ఒక్కొకరికి ఒక భాధ్యతలు ఇచ్చి జిల్లా కమిటీలు ఎంపిక చేస్తారు. ప్రతి కులానికి ఒక కన్వీనర్ ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది. చైర్మన్ కృష్ణయ్య బాధ్యతలు ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బి.సి.లకు 42 శాతం చట్టపరంగా ఇవ్వలని కమిటి డిమాండ్ చేసింది. పార్టీ పరంగా ఎత్తి పరిస్థితులలో అంగికరించబోమని అన్నారు. జివో బలంగా ఉంది.
చట్టపరంగా, రాజ్యాంగ పరంగా, న్యాయపరంగా బలంగా యుంది. కావున కేసు హై కోర్టు, సుప్రీం కోర్టులో గెలుస్తుంది అన్నారు.

# విద్యార్థి దీక్షను విజయవంతం చేద్దాం

**బీసీ జేఏసీ కోఆర్డినేటర్ గుజ్జ సత్యం**

తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధన కొరకై ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణంలో బిసి విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో నవంబర్ 4వ తేదీ నుండి 8 వరకు ఏర్పాటుచేసిన విద్యార్థి దీక్షకు మద్దతుగా హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీసీ జేఏసీ చైర్మన్ ఆర్ కృష్ణయ్య , నారగోని , బిసి జాయింట్ యాక్షన్ కమిటీ స్టేట్ కోఆర్డినేటర్ గుజ్జ సత్యం మాట్లాడుతూ.... బీసీలకు 42% శాతం రిజర్వేషన్లు న్యాయమైన డిమాండ్ చేశారు.సామాజిక న్యాయం కొరకు జరుగు అన్ని ఉద్యమాలకు అన్ని బీసీ సంఘాలు,బీసీ జేఏసీ,కుల సంఘాలు మద్దతుగా నిలవాలన్నారు.భవిష్యత్‌లో బిసి జరుగు ఉద్యమానికి విద్యార్థులే ముందుండి కొట్లాడలన్నారు. జ్యోతిరావు పూలే,సావిత్రిబాయ్ పూలే మార్గ దీక్ష 4న, సాహు మహరాజ్,డా??బి.ఆర్ అంబెడ్కర్ ఆశయ దీక్షబి5న,సర్వాయి పాపన్న,పండుగ సాయన్న,కొండా లక్ష్మణ్ బాపూజీ సమర దీక్షబి6 న, బిపి మండల్,కర్పూరి ఠాకూర్ కార్య దీక్షబి 7న, లిచిట్యాల ఐలమ్మ,సంఘం లక్ష్మీభాయి ఐక్యత దీక్షబి8న, బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్స్ కొమ్మనవెన సైదులు, గౌరవ అధ్యక్షులు రాజేష్ , బీసీ విద్యార్థి జేఏసీ అధ్యక్షులు చేరాల వంశీ, బీసీ విద్యార్థి జేఏసీ అధికార ప్రతినిధి నూకల మధుయాదవ్, రాజు నేత,లింగం యాదవ్,వంశీ, వాసు యాదవ్ సంతోష్,ప్రణయ్,కాసిం,అంజి యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.




# రైతు పక్షపాతిగా సి.సి.ఐ పనిచేయాలి

- పత్తి కొనుగోలుపై అధికారులతో సమీక్ష
- త్వరితగతిన పంట నష్టం అంచనా వేయాలి
- రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయాలి
- కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి. పెమ్మసాని వెల్లడి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రైతు పక్షపాతిగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సి.సి.ఐ) పనిచేయాలని కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్ర శేఖర్ అన్నారు. పత్తి కొనుగోలుపై కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, ప్రత్తిపాడు శాసన సభ్యులు డా.బూర్ల రామాంజనేయులుతో కలసి సంబంధిత అధికారులతో శనివారం మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుల వాస్తవ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని సి.సి.ఐ వ్యవహరించాలన్నారు. పత్తిని ఆరవేసుకునే సదుపాయం రైతుకు లేదని, రైతుల జీవన శైలిని దృష్టిలో పెట్టుకోవాలని చెప్పారు.
అనంతరం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజక వర్గం కాకుమాను మండలంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించడం జరిగిందన్నారు. ఉద్యాన పంటలు, వ్యవసాయ పంటలు, పత్తి పంట తుఫానుకు బాగా గురి అయిందన్నారు. అరటి, పసుపు పంటలకు హెక్టార్ కు రూ.35 వేలు చొప్పున ఖర్చు అవుతుందన్నారు. 2500 ఎకరాల్లో వరి నీటి మునిగిందన్నారు. తుఫాను వలన వచ్చిన వరదలకు 89 వేల హెక్టార్ లు పంట నీట మునిగిందని, శుక్రవారం నాటికి 2,500 హెక్టార్ లు నీట మునిగి ఉండగా, శనివారం నాటికి 15 వందల హెక్టార్ లు నీట మునిగి ఉందన్నారు. రైతులకు అన్యాయం జరగకుండా త్వరితగతిన పంట నష్ట అంచనాలు తయారు చేయించడం జరుగుతోందని చెప్పారు. పత్తి, మిరప, కూరగాయలు వంటి అన్ని ఉద్యాన, వ్యవసాయ పంటలు పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, కౌలు రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పత్తికి రూ.8110 లు మద్దతు ధర ప్రకటించడం జరిగిందన్నారు. పత్తి కొనుగోలులో ఏర్పడుతున్న సాంకేతిక అవరోధాలు అధిగమించి కొనుగోలు జరిగేటట్లు అధికారులకు సూచనలు చేయడం జరిగిందని వివరించారు.
ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజా వలి, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సి.సి.ఐ) జనరల్ మేనేజర్ రాజేంద్ర షా, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అయితా నాగేశ్వర రావు, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల పులకేశి నోరు విప్పితే అన్నీ అబద్ధాలే

- వరదలు, తుపానులు వచ్చినప్పుడు జగన్ ప్రజల వైపు చూడలేదు
- జగన్ హయాంలో అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయి 42 మంది చనిపోయారు
- ఏపీ వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మొంథా తుపాను పేరుతో ప్రభుత్వంపై వైఎస్ జగన్ చేస్తున్న విమర్శలపై ఏపీ వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి ఘాటుగా స్పందించారు. ఆయన ఇంగితజ్ఞానం లేకుండా పచ్చి అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..గత ఐదేళ్ల జగన్ పాలనలో రైతులు ఎంత ఇబ్బంది పడ్డారని వివరించారు.. అప్పులు, నిరాశలు, పంట నష్టాలు ఇవన్నీ రైతులు అనుభవించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం తుపాను ముందే చర్యలు తీసుకొని ప్రాణ నష్టం తగ్గించింది. దానిని కూడా విమర్శించడం విడ్డూరం. ప్రజల కళ్లముందు జరిగిన వాస్తవాలను మర్చిపోయి, కూటమిపై నిందలు వేయడం ఆయన అలవాటుగా మారింది అని ఎద్దేవా చేశారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వరదలు, తుపానులు వచ్చినప్పుడు ఆ ప్రాంత ప్రజలకు కనీసం ముఖం చూపించని చరిత్ర ఆయనదన్నారు. వరదలు వచ్చిన నెల తర్వాత కూడా రెడ్ కార్పెట్, స్టేజీలు, ఇనుప బారికేడ్లు, వేలాది మంది పోలీసుల రక్షణతో వెళ్లి, రైతాంగాన్ని 200 మీటర్ల దూరం నుండి మాట్లాడిన వైనాన్ని మీడియా చూపించిందని, ప్రజలు చూశారని గుర్తు చేశారు. వరదల్లో వైసీపీ పార్టీ నాయకులు కనీసం తినడానికి కూడా సాయం అందించకపోతే తెలుగుదేశం పార్టీ (ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా) ఆహార ధాన్యాలు, నిత్యావసర వస్తువులు అందించి ధైర్యం చెప్పిందన్నారు. గురించి ప్రస్తావిస్తూ, "నా పాలనలో 16 మంది మాత్రమే చనిపోయారు, కంట్రోల్ చేశాను" అని జగన్మోహన్ రెడ్డి అబద్ధాలు చెప్తున్నారని, కానీ అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయిన పింఛా నది వరదలల్లో 42 మంది గల్లంతయ్యారని ఆయన ప్రభుత్వ రికార్డులే చెప్పాయని అన్నారు. వేలాది పశుసంపద, వేలాది ఎకరాల పొలాలు నష్టపోయినా పట్టించుకోకుండా నెల రోజుల తర్వాత వెళ్లారని, ఆ సమయంలో కూడా ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలోనే ఆ కుటుంబాలను ఆదుకుంది రాష్ట్ర ప్రజానీకం గమనించిందని తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో విత్తనం నుంచి విక్రయం వరకు రైతును అడుగడుగునా దగా చేసిన చరిత్ర. వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించాల్సింది పోయి, దాన్ని దిగజార్చిన పరిస్థితి తెచ్చారని, అంతకుముందున్న జీవీఏను కూడా 10.64 శాతం పడిపోయేలా చేశారు. దీనికి విరుద్ధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2024-25లో 15.41 శాతం వృద్ధి రేటుతో రూ. 5,17,482 కోట్ల జీవిఏను సాధించిందని 2025-26కి 16.74% వృద్ధి లక్ష్యంగా పెట్టుకోవడం వ్యవసాయం పట్ల తమ నిబద్ధతను సూచిస్తున్నట్లు తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వం మూడు విడతల్లో రూ. 1.5 లక్షల రుణమాఫీ కోసం జీవో విడుదల చేసి రూ. 90 వేలు రద్దు చేసిన తర్వాత జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే రూ. 8,094 కోట్ల జీవోను నిర్దాక్షిణ్యంగా రద్దు చేసి రైతులపై భారం మోపారన్నారు. యంత్ర పరికరాలు, మైక్రో ఇరిగేషన్, పొలాలకు భూసార పరీక్షలు, ఉచితంగా అందించే మైక్రో న్యూట్రియెంట్లు వంటి అన్ని సబ్సిడీలను రద్దు చేసి, రైతులకు రావాల్సిన సహకారాన్ని ఎగ్గొట్టారని తెలిపారు. టీడీపీ పాలనలో వరద నష్టం వస్తే వరి పంటకు హెక్టారుకు రూ. 20,000 ఇన్ పుట్ సబ్సిడీ ఇస్తే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దాన్ని రూ. 15,000 కు తగ్గించి ధరలు పెరుగుతున్న సమయంలో ధరలు తగ్గించి రైతులను దగా చేసిందని తెలిపారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా ప్రకృతి వైపరీత్యాల్లో నష్టం వస్తే హెక్టార్‌కు రూ. 25,000 ఇన్ పుట్ సబ్సిడీ పెంచింది ఇది రైతు ప్రభుత్వమని నిరూపితమైందన్నారు. ఎస్సీ,ఎస్టీలకు 100%, చిన్న,సన్నకారు రైతులకు 90%, మిగిలిన వారికి 50% సబ్సిడీతో మైక్రో ఇరిగేషన్ అందించి పంట ఉత్పత్తిని పెంచే కార్యక్రమం జరిగింది. భూసార పరీక్షలను మళ్లీ ప్రారంభించి, భూసార పరీక్ష కార్డులు అందజేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలతో చర్చలు జరిపి రసాయనాల అవశేషాలను తగ్గించి, ప్రపంచ మార్కెట్ లక్ష్యం మార్కెట్‌లో డిమాండ్ ఉన్న ఉత్పత్తులను పండించేలా ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతుల దగ్గరకు వెళ్లి ధైర్యం చెప్పి ప్రభుత్వాన్ని సాయం చేయమని డిమాండ్ చేసిన ఘనత టీడీపీదిని పేర్కొన్నారు. 2023 మేలో మిచాంగ్ తుపాను వచ్చినప్పుడు జగన్మోహన్ రెడ్డి అసమర్థత వల్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాక తడిచిన ధాన్యం మొలకెత్తితే చంద్రబాబు నాయుడు మూడు రోజులు ఆప్రాంతాల్లో పర్యటించి రైతులకు ధైర్యం చెప్పారని వివరించారు. ఇప్పుడు మొంథా తుపాను వల్ల వరద ప్రాభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు అంతా కాలువ గట్లు, పంట పొలాల్లో ఉండి రైతుల, ప్రజానీకానికి భరోసా కల్పిస్తుదని తెలిపారు. వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనా కాలంలో (2019%-%24) మొత్తం రూ. 12 లక్షల కోట్ల బడ్జెట్‌లో సాగునీటి ప్రాజెక్టులకు కేటాయించిన మొత్తం, ఖర్చు చేసిన మొత్తం చాలా తక్కువగా ఉంది. ఈ ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టుల కోసమే రూ. 22 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. రాయలసీమ ప్రాజెక్టులకు కేవలం రూ. 2,100 కోట్లు , ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు కేవలం రూ. 650 కోట్లు మాత్రమే అందాయి. ఇది సాగునీటిని నిర్లక్ష్యం చేసిన తీరు స్పష్టంగా కనిపిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ఈ రెండేళ్ల కాలానికి సాగునీటి ప్రాజెక్టుల కోసం ఏకంగా రూ. 35 వేల కోట్లు కేటాయించారు. ఈ కేటాయింపుల్లో రాయలసీమ ప్రాంత ప్రాజెక్టుల కోసం రూ. 6,613 కోట్లు , ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల కోసం రూ. 1,176 కోట్లు ఖర్చు చేయాలని నిర్ణయించుకున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ఖర్చుతో పోలిస్తే అనేక రెట్లు అధికంగా ఉన్నాయి. పోలవరం ప్రాజెక్టుకు 2014%-%19ఐదేళ్ల కాలంలో (మొత్తం బడ్జెట్ రూ. 7 లక్షల కోట్లు) సాగునీటి ప్రాజెక్టులపై రూ. 72 వేల కోట్లు ఖర్చు చేశారు. ఈ కాలంలోనే పోలవరం పనులను వేగవంతం చేశారు. 2019%-%24 వైసీపీ హయాంలో పోలవరం ప్రాజెక్టు పనులు కేవలం 3.4% మాత్రమే పూర్తయ్యాయి. ప్రాజెక్టు నిర్మాణంలో ఆలస్యం, నిధుల కొరత కారణంగా అభివృద్ధి మందగించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రాధాన్యత ఇవ్వాలని పోలవరం పనులపై దృష్టి సారించి మొత్తం ప్రాజెక్టు పనులు 86% పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటోంది. ఇది పోలవరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలనే లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుంది. జగన్మోహన్ రెడ్డి తాను అధికారంలో ఉన్నపుడు రూ. 6, 7 వేల కోట్లు ఇన్సూరెన్స్ ఇచ్చానని చెప్పడం అబద్ధమని, రైతు తరపున మూడు సంవత్సరాలు ప్రీమియం చెల్లిస్తానని చెప్పి, ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని కేంద్ర మంత్రే చెప్పారని తెలిపారు. నష్టపోయిన రైతులకు సాయం చేయకుండా చెరువులు, కుంటలు, వాగుల సర్వే నంబర్లలో అక్రమంగా తోటలను నమోదు చేయించుకోని జగన్మోహన్ రెడ్డి ముఠా ఇన్సూరెన్స్ డబ్బులను తన ఖాతాలో వేసుకున్నారు. అనుచరులకు, ముఠాకు దోచిపెట్టారని తీవ్ర ఆరోపణ చేశారు. జగన్మోహన్ రెడ్డి పద్ధతి ప్రకారం ఒక అబద్ధాన్ని పదిసార్లు చెప్పడం, దాన్ని నిజమని నమ్మించడం అని ఆయన జీవిత ప్రయాణం మొత్తం అబద్ధాలతోనే సాగిందన్నారు.
జగన్మోహన్ రెడ్డి ఇప్పటికైనా మీరు ఒక బాధ్యత కలిగిన రాజకీయ పార్టీ నాయకుడిగా మారండి. గతంలో మీరు అధికారంలో ఉన్నప్పుడు రైతాంగానికి చేసిన తప్పులను, ద్రోహాలను గుర్తు చేసుకోండి. ఇప్పుడు ప్రభుత్వం రైతుల కోసం చేస్తున్న పనులకు తోడుగా మీకు చేతనైతే రైతాంగానికి అదనంగా మేలు చేసే మంచి సలహాలు, సూచనలు ఇవ్వండి. మీరు ప్రతిపక్ష నేతగానో, విపక్ష నేతగానో, లేదా మీ రాజకీయ పార్టీ అధ్యక్షుడిగానో... వీటన్నింటికీ మించి, మీరు చెప్పుకునే 'పులివెందుల పులకేశి' అయితే... రైతాంగానికి నిజంగా ఉపయోగపడే అంశాలు ఉంటే వాటిని తెలియజేయండి. మీరు ఇచ్చే సలహాలు మంచివైతే, వాటిని అమలు చేయడానికి ప్రస్తుత ప్రభుత్వం సిద్ధంగా ఉంటుంది. దయచేసి ప్రజలను, ముఖ్యంగా రైతులను గందరగోళ పరిస్థితిలోకి నెట్టే అబద్ధాల ప్రచారాన్ని ఆపేయాలని విజ్ఞప్తి చేశారు.

కాలం కలిసి రాక మారుతున్న రైతన్న తలరాత

# ముంచుకొచ్చే ప్రమాదం..!

- నవంబరుల్లోనే అత్యధికంగా తీవ్ర తుఫాను
- ఇప్పటికే పడిపోయిన పొట్ట దశలో ఉన్న వరి
- నవంబర్ 4న మరో తుఫాన్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నవంబర్ నెల పేరు చెబితేనే రైతులు గడగడలాడిపోతారు. ఎందుకంటే ఈ నెలకు తుఫానుల నెల అనే పేరు కూడా ఉంది. అంత చేతికి దక్కే టైంలో ఆంధ్రా రైతులను పెను తుఫాను వెంటాడుతూ ఉంటాయి. ప్రతి ఏటా మనం దీన్ని గమనిస్తూనే ఉంటాం. ఈశాన్య రుతుపవనాల కాలంలో ఈ తుఫాను ఎక్కువగా ఏర్పడుతూ ఉంటాయని నిపుణులు చెబుతుంటారు. తీవ్ర తుపాన్లు ఎక్కువగా వర్షాకాలం ముగిసి శీతాకాలం ప్రారంభమైన తర్వాత.. అక్టోబరు, నవంబరుల్లోనే తెలుగు రాష్ట్రాలపై విరుచుకుపడుతున్నాయితాజాగా 'మొంథా' ప్రభావం తీవ్రంగానే ఉండగా.. నవంబర్ 4న బంగాళాఖాతంలో అండమాన్ ప్రాంతంలో మరో అల్పపీడనం ఏర్పడే సూచనలున్నట్లు ఇటీవలవాతావరణ కేంద్రం అంచనా వేసింది. ఆంధ్ర తిరప్రాంతానికి ఎక్కువగా బంగాళాఖాతంలో ఏర్పడే తుఫాను రైతులను దెబ్బతీస్తూ ఉంటాయి.వాతావరణ గణాంకాల ప్రకారం.. 1970 నుంచి 2025 మధ్యకాలంలో ఇంతవరకు 31 తీవ్ర తుపాన్లు ఏపీలో తీరాన్ని తాకితే వాటిలో 23 అక్టోబరు, నవంబరు నెలల్లోనే ఏర్పడ్డాయి. వీటిలో 9 అక్టోబరు, 14 నవంబరు నెలల్లో సంభవించాయి.
**ఈ నెలల్లోనే ఎందుకు? :** జూన్ నుంచి సెప్టెంబరు వరకూ కురిసే భారీవర్షాలతో వచ్చే వరదలు, నదుల నుంచి వచ్చే మంచినీరు బంగాళాఖాతంలోని ఉప్పునీటితో అధికంగా కలవడం వల్ల సముద్ర ఉష్ణోగ్రతల్లో తేడాలు వస్తాయి. హిమాలయాల నుంచి నిరంతరం ప్రవహించే గంగ, బ్రహ్మపుత్ర వంటి నదుల నుంచి పెద్దఎత్తున మంచినీరు బంగాళాఖాతంలో కలుస్తుంటుంది. సాధారణంగా ఏడాది పొడవునా అన్ని సీజన్లలో సముద్ర ఉష్ణోగ్రతల్లో ఏర్పడే వ్యత్యాసాలతో అల్పపీడనాలు ఏర్పడి వాయుగుండాలు, తుపాన్లుగా మారతాయి. కానీ అక్టోబరు, నవంబరుల్లో ఏర్పడే అల్పపీడనాలు తీవ్ర వాయుగుండాలు, అతి తీవ్ర తుపాన్లుగా రూపాంతరం చెందడం వల్ల పెనుగాలులు వీచి.. కుంభవృష్టి కురిసి నష్టాలు అధికంగా ఉంటున్నాయని వాతావరణ శాస్త్రవేత్త లు విశ్లేషిస్తున్నారు. బంగాళాఖాతంలో ఏర్పడే అల్పపీడనాలకు.. పసిఫిక్, అట్లాంటిక్ మహా సముద్రాలపై గాలుల్లో ఏర్పడే అస్థిరతతో సంబంధం ఉంది. ఆఫ్రికా, దక్షిణ అమెరికా ఖండాల మధ్య అట్లాంటిక్ మహాసముద్రంపై గాలుల్లో అస్థిరత అధికంగా ఉన్నప్పుడు ఆ ప్రభావం ఇటు హిందూ మహాసముద్రం, అరేబియా సముద్రం, బంగాళాఖాతంపైనా కనిపిస్తుంది. వర్షాకాలంలో నైరుతి రుతుపవనాల వల్ల దక్షిణ భారతదేశంలో విరివిగా వర్షాలు కురుస్తాయి. సెప్టెంబరు 3వ వారం నుంచి వీటి ఉపసంహరణ ప్రారంభమవుతుంది. అక్టోబరు రెండోవారం నుంచి ఈశాన్య రుతుపవనాలతో అటు తమిళనాడు, ఇటు దక్షిణ కోస్తాంధ్ర, తెలంగాణల్లో వర్షాలు కురుస్తుంటాయి. ఈశాన్య రుతుపవనాల సమయంలోనే తూర్పు గాలుల్లో అస్థిరత అధికంగా ఉంటుంది. ఈ సమయంలో బంగాళాఖాతంలో ఏర్పడే అల్పపీడనాల తీవ్రత పెరిగి తీవ్ర వాయుగుండాలు, అతి తీవ్ర తుపాన్లుగా మారుతున్నాయి. ఆంధ్ర తీరప్రాంతాన్ని తాకే తుఫాన్లు వస్తా జిల్లాల్లో వరి పంటకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తాయి. ముఖ్యంగా నవంబర్ నెలలో ఉత్తర, దక్షిణ కోస్తాలో ఉన్న శ్రీకాకుళం, విశాఖ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణ, గుంటూరు, ప్రకాశం నెల్లూరు జిల్లాలో ఎక్కువగా వరి పంట బాగా పండి రైతుల చేతికి వచ్చే పరిస్థితి ఉంటుంది. ఈ తరుణంలో తరచూ భారీ వర్షాలు కురవడం వల్ల బాగా పండిన వరి పంట నేరపాలు కావటం, ధాన్యం కలిసి మొక్క రావటం, నూర్పిడి చేసిన ధాన్యం కల్లాల్లో తడిచిపోవడం వంటి పరిస్థితులు కనిపిస్తూ ఉంటాయి. దీనివల్ల ధాన్యం మగ్గిపోవడం నాణ్యత లోపించటం వల్ల కొనుగోలుకు ప్రభుత్వం కానీ, వ్యాపారులు కానీ ముందుకు వచ్చే పరిస్థితి కనిపించదు, అయితే ఈ ఏడాది వర్షాల వరి రైతులకు ఇబ్బందులు వస్తే ప్రభుత్వం ఆదుకుంటుందని ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారు. ప్రస్తుతం అంచనా ప్రకారం రాష్ట్రంలో పండే వారి ధాన్యంలో 51 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఇప్పటికే ప్రకటించారు. ఇది కొంత మేరకు రైతులకు భరోసా కల్పించే అంశమే. అయితే వాతావరణ శాఖ అంచనాల ప్రకారం నవంబర్ నెలలో కూడా తుఫాన్లతో పాటు, భారీ వర్షాలు పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏది ఏమైనా ప్రతి ఏటా నవంబర్ నెల లో వర్షాలు కురవటం, వరి పంట దెబ్బ తినడం సర్వసాధారణంగా మారిపోయింది.

# నవంబర్ 4న చలో కలెక్టరేట్

**వేముల రామకృష్ణ అధ్యక్షుడు తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం**



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ఫీజు బకాయిల విడుదల కోసం నవంబర్ 4న చలో కలెక్టరేట్ కార్యక్రామన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణయ్య ప్రకటించారు. ఈ మేరకు శనివారం చలో కలెక్టరేట్ వాల్ పోస్టర్ ఆవిష్కరించి, కాచిగూడ నుంచి బర్కత్పురా వరకు విద్యార్థుల భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడారు. పెండింగ్లో ఉన్న ఫీజుల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.
సీఎం రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్న శాఖకే నిధులు కేటాయించకపోతే వేరే శాఖ పరిస్థితి ఏంటి? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చెప్పిన అధికారులు అధికారులు వినడం లేదు. ప్రత్యేక విద్యాశాఖ మంత్రి లేక విద్యాపై పర్యవేక్షణ లేక గాలిలో దీపంగా మారిన విద్యార్థులు చదువులు అని ఆవేధన వ్యక్తం చేశారు.
ఫీజుల బకాయిలో కోతలు నిబంధనలు కాదు.. ఎమ్మెల్యే మంత్రుల జీతాలలో కోతలు నిబంధనలు విధించండి అని అన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ పై ఆంక్షలు కోతలు విధించడం సరికాదు.
ఫీజుల బకాయిలు విడుదల లో నిర్లక్ష్యం వహిస్తూ..అనేకమైన ఆంక్షలు కోతల విధించే ఆలోచనలు మానుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా రూ.1 లక్ష,40 వేల కోట్లు అప్పు తెచ్చింది. 3 లక్షల కోట్లు పన్నులు వచ్చాయి. 6లక్షల కోట్లు ఆదాయం వచ్చింది.
అన్నిటికి నిధులు కేటాయిస్తూ ఫీజుల బకాయిలు విడుదలలు నిర్లక్ష్యం వహిస్తున్నారు. మూసి సుందరీకరణ పై ఉన్న చెడ్డ విద్యార్థుల భవిష్యత్తుపై లేదు. ప్రభుత్వ భూములు వేలం వెయ్యద్దు. సంక్షేమ హాస్టల్స్ సొంత భవనాలు నిర్మించాలి. సంక్షేమ హాస్టల్స్ అద్దె భవనాలలో కొనసాగుతున్నాయి, అద్దె సకాలంలో చెల్లించకపోవడంతో ఓనర్లు ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సంక్షేమ హాస్టల్ సంత భవనాలు నిర్మించాలి అని రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందగోపాల్, రక్షక దళం ఉదయ్, విద్యార్థి సంఘం నాయకులు నిఖిల్, ప్రభాకర్, తిరుపతి, రాహుల్ ప్రీతం, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



# పెళ్లి బాజాలకు మంగళం

## స్వేచ్ఛ కోసం పెళ్ళిని వాయిదా వేస్తున్న యువతరం

## కెరీర్ పీక్ స్టేజికి చేరాకే వివాహ ఆలోచనలు

**గత దశాబ్ద కాలంగా భారతదేశంలో వివాహం చేసుకునే సగటు వయసు గణనీయంగా పెరుగుతోంది. సాంప్రదాయకంగా 'సరైన సమయం'గా భావించే 20-25 ఏళ్ల వయసును దాటి, యువత వివాహాన్ని వాయిదా వేస్తున్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో, యువత 30 ఏళ్లు దాటిన తర్వాత కూడా, కొందరు ముప్పై ఐదేళ్లు దాటిన తర్వాత కూడా వివాహం చేసుకోవడానికి మొగ్గు చూపుతున్నారు. అమ్మాయిలు 25-28 ఏళ్ల మధ్య, అబ్బాయిలు 28-32 ఏళ్ల మధ్య వివాహం చేసుకోవడానికి మొగ్గు చూపుతున్నారు. ఈ ధోరణులు భారతీయ సమాజంలో కొత్త సంస్కృతికి దారి తీస్తున్నాయి. ఈ మార్పుల వెనుక బలంగా ఉన్న ఆర్థిక, సామాజిక మరియు వ్యక్తిగత కారణాలు ఏమిటో, యువతలో పెళ్లి పట్ల ఉన్న ఆసక్తి లేమి మరియు భయం ఎలా పెరుగుతున్నాయో ఈ వ్యాసంలో చూద్దాం.**



పెళ్లి ఆలస్యం కావడానికి లేదా పూర్తిగా ఆసక్తి తగ్గడానికి ప్రధానంగా అనేక అంశాలు కారణమవుతున్నాయి.

**1. కెరీర్ లక్ష్యాలు- ఆర్థిక భద్రత :** యువతలో కెరీర్కు మొదటి స్థానం దక్కుతోంది. ఉన్నత విద్య కోసం ఎక్కువ సమయం కేటాయించడం, ఆ తర్వాత ఉద్యోగంలో స్థిరపడటానికి కనీసం 3-5 ఏళ్లు కష్టపడటం తప్పనిసరిగా మారింది. ముఖ్యంగా అమ్మాయిలు, వివాహం అనేది తమ వృత్తిపరమైన పురోగతిని అడ్డుకోకూడదని బలంగా నమ్ముతున్నారు. 30 ఏళ్లు వచ్చే వరకు వృత్తిలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంటున్నారు. కేవలం జీతం సంపాదించడం కాదు, తమకు, తమ భవిష్యత్ కుటుంబానికి సంపూర్ణ ఆర్థిక భద్రత కల్పించాలనే ఆలోచనతో పెళ్లిని వాయిదా వేస్తున్నారు. దీనికి తోడు, నేటి యువత వివాహం తర్వాత ప్రపంచ స్థాయి జీవన ప్రమాణాలను కోరుకుంటున్నారు. మెరుగైన ఇల్లు, ప్రయాణాలు, పిల్లలకు నాణ్యమైన విద్య అందించడం వంటి లక్ష్యాలను చేరుకోవడానికి సాధారణ ఆదాయం సరిపోవడం లేదు. ఉమ్మడి కుటుంబాల సంఖ్య తగ్గడం వల్ల, ఖర్చులను పంచుకునే అవకాశం కూడా తగ్గిపోయింది. ఈ నేపథ్యంలో, వివాహం చేసుకుని ఆర్థిక భారం పెంచుకోవడం కంటే, ముందుగా సొంత సంపాదనను పెంచుకోవడం, పొదుపు చేసుకోవడం ముఖ్యమని భావిస్తున్నారు. ఈ విధంగా ఆర్థిక స్వాతంత్ర్యం మరియు సురక్షితమైన భవిష్యత్తు కోసం పెళ్లిని ఆలస్యం చేయడం ఒక వ్యూహంగా మారింది.

మీరు అడిగినట్లుగా, 'వ్యక్తిగత స్వేచ్ఛ మరియు అనుభవాల ఆకాంక్ష' అనే అంశాన్ని రెండు పేరాగ్రాఫ్లుగా విభజించి, సరళమైన తెలుగులో కింద ఇస్తున్నాను:

**2. వ్యక్తిగత స్వేచ్ఛ, అనుభవాల ఆకాంక్ష**

వివాహానికి ముందు తమకు నచ్చిన విధంగా ప్రపంచాన్ని చూడాలని, నచ్చిన పనులు చేయాలని నేటి యువత కోరుకుంటోంది. పెళ్లి తర్వాత జీవిత భాగస్వామికి, కుటుంబానికి కట్టుబడి ఉండాల్సి వస్తుందనే భావన యువతలో బలంగా ఉంది. అందుకే, ముప్పై ఏళ్ల వరకు తమ వ్యక్తిగత అభిరుచులు, ఒంటరిగా విహారయాత్రలు (ప్రయాణాలు) చేయడం, స్నేహితులతో ఎక్కువ సమయం గడపడం వంటి వాటికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. పెళ్లి బంధం అనేది తమ స్వేచ్ఛకు మరియు తమ ఇష్టానుసారం జీవించడానికి అడ్డుగా ఉండే నిబంధనలతో కూడిన ఒక సంకెళ్లలా ఉండకూడదని ఆశిస్తున్నారు. తమకు నచ్చిన విధంగా మాత్రమే వ్యక్తిగత స్వేచ్ఛను కొనసాగించే విధంగా వివాహ బంధం ఉండాలని కోరుకుంటున్నారు.

నేటి తరంలో 'జీవితం యొక్క అనుభవాలు' అనే భావన పెరిగింది. పెళ్లి తరువాత పిల్లలు, గృహ నిర్వహణ వంటి బాధ్యతల కారణంగా తమ కలలు మరియు లక్ష్యాలు నెరవేర్చుకోలేకపోతామని యువత భయపడుతున్నారు. అందుకే, వివాహానికి ముందు తమకు నచ్చిన కొత్త విషయాలు నేర్చుకోవడం, ఉద్యోగంలో రిస్కులు తీసుకోవడం, ఇతర దేశాలకు వెళ్లి జీవించడం వంటి సాహసవంతమైన అనుభవాలను పూర్తి చేయాలని భావిస్తున్నారు. ఈ కారణం చేత కూడా, వారు తమ జీవితంలో పరిపక్వత వచ్చిందని లేదా తమకు కావాల్సిన అనుభవాలన్నీ పొందామని భావించిన తర్వాతే వివాహం వైపు అడుగులు వేస్తున్నారు.

**3. మానసిక ఆరోగ్యం, బాధ్యతల భారం**

నేటి యువత ఉద్యోగ ఒత్తిడి, నిరంతర పోటీ ప్రపంచం వంటి వాటితో ఇప్పటికే మానసికంగా అలసిపోతున్నారు. గంటల తరబడి పనిచేయడం, లక్ష్యాలను చేరుకోవడానికి నిరంతరం కష్టపడటం కారణంగా చాలా మంది యువత మానసిక ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. ఇలాంటి సమయంలో కొత్తగా కుటుంబ బాధ్యతలను, పెళ్లి తర్వాత జీవిత భాగస్వామి, వారి కుటుంబ సభ్యుల అంచనాలను భరించడానికి మానసికంగా సిద్ధంగా లేకపోవడం ఒక ప్రధాన కారణం. తమ ఒత్తిడిని తీర్చుకునే సమయం కూడా లేని స్థితిలో, వివాహం ద్వారా వచ్చే కొత్త భారాన్ని స్వీకరించడానికి వారు వెనుకాడుతున్నారు.గత తరంతో పోలిస్తే, ప్రస్తుత యువత మానసిక ఆరోగ్యం పట్ల ఎక్కువ శ్రద్ధ వహిస్తున్నారు. ఆందోళన లేదా ఒత్తిడి ఉన్నప్పుడు, దాన్ని పరిష్కరించుకోకుండా పెళ్లి వంటి పెద్ద నిర్ణయం తీసుకోవడం సరైంది కాదని భావిస్తున్నారు. అందుకే, తమ జీవితంపై సంపూర్ణ నియంత్రణ సాధించిన తర్వాతే, మానసికంగా ప్రశాంతంగా ఉన్నప్పుడే పెళ్లి చేసుకోవాలని చూస్తున్నారు. పెళ్లి తర్వాత వచ్చే ఆర్థిక, సామాజిక బాధ్యతలు తమ మానసిక ప్రశాంతతకు భంగం కలిగిస్తాయని భావించి, ఒత్తిడిని పెంచే ఏ నిర్ణయాన్ని అయినా వారు నిర్ణీత కాలం వరకు ఆలస్యం చేస్తున్నారు.



**కొత్త ట్రెండ్లు, పెరుగుతున్న భయాలు**

పెళ్లి ఆలస్యం కావడానికి మరియు దాని పట్ల ఆసక్తి తగ్గడానికి సమాజంలో ఇటీవల చోటు చేసుకుంటున్న కొన్ని కొత్త జీవనశైలి ట్రెండ్లు, భయాలు దోహదపడుతున్నాయి.

**1. సహజీవనం, డేటింగ్ సంస్కృతి**

సహజీవనం (కలిసి జీవించడం): పెళ్లి చేసుకోకుండానే, యువ జంటలు ఒకే ఇంట్లో కలిసి జీవించడానికి మొగ్గు చూపుతున్నారు. దీని ద్వారా వివాహ బంధంలోని బాధ్యతలు, చట్టపరమైన చిక్కులు లేకుండానే, ఒకరినొకరు పూర్తిగా అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇది పెళ్లి యొక్క తప్పనిసరి అనే భావనను తగ్గిస్తోంది.సహజీవనంలో, ఇద్దరూ తమ ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కాపాడుకుంటూ, ఇల్లు అద్దె, ఇతర ఖర్చులను పంచుకుంటారు. ఈ విధానం పరిశీలనా కాలంలా ఉపయోగపడుతుంది. ఒకవేళ బంధం విఫలమైతే, పెద్దగా సామాజిక లేదా చట్టపరమైన సమస్యలు లేకుండా విడిపోవచ్చనే భరోసా యువతకు లభిస్తోంది. ఇది వివాహానికి ప్రత్యామ్నాయంగా మారి, వివాహం వైపు అడుగు వేయడాన్ని ఆలస్యం చేస్తోంది.డేటింగ్ (పరిచయం, స్నేహం): వివాహానికి ముందు చాలా మందిని డేటింగ్ చేయడం ద్వారా తమకు తగినభాగస్వామిని ఎంచుకోవడానికి ఎక్కువ సమయం తీసుకుంటున్నారు. ఈ పద్ధతిలో బంధాలు త్వరగాఏర్పడటం, విడిపోవడం సాధారణంకావడంతో, దీర్ఘకాలిక బంధంపట్ల ఉన్న నమ్మకం తగ్గుతోంది.

నేటి సామాజిక మాధ్యమాలు మరియు డేటింగ్ యాప్ల ద్వారా త్వరగా, సులువుగా కొత్త పరిచయాలు ఏర్పడుతున్నాయి. ఈ అవకాశం పెరగడం వల్ల, యువత తమకు ఒకే భాగస్వామి సరిపోతాడని నమ్మలేకపోతున్నారు. ఎప్పుడూ మరింత మెరుగైన భాగస్వామి దొరుకుతారేమోననే అన్వేషణ కారణంగా, ఒక బంధానికి కట్టుబడి, పెళ్లి చేసుకునే నిర్ణయాన్ని ఆలస్యం చేస్తున్నారు. ఈ నిరంతర అన్వేషణ, దీర్ఘకాలిక బంధాల పట్ల అలసటను పెంచుతోంది.

**వివాహ సంబంధాల వైఫల్యాలు, నేరాలు:**

సమాజంలో ఇటీవల పెరుగుతున్న విడాకుల సంఖ్య చూసి, యువత పెళ్లి పట్ల భయాన్ని పెంచుకుంటున్నారు. గత తరంలో సర్దుకుపోయే ధోరణి ఉండేది, కానీ నేటి యువత తమ వ్యక్తిగత ఆనందం, అభిప్రాయాలకే ప్రాధాన్యత ఇస్తున్నారు. దాంతో చిన్న చిన్న విభేదాలు కూడా బంధాన్ని విచ్ఛిన్నం చేస్తున్నాయి. పెళ్లి తర్వాత విడిపోవాల్సి వస్తే, ఆర్థికంగా, న్యాయపరంగా, మానసికంగా ఎదురయ్యే చిక్కులు, పిల్లల భవిష్యత్తుపై పడే ప్రభావం గురించి ఆలోచించి వివాహాన్ని వాయిదా వేస్తున్నారు.

మరోవైపు, ఇటీవల వార్తల్లో వస్తున్న నేరాలు కూడా యువతలో భయాన్ని పెంచుతున్నాయి. స్నేహితులు (బాయ్ఫ్రెండ్), స్నేహితురాళ్ళు (గర్ల్ఫ్రెండ్), భార్యలు, భర్తల మధ్య ఘర్షణలు తీవ్ర రూపం దాల్చి హత్యల వరకు వెళ్తున్న సంఘటనలు చాలా వింటున్నాం. అనుమానం, ఆస్తి వివాదాలు, అహం వంటి వాటి కారణంగా, వైవాహిక బంధం సురక్షితం కాదనే భావన యువతలో పెరుగుతోంది.

ఈ నేరాలు కేవలం వివాహ వ్యవస్థను మాత్రమే కాకుండా, ప్రేమ, నమ్మకం అనే సామాజిక విలువలను కూడా దెబ్బతీస్తున్నాయి. సహజీవనం లేదా వివాహంలో ఉన్నప్పుడు భాగస్వామి ద్వారా మోసపోవడం, శారీరక లేదా మానసిక హింసకు గురికావడం లేదా ప్రాణాలకే ముప్పు రావడం వంటి వార్తలు చూసిన యువత, అసలు ఎటువంటి బంధానికి కట్టుబడి ఉండకపోవడమే మంచిదని భావిస్తున్నారు. ఈ భయం కారణంగా, వారు తమ వ్యక్తిగత సురక్షితానికే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు.

దీనివల్ల, వివాహానికి ముందు భాగస్వామిని ఎంచుకోవడంలో ఎక్కువ సమయం తీసుకోవడం, ఎక్కువ పరిశోధన చేయడం జరుగుతోంది. కానీ, చివరికి ఏ బంధమూ శాశ్వత భద్రత ఇవ్వదని గ్రహించి, 30 ఏళ్లు దాటినా, నిర్ణయం తీసుకోలేక ఆలస్యం చేస్తున్నారు. ఈ విధంగా, మీడియాలో విస్తృతంగా ప్రచారమవుతున్న ఘోరమైన నేరాలు కూడా ఆలస్య వివాహాలకు, వివాహం పట్ల ఆసక్తి తగ్గడానికి ప్రధాన కారణమవుతున్నాయి.

**ఆలస్య వివాహాల పర్యవసానాలు:**

ఆలస్యంగా వివాహం చేసుకోవడం లేదా వివాహం చేసుకోకుండా ఉండటం వల్ల వ్యక్తిగత స్వేచ్ఛ లభించినా, ఇది సమాజంపై అనేక ప్రతికూల ప్రభావాలను చూపుతోంది. ఈ ధోరణి భారతీయ సమాజంలో కొన్ని తీవ్రమైన సామాజిక సంక్షోభాలకు దారి తీస్తోంది.

**కుల సమస్యలు మరియు అంచనాల భారం**

పెళ్లి ఆలస్యం అవుతున్న కొద్దీ, కుల సమస్యలు మరింత జటిలమవుతున్నాయి. ఒక నిర్దిష్ట వయసు దాటిన తర్వాత తమ కులం లేదా మతం లో సరిపోయే భాగస్వామిని కనుగొనడం కష్టమవుతోంది. ముఖ్యంగా తల్లిదండ్రులు ఇంకా సాంప్రదాయ పద్ధతిలోనే సంబంధాలు వెతకడం వల్ల, పెళ్లి వయసు దాటిన యువతకు సరైన భాగస్వామి దొరకడం లేదు. అదనంగా, ఆలస్యంగా పెళ్లి చేసుకుంటున్న యువతలో అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. వారు తమ కెరీర్లో స్థిరపడటం వల్ల, తమకు కాబోయే భాగస్వామి కూడా అంతకు మించిన ఆదాయం, అందం, వ్యక్తిత్వం కలిగి ఉండాలని కోరుకుంటున్నారు. ఈ అవాస్తవమైన అంచనాల కారణంగా, ఎంపిక మరింత కష్టంగా మారి, పెళ్లిని పూర్తిగా నిరాకరించే పరిస్థితి వస్తోంది.

సామాజిక వ్యవస్థపై ప్రభావం

వివాహం అనేది కేవలం ఇద్దరు వ్యక్తుల కలయిక మాత్రమే కాదు, కుటుంబ వ్యవస్థకు, సామాజిక నియంత్రణకు పునాది. ఎక్కువ మంది పెళ్లి చేసుకోకుండా ఉంటే, కుటుంబ వ్యవస్థ బలహీనపడుతుంది. కుటుంబ విలువలు, పెద్దలను గౌరవించడం వంటి సంస్కృతులు రాబోయే తరాలకు అందడంలో అడ్డంకులు ఏర్పడతాయి. అలాగే, వివాహ బంధంలోకి రానివారు సామాజికంగా నిలకడగా ఉండరనే భావన సమాజంలో ఉంది. ఈ మొత్తం ధోరణి భారతీయ సంస్కృతి, జనాభా నిర్మాణం మరియు సామాజిక స్థిరత్వంపై దీర్ఘకాలికంగా ప్రతికూల ప్రభావాలు చూపుతుంది.

భారతదేశంలో ఆలస్యంగా వివాహం చేసుకోవడం అనేది కేవలం వ్యక్తిగత ఎంపిక మాత్రమే కాదని, ఇది సామాజిక, ఆర్థిక మరియు జనాభా పరమైన అనేక సమస్యలకు మూలమని స్పష్టమవుతోంది. యువత కోరుకుంటున్న కెరీర్ స్థిరత్వం మరియు స్వాతంత్ర్యం ముఖ్యమైనవే అయినా, దాని పర్యవసానంగా సంతానోత్పత్తి రేటు పడిపోవడం, కుటుంబ వ్యవస్థ బలహీనపడటం, సామాజిక ఒంటరితనం పెరగడం వంటి అంశాలు సమాజానికి సవాళ్లు విసురుతున్నాయి. ఈ ధోరణి కొనసాగితే, భవిష్యత్తులో దేశం వృద్ధుల సంఖ్య పెరిగి, కార్యనిర్వాహక యువశక్తి కొరతతో ఆర్థికంగా ఇబ్బందులు పడే ప్రమాదం ఉంది. కాబట్టి, యువత యొక్క వ్యక్తిగత ఆకాంక్షలకు మరియు సామాజిక బాధ్యతకు మధ్య సమతుల్యం సాధించడంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

**తేజస్విని - హైదరాబాద్**

## మానసిక, సామాజిక ఒంటరితనం



చాలా మంది యువత పెళ్లి చేసుకోకుండా ఉండటానికి లేదా ఆలస్యం చేయడానికి గల కారణాలు ఏమైనప్పటికీ, ఒక వయసు దాటిన తర్వాత వారు సామాజిక ఒంటరితనానికి లోనవుతున్నారు. స్నేహితులు, తోటి ఉద్యోగులు వివాహం చేసుకుని తమ కుటుంబ జీవితంతో బిజీగా ఉన్నప్పుడు, వీరు ఒంటరిగా మిగిలిపోతున్నారు. ఉమ్మడి కుటుంబాల వ్యవస్థ కనుమరుగు అవుతున్న ఈ రోజుల్లో, వృద్ధాప్యంలో ఆధారం కోల్పోయే ప్రమాదం ఉంది. అదనంగా, పెళ్లి చేసుకోని వారి పట్ల సమాజంలో, బంధువుల్లో ప్రశ్నించే ధోరణి మరియు విమర్శలు పెరుగుతాయి. ఈ రకమైన సామాజిక ఒత్తిడి కారణంగా వారు మానసికంగా మరింత కృంగిపోయే అవకాశం ఉంది.

## తగ్గిపోతున్న సంతానోత్పత్తి రేటు



ఆలస్య వివాహాల యొక్క అత్యంత తీవ్రమైన పర్యవసానం సంతానోత్పత్తి రేటు తగ్గిపోవడం. యువత 30 ఏళ్లు దాటిన తర్వాత వివాహం చేసుకుంటుండటం వలన, వారికి పిల్లలను కనే సమయం మరియు అవకాశం తగ్గిపోతోంది. స్త్రీ, పురుషులిద్దరికీ 30 ఏళ్ల తర్వాత సంతాన సమస్యలు పెరిగే అవకాశం ఉంటుంది. ఒకవేళ పిల్లలు పుట్టినా, ఒకరిద్దరికే పరిమితం అవుతున్నారు. దీని ఫలితంగా, దేశ జనాభాలో యువత సంఖ్య తగ్గిపోయి, వృద్ధుల సంఖ్య పెరుగుతోంది. భవిష్యత్తులో దేశ ఆర్థిక వ్యవస్థకు పనిచేసే యువశక్తి కొరత ఏర్పడి, తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉంది.

"ఒక అడుగు దూరంలో చరిత్ర"

# తొలి ప్రపంచకప్ కోసం భారత్ సన్నద్ధం!



భారత మహిళల జట్టు.. తమ 47 ఏళ్ల చిరకాల స్వప్నాన్ని నెరవేర్చుకునేందుకు అడుగు దూరంలో నిలిచింది. ఐసీసీ మహిళల ప్రపంచకప్-2025 ఫైనల్లో ఆదివారం సౌతాఫ్రికాతో తలపడేందుకు భారత్ సిద్ధమైంది. ఈ మ్యాచ్లో ఎలాగైనా గెలిచి తొలి ప్రపంచకప్ టైటిల్ను ముద్దాడాలని హర్మన్ సేన ఉవ్విళ్లూరుతోంది. అయితే ఈసారి మనం మహిళల క్రికెట్లో సరికొత్త వరల్డ్ ఛాంపియన్ చూడబోతున్నాము. ఎందుకంటే, భారత్ కానీ, దక్షిణాఫ్రికా కానీ ఇప్పటివరకు మహిళల వన్డే ప్రపంచకప్ ట్రోఫీని ఒక్కసారి కూడా గెలవలేదు. తొలి సెమీఫైనల్లో ఇంగ్లండ్ను ఓడించి సౌతాఫ్రికా ఫైనల్కు చేరగా.. రెండో సెమీఫైనల్లో ఆస్ట్రేలియాను చిత్తు చేసి టీమిండియా ముచ్చటగా మూడోసారి తుది పోరుకు అర్హత సాధించింది. అయితే సెమీస్లో భారత అమ్మాయిల జట్టు రికార్డు విజయం సాధించినప్పటికి.. ఫైనల్కు ముందు సరిదిద్దుకోవాల్సిన తప్పులు కొన్ని ఉన్నాయి.

**ఫీల్డింగ్ మారుతుందా?**

ఈ మెగా టోర్నీలో టీమిండియా బ్యాటింగ్ పరంగా మెరుగైన ప్రదర్శన చేస్తున్నప్పటికి.. ఫీల్డింగ్, బౌలింగ్లో మాత్రం తీవ్ర నిరాశపరుస్తోంది. భారత జట్టు ఫీల్డింగ్ మ్యాచ్కు మ్యాచ్కు దిగజారుతోంది. ఈ టోర్నమెంట్లో భారత్ ఇప్పటివరకు 18 క్యాచ్లు జారవిడిచింది. అత్యధిక క్యాచ్లు విడిచిపెట్టిన జాబితాలో హర్మన్ సేన అగ్రస్దానంలో నిలిచింది.ఆసీస్తో సెమీస్లో హర్మన్ ప్రీత్ కౌర్ సైతం సునాయస క్యాచ్ను జారవిడించింది. మిస్ఫీల్డ్స్, ఓవర్ త్రోల రూపంలో మన అమ్మాయిల జట్టు భారీగా పరుగులు సమర్పించుకుంటుంది. ఈ ఈవెంట్లో ఇప్పుటివరకు భారత్ మొత్తం 74 మిస్ఫీల్డ్స్ (అన్ని జట్లలో అత్యధికం) చేశారు. 6 ఓవర్త్రోలు కూడా ఉన్నాయి. సెమీస్లో మిస్ఫీల్డ్స్, ఓవర్ త్రోల ద్వారానే భారత్ 22 అదనపు పరుగులు ఇచ్చింది. కనీసం ఫైనల్ మ్యాచ్లో భారత్ మెరుగైన ఫీల్డింగ్ ప్రదర్శన చేయాలని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.

**డెత్ బౌలింగ్ కష్టాలు..**

బౌలింగ్ విభాగంలో కూడా భారత్ చాలా బలహీనంగా కన్పిస్తోంది. ఆసీస్తో జరిగిన సెమీఫైనల్లో ఒక్క శ్రీ చరణి మినహా మిగితా బౌలర్లంతా తేలిపోయారు. ఆఖరికి దీప్తి శర్మ వంటి స్టార్ స్పిన్నర్ సైతం భారీగా పరుగులు సమర్పించుకుంది.రేణుకా సింగ్ వంటి స్టార్ పేసర్ జట్టులో ఉన్నప్పటికి ఆరంభంలో పిచ్ స్వింగ్కు అనుకూలించకపోతే ఆమె ఒక సాధారణ బౌలర్గా మారిపోతుంది. అంతేకాకుండా సెమీఫైనల్లో హర్లీన్ డియోల్ వంటి స్టార్ బ్యాటర్ను పక్కన పెట్టిమరి రాధా యాదవ్ను తీసుకొచ్చారు. కానీ ఆమె కూడా ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయారు. క్రాంతి గౌడ్ యువ ఫాస్ట్ బౌలర్ ఆడపదడప ప్రదర్శనలు చేస్తున్నప్పటికి.. ఫైనల్ వంటి హైవోల్టేజ్ మ్యాచ్లో ఎలా రాణిస్తుందో వేచి చూడాలి. ఇక భారత జట్టులో డెత్ బౌలింగ్ లేమి స్పష్టంగా కన్పిస్తోంది.భారత జట్టులో డెత్ ఓవర్లలో కట్టడి చేయగలిగే బౌలర్లే లేరు. రేణుకా గానీ, గౌడ్ గానీ డెత్ బౌలర్లు కాదు. దీప్తి శర్మపైనే అతిగా ఆధారపడటం ఒక పెద్ద సమస్యగా మారింది. లీగ్ దశలో సౌతాఫ్రికాతో జరిగిన మ్యాచ్లో ఈ విషయం తేటతెల్లమైంది. 251 పరుగుల లక్ష్య చేధనలో సఫారీలు 81/5 తో కష్టాల్లో ఉన్నప్పటికీ.. భారత్ బౌలర్లు మాత్రం వారిని ఆలౌట్ చేయడంలో విఫలమయ్యారు. దీంతో ఆ మ్యాచ్లో భారత్ అనుహ్య ఓటమి చవిచూడాల్సి వచ్చింది. మరి ఇప్పుడు ఫైనల్లో అదే సౌతాఫ్రికాపై మన బౌలర్లు ఎలా రాణిస్తారో చూడాలి. బౌలింగ్, ఫీల్డింగ్లో భారత్ మెరుగ్గా రాణిస్తే తొలి వరల్డ్కప్ టైటిల్ను సొంతం చేసుకోవడం ఖాయమనే చెప్పాలి. ఇక బ్యాటింగ్లో యువ ఓపెనర్ షెఫాలీ వర్మ బ్యాట్ ఝుళిపించాల్సి ఉంది. రెగ్యూలర్ ఓపెనర్ ప్రతీక రావల్ గాయం కారణంగా టోర్నీ నుంచి వైదొలగడంతో షెఫాలీకి అవకాశం లభించింది. కానీ ఆసీస్తో జరిగిన సెమీఫైనల్లో ఆమె కేవలం 10 పరుగులు మాత్రమే చేసి ఔటైంది.అదేవిధంగా లీగ్ దశలో దుమ్మలేపిన స్మృతి మంధాన కీలకమైన ఫైనల్లో తన బ్యాట్కు పనిచెప్పాలి. ఆమె కూడా సెమీస్లో విఫలమైంది. మిడిలార్డర్లో రోడ్రిగ్స్, హర్మన్ వంటి ప్లేయర్లు మరోసారి చెలరేగాల్సిన అవసరముంది.



# దబాంగ్ ఢిల్లీ దుమ్మురేపింది - రెండోసారి పీకేఎల్ చాంపియన్




చాంపియన్ దబాంగ్ ఢిల్లీ (PC: PKL)

ప్రొ కబడ్డీ లీగ్ (PKL)-12వ సీజన్లో దబాంగ్ ఢిల్లీ కేసీ విజేతగా అవతరించింది. ఢిల్లీలోని త్యాగరాజ్ ఇండోర్ స్టేడియంలో శుక్రవారం ఉత్కంఠగా సాగిన ఫైనల్ మ్యాచ్లో 31-28 తేడాతో టేబుల్ టాపర్ పుణెరి పల్టన్ (Dabang Delhi Beat Puneri Paltan)ను ఓడించింది. ఫలితంగా ఆషు మాలిక్ కెప్టెన్సీలోని ఢిల్లీ రెండోసారి పీకేఎల్ టైటిల్ అందుకుంది.

**అరుదైన ఘనత**

గతంలో ఎనిమిదో సీజన్లో ఢిల్లీ ట్రోఫీ నెగ్గిన విషయం తెలిసిందే. ప్రస్తుత హెడ్ కోచ్ జోగిందర్ నర్వాల్ అప్పుడు ఆ జట్టుకు కెప్టెన్గా ఉండటం విశేషం. తద్వారా పీకేఎల్లో కెప్టెన్గా, హెడ్కోచ్గా టైటిల్ గెలిచిన రెండో వ్యక్తిగా జోగిందర్ నిలిచాడు.ఇక పుణెరి పల్టన్తో ఆద్యంతం ఉత్కంఠగా సాగిన ఫైనల్ మ్యాచ్లో ఢిల్లీ రైడర్ నీరజ్ నర్వాల్ ఎనిమిది పాయింట్లతో సత్తా చాటగా.. అజింక్య పవార్ ఆరు పాయింట్లతో రాణించాడు. మరోవైపు, పుణెరి పల్టన్ తరఫున ఆదిత్య షిండే సూపర్ టెన్ సాధించినా.. అభినేష్ నాడరాజన్ నాలుగు ట్యాకిల్ పాయింట్లతో మెప్పించినా ఫలితం లేకుండా పోయింది.మరి ప్రొ కబడ్డీ లీగ్ 12వ సీజన్ విజేత, రన్నరప్పుకు దక్కే ప్రైజ్మనీ, ఈ సీజన్లో వివిధ విభాగాల్లో అవార్డులు గెలుచుకున్న ప్లేయర్లు ఎవరో తెలుసుకుందామా?

**ప్రైజ్మనీ ఎంతంటే?**

విజేత దబాంగ్ ఢిల్లీ కేసీకి దక్కే ప్రైజ్మనీ- రూ. 3 కోట్లు
రన్నరప్ పుణెరి పల్టన్కు దక్కే ప్రైజ్మనీ- రూ. 1.8 కోట్లు

**వివిధ అవార్డులు గెలిచిన ఆటగాళ్లు**

మోస్ట్ వాల్యుబుల్ ప్లేయర్- ఫజల్ అత్రాచలీ (దబాంగ్ ఢిల్లీ)
బెస్ట్ రైడర్ : అయాన్ లోహచబ్ (పట్నా పైరేట్స్)- 316 రైడింగ్ పాయింట్లు
బెస్ట్ డిఫెండర్ : నవదీప్ (పట్నా పైరేట్స్)- 73 టాకిల్ పాయింట్లు
మషాల్ స్పోర్ట్స్ న్యూ యంగ్ ప్లేయర్: దీపక్ శంకర్ (బెంగళూరు బుల్స్)

**పీకేఎల్-12 ఫైనల్ సాగిందిలా..**

ఈ సీజన్లో గత మ్యాచ్లలో రాణించినట్లుగానే తుదిపోరులోనూ అస్లాం ఇనాందార్, ఆషు మాలిక్ తమ జట్లకు తొలి పాయింట్లు అందించారు. ఆ తర్వాత నీరజ్ నర్వాల్ బాధ్యత తీసుకుని.. ఒక డబుల్-పాయింట్ రైడ్.. ఒక ట్యాకిల్తో ఢిల్లీకి ఆరంభంలోనే నాలుగు పాయింట్ల ఆధిక్యాన్ని సంపాదించిపెట్టాడు. అయితే, పుణెరి పల్టన్ ఆ ఒత్తిడికి లొంగలేదు. గౌరవ్ ఖత్రీ రెండు సూపర్ టాకిల్స్ సాధించి.. స్కోర్ల మధ్య తేడాను ఒక పాయింట్కు తగ్గించాడు. ఇరు జట్లు డూ -ఆర్ -డై వ్యూహాన్ని అనుసరించడంతో ఆట కాస్త నెమ్మదించింది. ఈ దశలో అజింక్య పవార్, తొలి పది నిమిషాలు ముగిసే సమయానికి దబాంగ్ ఢిల్లీకి రెండు పాయింట్ల ఆధిక్యాన్ని నిలబెట్టాడు. ఆపై, అనేష్ పల్టన్కు మూడో సూపర్ టాకిల్ నమోదు చేయడంతో, ఆట మళ్లీ ఒక పాయింట్ తేడాకు వచ్చింది. కానీ, 15వ నిమిషంలో అజింక్ పవార్ అద్భుత ఆటతో ప్రత్యర్థిని ఆలౌట్ చేసిన ఢిల్లీ ఆరు పాయింట్ల ఆధిక్యంతో మళ్లీ ముందంజ వేసింది. సొంత గడ్డపై ఆడుతున్న ఢిల్లీ నీరజ్ నర్వాల్ సూపర్ రైడ్తో తమ ఆధిపత్యాన్ని మరింత పెంచుకుని, ఆధిక్యాన్ని ఎనిమిది పాయింట్లకు పెంచుకుంది. పుణెరి కూడా పంకజ్ మోహితే ట్యాకిల్, ఆదిత్య షిండే డబుల్ -పాయింట్ రైడ్తో దీటుగా స్పందించి అంతరాన్ని కాస్త తగ్గించింది. అయితే, అజింక్య పవార్ వెంటనే మరో మల్టీ -పాయింట్ రైడ్తో జోరు చూపడంతో దబాంగ్ ఢిల్లీ 20-14 స్కోరుతో తొలి అర్ధభాగాన్ని ముగించింది. రెండో అర్ధభాగంలో ఇరు జట్లూ నెమ్మదిగా ఆడాయి. దబాంగ్ ఢిల్లీ తమ ఆధిక్యాన్ని కాపాడుకోవడానికి ప్రయత్నించింది. పుణెరి పల్టన్ కూడా దూకుడు ప్రదర్శించకుండా, తమ డిఫెన్స్, డూ -ఆర్ -డై వ్యూహంపై ఆధారపడి తిరిగి ఆటలోకి రావడానికి ప్రయత్నించింది. ఈ క్రమంలో గుర్దీప్ రెండు ట్యాకిల్స్ సాధించి లోటును నాలుగు పాయింట్లకు తగ్గించాడు. కానీ, దబాంగ్ ఢిల్లీ ఓ సూపర్ టాకిల్తో తన ఆధిక్యాన్ని 24-18కి పెంచుకుంది. స్టార్ రైడర్ ఆషు మాలిక్ ఓ పాయింట్ రాబట్టగా..అనురాగ్ చేసిన సూపర్ ట్యాకిల్తో దబాంగ్ ఢిల్లీ భారీ విజయం దిశగా దూసుకెళ్లింది.అయితే, చివరి నిమిషాల్లో పుణెరి పల్టన్ అంత తేలిగ్గా తలొగ్గలేదు. అమాన్ చేసిన ట్యాకిల్, ఆదిత్య షిండే వరుస రైడ్ పాయింట్లతో కీలక దశలో ఢిల్లీని ఆలౌట్ చేసింది. దీంతో మరో మూడు నిమిషాల్లో ఆట ముగుస్తుందనగా 25%-%28తో నిలిచి మ్యాచ్లో మరింతను పెంచింది. ఆపై ఆదిత్య షిండే అంతరాన్ని ఒక్క పాయింట్కు తగ్గించాడు, కానీ, ఢిల్లీ ఆటగాడు నీరజ్ నర్వాల్ మెరుపు రైడ్తో తమ ఆధిక్యాన్ని మూడు పాయింట్లకు పెంచాడు.ఆదిత్య షిండే మరో రెండు -పాయింట్ల రైడ్తో తన సూపర్ టెన్ పూర్తి చేసుకున్నాడు. చివరి నిమిషంలోకి అడుగుపెట్టేసరికి ఇరు జట్ల మధ్య కేవలం ఒక పాయింట్ మాత్రమే తేడా ఉంది. ఈ కీలక సమయంలో, ఫజెల్ అత్రాచలి తన అనుభవాన్ని ఉపయోగించి ఆదిత్య షిండేను ట్యాకిల్ చేసి, ఈ మ్యాచ్లో తన తొలి పాయింట్ను సాధించాడు. ఈ ట్యాకిల్తోనే దబాంగ్ ఢిల్లీ సొంత మైదానంలో రెండోసారి ట్రోఫీని కైవసం చేసుకుంది.

**PKL పన్నెండు సీజన్ల విజేతల జాబితా**

సీజన్ 1: జైపూర్ పింక్ పాంథర్స్
సీజన్ 2: యు ముంబా
సీజన్ 3: పట్నా పైరేట్స్
సీజన్ 4: పట్నా పైరేట్స్
సీజన్ 5: పట్నా పైరేట్స్
సీజన్ 6: బెంగళూరు బుల్స్
సీజన్ 7: బెంగాల్ వారియర్స్
సీజన్ 8: దబాంగ్ ఢిల్లీ కేసీ
సీజన్ 9: జైపూర్ పింక్ పాంథర్స్
సీజన్ 10: పుణెరి పల్టన్
సీజన్ 11: హర్యానా స్టీలర్స్
సీజన్ 12: దబాంగ్ ఢిల్లీ కేసీ

గోవాలో చెస్ మహాసంగ్రామం

# భారత గ్రాండ్‌మాస్టర్‌ల సవాల్

పన్జిమ్ (గోవా): సొంతగడ్డపై జరిగే చెస్ ప్రపంచకప్లో హేమాహేమీలతో పావులు కదిపేందుకు భారత గ్రాండ్మాస్టర్లు సిద్ధమయ్యారు. తెలంగాణ స్టార్ అర్జున్ ఇరిగేశి, తమిళనాడు మేటి ఆటగాడు ఆర్.ప్రజ్ఞానంద సహా పలువురు ఆతిథ్య ఆటగాళ్లు ప్రపంచ దిగ్గజాలను ఢీకొట్టేందుకు సై అంటున్నారు. ప్రస్తుత ప్రపంచ చాంపియన్ దొమ్మరాజు గుకేశ్ కూడా ఈ మెగా టోర్నీ బరిలోకి దిగాడు. అయితే దశాబ్దంపైగా ప్రపంచ చెస్ను ఏలిన చదరంగ రారాజు మాగ్నస్ కార్ల్సన్ (నార్వే), అమెరికన్ స్టార్లు హికరు నకమురు, ఫాబియానో కరువానా ఈ టోర్నీకి గైర్హాజరు అవుతున్నారు. ఇక టోర్నీ విషయానికొస్తే ఇది ఆషామాషీ ప్రపంచకప్ కాదు. తదుపరి ప్రపంచ చాంపియన్కు క్వాలిఫయింగ్ టోర్నీగా పేర్కొనవచ్చు. వచ్చే ఏడాది జరగబోయే ఫిడే క్యాండిడేట్స్ టోర్నమెంట్కు ఈ టోర్నీ ద్వారా ముగ్గురు అర్హత సాధిస్తారు. ఈ ముగ్గురిలో ఒకరు ప్రస్తుత చాంపియన్ గుకేశ్తో టైటిల్ కోసం ఢీ కొంటాడు. సుమారు 80 దేశాలకు చెందిన 206 మంది టాప్ చెస్ ప్లేయర్లు పోటీపడేందుకు గోవా చేరుకున్నారు. నాలుగు వారాల పాటు జరిగే ఈ టోర్నీలో భారత ఆటగాళ్లంతా ప్రపంచ చాంపియన్లు గుకేశ్ (పురుషులు), దివ్య దేశ్ముఖ్ (మహిళలు)లే స్ఫూర్తిగా బరిలోకి దిగుతున్నారు. వెటరన్ స్టార్ పెంటేల హరికృష్ణ, అనుభవజ్ఞుడైన విదిత్ గుజరాతీలతో పాటు యువ సంచలనాలు నిహాల్ సరీన్, అరవింద్ చిదంబరంలు సైతం ప్రపంచ దిగ్గజాలకు సవాళ్లు విసరనున్నారు. సొంతగడ్డపై జరుగుతున్న ఈ టోర్నీలో కొత్తగా 24 మంది భారత ఆటగాళ్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు, సంచలన ఫలితాలు సాధించేందుకు ఉవ్విళ్లూరుతున్నారు.

గుకేశ్ ప్రపంచ చాంపియన్ కావడంతో గెలిచినా పెద్దగా ఒరిగేదేమీ లేదు. అతను ఎలో రేటింగ్ను మెరుగు పర్చుకునేందుకే బరిలోకి దిగుతున్నాడు. అర్జున్, ప్రజ్ఞానందలు మాత్రం క్యాండిడేట్స్ టోర్నీపై గంపెడాశలతో ఉన్నారు. ఇంకా ఈ టోర్నీలో డచ్ సూపర్స్టార్ అనిశ్ గిరి, జర్మనీ టాప్ ప్లేయర్ విన్సెంట్ కీమర్, ఉజ్బెకిస్తాన్ గ్రాండ్మాస్టర్ నొదిర్బెక్ అబ్దుసత్తొరొవ్ల సైతం క్యాండిడేట్స్ టోర్నీ లక్ష్యంగా పైఎత్తులు వేసేందుకు సిద్ధమయ్యారు.




**టోర్నీ కథా కమామీషు...**

టోర్నీ మొత్తం ప్రైజ్మనీ రూ. 17.75 కోట్లు (2 మిలియన్ డాలర్లు). ఇందులో విజేతగా నిలిచిన చాంపియన్కు భారత దిగ్గజం, ప్రపంచ మాజీ చాంపియన్ ఆనంద్ పేరిట 'విశ్వనాథన్ ఆనంద్ కప్' అందజేస్తారు. ఎనిమిది రౌండ్ల పాటు మ్యాచ్లు జరుగుతాయి. ఒక్కో మ్యాచ్లో రెండు క్లాసికల్ గేమ్లు నిర్వహిస్తారు. ఇందులో స్కోరు సమమైతే మూడో రోజు ర్యాపిడ్, బ్లిట్జ్లో జరిగే టైబ్రేకర్లతో విజేతను ఖరారు చేస్తారు. మొత్తం 206 మంది ప్లేయర్లలో ప్రపంచ ర్యాంకింగ్స్ ఆధారంగా టాప్-50లో ఉన్న గ్రాండ్మాస్టర్లంతా నేరుగా రెండో రౌండ్లోకి ప్రవేశిస్తారు. మిగిలిన 156 మంది తొలిరౌండ్ నుంచి ఆడాల్సివుంటుంది. వీరి నుంచి 78 మంది రెండో రౌండ్కు అర్హత సాధించడం ద్వారా మొత్తం 128 మంది ఆటగాళ్లతో రెండో రౌండ్ నుంచి రసవత్తర సమరం జరుగుతుంది.

బోపన్నకు వీడ్కోలు

# 20 ఏళ్ల టెన్నిస్ ప్రయాణానికి ముగింపు



భారత టెన్నిస్ దిగ్గజం, రెండుసార్లు గ్రాండ్స్లామ్ విజేత రోహన్ బోపన్న ప్రొఫెషనల్ టెన్నిస్కు వీడ్కోలు పలికాడు. 45 ఏళ్ల బోపన్న సోషల్ మీడియా మీడియా వేదికగా తన నిర్ణయాన్ని వెల్లడించాడు. "ఇది కేవలం వీడ్కోలు మాత్రమే.. ముగింపు కాదు. నా జీవితానికి అర్థాన్ని ఇచ్చిన ఈ ఆటను నేను ఎలా వదులుకోగలను? నా 20 ఏళ్ల ప్రయాణంలో ఎన్నో అద్భుతమైన జ్ఞాపకాలు ఉన్నాయి. అయితే నా రాకెట్ను పక్కటన పెట్టాల్సిన సమయం అసన్నమైంది. ప్రొఫెషనల్ టెన్నిస్కు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాను. బరువెక్కిన హృదయంతో ఈ నోట్ రాశాను. కర్ణాటకలోని కూర్గ్ అనే చిన్న పట్టణం నుంచి నా జర్నీని ప్రారంభించి.. ప్రపంచంలోని అతిపెద్ద వేదికలపై ఆడటం నాకు దక్కిన అరుదైన గౌరవంగా భావిస్తున్నాను. నా ఈ సుదీర్ఘ ప్రయాణంలో మద్దతుగా నిలిచిన తల్లిదండ్రులకు, కోచ్లకు, అభిమానులు ఆల్ ఇండియా టెన్నిస్ అసోసియేషన్ను ధన్యవాదాలు" అని తన రిటైర్మెంట్ నోట్లో పేర్కొన్నాడు. బోపన్న చివరిసారిగా పారిస్ మాస్టర్స్ 1000 టోర్నమెంట్లో కజకిస్తాన్కు చెందిన అలెగ్జాండర్ బుబ్లిక్తో కలిసి ఆడారు. అయితే ఈ జోడీ రౌండ్ ఆఫ్ 32 మ్యాచ్లో జాన్ పీర్స్- జేమ్స్ ట్రేసీ చేతిలో 5-7, 6-2, 10-8 తేడాతో ఓడిపోయింది.రోహన్ తన కెరీర్లో ఎన్నో ఘనతలు అందుకున్నాడు. 43 ఏళ్ల వయసులో ఆస్ట్రేలియన్ ఓపెన్ 2024 (Australian Open 2024) డబుల్స్లో విజేతగా నిలిచి సరికొత్త చరిత్ర సృష్టించాడు. రోహన్కు ఇదే తొలి గ్రాండ్స్లామ్ టైటిల్. తద్వారా తిపెద్ద వయసులో గ్రాండ్స్లామ్ టైటిల్ గెలుచుకున్న టెన్నిస్ ప్లేయర్గా బోపన్న రికార్డులకెక్కాడు.2017 ఫ్రెంచ్ ఓపెన్లో గాబ్రియల్ డబ్రోస్కీ (కెనడా)తో కలిసి మిక్స్ డబుల్స్ టైటిల్ దక్కించుకున్నాడు. టూర్ స్థాయి డబుల్స్ టైటిళ్లు 26 నెగ్గాడు. ఏటీపీ మాస్టర్స్ 1000 టైటిళ్లు ఆరు గెలిచాడు.

# పంత్ హాఫ్ సెంచరీతో ఆశలు సజీవం!




బెంగళూరు: ఇండియా-ఎ, దక్షిణాఫ్రికా-ఎ మధ్య జరుగుతున్న తొలి అనధికారిక టెస్టులో మూడో రోజు ఆట ముగిసింది. 275 పరుగుల లక్ష్యఛేదనలో ఆట ముగిసే సమయానికి ఇండియా-ఎ 119/4తో నిలిచింది. రిషభ్ పంత్ (64లిబీ 81 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సు) హాఫ్ సెంచరీ సాధించాడు. పంత్కుతోడుగా ఆయుష్ బదోని (0లి) క్రీజులో ఉన్నాడు. సాయి సుదర్శన్ (12), ఆయుష్ మాత్రే (6), దేవ్దత్ పడిక్కల్ (5) విఫలమవడంతో భారత్ 32 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో రజత్ పటిదార్ (28)తో కలిసి కెప్టెన్ పంత్ (%=అంప్తుఎప్త్ర ్ఖుత్%) ఇన్నింగ్స్ను ముందుకు నడిపించాడు. ఈ జోడీ నాలుగో వికెట్కు 87 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది. మరికాసేపట్లో ఆట ముగుస్తుందనగా.. పటిదార్ ఔటయ్యాడు. ఇంకా ఒక్క రోజు ఆట మిగిలివున్న ఈ మ్యాచ్లో ఇండియా-ఎ విజయానికి 156 పరుగులు అవసరం.అంతకుముందు రెండో ఇన్నింగ్స్ ఓవర్నైట్ స్కోరు 30/0తో శనివారం ఆటను కొనసాగించిన దక్షిణాఫ్రికా-ఎ 199 రన్స్కు ఆలౌటైంది.లెసెగో సెనోక్వానే (37), జుబైర్ హంజా (37) టాప్ స్కోరర్లు. ఇండియా-ఎ బౌలర్లలో తనుష్ కొటియన్ (4/26), అంశుల్ కాంబోజ్ (3/39) సత్తాచాటారు. గుర్నూర్ బ్రార్ 2, మానవ్ సుతార్ ఒక వికెట్ పడగొట్టారు. తొలి ఇన్నింగ్స్లో దక్షిణాఫ్రికా-ఎ 309, ఇండియా-ఎ 234 పరుగులకు ఆలౌటయ్యాయి.

# అర్షదీప్ అవుట్‌పై ఫించ్ ఫైర్



ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్లో మొదటి మ్యాచ్ వర్షం కారణంగా రద్దైంది. ఇక రెండో మ్యాచ్లో భారత్కు ఓటమి తప్పలేదు. అయితే, ఇక్కడ మేనేజ్మెంట్ తీసుకుంటున్న నిర్ణయాలు చర్చకు దారితీశాయి. ఇటు బ్యాటింగ్ ఆర్డర్తో పాటు తుది జట్టులో అర్షదీప్ సింగ్కు అవకాశం ఇవ్వకపోవడంపై విమర్శలు వచ్చాయి. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటాడో అర్థంకావడం లేదని మాజీలు అభిప్రాయపడుతున్నారు. టీమ్ఇండియా టాప్ వికెట్ టేకర్ అర్షదీప్ సింగ్ను బెంచ్కే పరిమితం చేయడం తనను ఆశ్చర్యానికి గురి చేసిందని ఆసీస్ మాజీ కెప్టెన్ ఆరోన్ ఫించ్ వ్యాఖ్యానించాడు. "అర్షదీప్ సింగ్ కచ్చితంగా తుది జట్టులో ఉండాలి. కనీసం మూడో టీ20లోకైనా తీసుకోవాలి. మరీ ఎక్కువగా బ్యాటర్లతోనే వెళ్లినా మ్యాచులు గెలవడం కష్టమని తెలుసు. భారత్ కూడా ఇలా అదనంగా బ్యాటర్ను తీసుకొని ప్రయోగాలు చేస్తోంది. ఇదంతా వరల్డ్ కప్ కోసమే అయినా.. బౌలింగ్ విభాగం కూడా కీలకమే. మెగా టోర్నీలో గెలవాలంటే కేవలం బ్యాటింగ్తోనే అది సాధ్యం కాదు. సరైన కూర్పుతో బరిలోకి దిగాలి. రెండో టీ20లో భారత బౌలర్లు తేలిపోవడానికి కారణం స్కోరు బోర్డుపై తగినన్ని పరుగులు లేవు. ఇంకాస్త అదనంగా ఉండుంటే పరిస్థితి భిన్నంగా ఉండేది" అని ఫించ్ తెలిపాడు. అర్షదీప్ సింగ్ కాకుండా హర్షిత్ రాణాకు తుది జట్టులో అవకాశం దక్కింది.

**అభిషేక్ సూపర్.. :** "అభిషేక్ శర్మ ఇన్నింగ్స్ బాగుంది. ఓ వైపు వికెట్లు పడుతున్నా సరే.. తనదైన శైలిలో దూకుడుగా ఆడుతూనే సంయమనం పాటించాడు. అతడు స్ట్రైకింగ్ వచ్చినప్పుడు ఆసీస్ బౌలర్లకు కష్టంగా మారింది. అయితే, మిచెల్ మార్ష్ మాత్రం అభిషేక్ను ఎక్కువ స్ట్రైకింగ్కు రాకుండా చేయడంలో సఫలమయ్యాడు. లేకపోతే భారత్ ఇంకొన్ని పరుగులు చేసి ఉండేది. అప్పుడు ఆసీస్కు లక్ష్య ఛేదన కాస్త క్లిష్టంగా మారేది" అని ఫించ్ వ్యాఖ్యానించాడు. టీమ్ఇండియా రెండో టీ20లో 125 పరుగులకు ఆలౌటైంది. అందులో అభిషేక్ శర్మ 68 పరుగులు చేయగా.. హర్షిత్ రాణా 35 పరుగులు చేశాడు. మరే ఇతర బ్యాటరూ డబుల్ డిజిట్ చేయకపోవడం గమనార్హం. అనంతరం ఆసీస్ టార్గెట్ను 13.2 ఓవర్లలో ఛేదించింది. దీంతో ఐదు టీ20ల సిరీస్లో 1-0 ఆధిక్యం సాధించింది. మూడో మ్యాచ్ ఆదివారం హొబార్ట్ వేదికగా జరగనుంది.

**కుర్చీలాట వద్దు: రమేశ్ :** "భారత జట్టు మేనేజ్మెంట్ ఇకనైనా కుర్చీలాటను ఆపాలి. బ్యాటింగ్ ఆర్డర్లో తరచూ మారుస్తూ ఉండటం సరికాదు. రెండో టీ20లో ఆసీస్పై 160 లేదా 170 పరుగులు చేసి ఉంటే విజయం సాధించే అవకాశాలు ఉండేవి. తొలి మ్యాచ్లో సూర్యకుమార్ బాగా ఆడలేదా? నాటౌట్గా నిలవలేదా? అయినా సరే రెండో మ్యాచ్లో అతడి స్థానాన్ని మార్చారు. సంజు శాంసన్ను తీసుకొచ్చారు. ఓపెనింగ్ నుంచి ఐదో స్థానం వరకూ ఆడిస్తూనే ఉన్నారు. తిలక్వర్మ నాలుగో స్థానంలో ఆడి ఆసియా కప్ ఫైనల్ను గెలిపించాడు. అతడిని ఇప్పుడు ఐదో స్థానానికి మార్చారు. ఇక దూబెను కాదని హర్షిత్ను పంపించారు. ఎందుకు ఇన్ని మార్పులు చేయడం. దీనివల్ల అందరిలోను అయోమయం కలుగుతుంది అని మాజీ క్రికెటర్ శఠగోపన్ రమేశ్ విమర్శించాడు

సూర్య
హైదరాబాద్
ఆదివారం
2 నవంబర్ 2025
suryachitramagazine@gmail.com
సూర్య సినిమా


# "ది గర్ల్ ఫ్రెండ్" ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అవుతుంది

నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇంటెన్స్, ఎమోషనల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. సరికొత్త ప్రేమ కథగా తెరకెక్కుతున్న ఈ సినిమా ఈ నెల 7న హిందీతో పాటు తెలుగులో.. ఈ నెల 14న, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో మూవీ హైలైట్స్ తెలిపారు నిర్మాతలు ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి.

ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ....

లాక్ డౌన్ టైమ్ లో థియేటర్స్ క్లోజ్ అయ్యాయి. ఆ తర్వాత థియేటర్స్ అన్నీ అందుబాటులోకి వచ్చాయి. ఆ టైమ్ లో స్క్రిప్ట్ డెవలప్ చేసే దశలో ఉన్నాం. థియేటర్స్ అన్నీ ఓపెన్ అయ్యాక ఈ సినిమాను థియేట్రికల్ గా రిలీజ్ చేయాలని అనుకున్నాం. మేము ఈ ప్రాజెక్ట్ టేకోవర్ చేసినప్పటి నుంచి థియేట్రికల్ గానే వెళ్లేందుకు ప్లాన్ చేశాం. ప్రొడ్యూసర్ గా కమర్షియల్ గా మూవీ ఉండాలని కోరుకుంటాం. కానీ మేము రిస్క్ చేసినా ఫర్వాలేదు అనేంత బాగా ఈ స్టోరీ నచ్చింది.

విద్య గారితో మంచి బాండింగ్ ఉంది. ప్రొడక్షన్ వైజ్ డెసిషన్స్ తీసుకోవడంలో ఎలాంటి ఇబ్బంది రాలేదు. మనం లవ్ స్టోరీస్ ను ఎవరో ఒకరి పాయింట్ ఆఫ్ వ్యూలో చెప్పాలి. ఈ కథ హీరోయిన్ కోణంలో ఉంటుంది. అలాంటప్పుడు స్టార్స్ ను ఈ మూవీకి హీరోగా తీసుకోలేం. పర్ ఫార్మర్స్ నే తీసుకోవాలి. దీక్షిత్ మంచి పర్ ఫార్మర్. రశ్మిక లాగే తన క్యారెక్టర్ లో ఆకట్టుకునేలా నటించాడు. ఈ ఏజ్ గ్రూప్ లో నాకు తెలిసిన వాళ్లలో దీక్షిత్ ఈ మూవీకి పర్ఫెక్ట్ అనిపించింది. సినిమా చూశాక మీకూ అదే ఫీల్ కలుగుతుంది.

విద్య కొప్పినీడి మాట్లాడుతూ....

"ది గర్ల్ ఫ్రెండ్" సినిమా కథ విన్నప్పుడే మేము స్టోరీకి బాగా కనెక్ట్ అయ్యాం. ఇది రెగ్యులర్ కమర్షియల్ స్టోరీ కాదు. ఈ సినిమా చూశాక ప్రతి ఒక్కరూ ఒక మెసేజ్ ను తీసుకుంటారు. ఇది కమర్షియల్ ఫార్మేట్ స్టోరీ కాకపోయినా రిస్క్ తీసుకోవాలని నేను ధీరజ్ అనుకున్నాం, మా ఇద్దరికీ కథ బాగా నచ్చింది. సెన్సార్ వాళ్ల దగ్గర నుంచి డైరెక్టర్ కు నేషనల్ అవార్డ్ దక్కుతుందనే ప్రశంసలు వచ్చాయి. ఇద్దరం ప్రొడ్యూసర్స్ కాబట్టి ప్రొడక్షన్ కు సంబంధించిన ఏ వర్క్ అయినా షేర్ చేసుకునే చేశాం. ప్రతి డెసిషన్ కలెక్టివ్ గా డిస్కస్ చేసి తీసుకున్నాం. స్టోరీస్ సెలెక్షన్ విషయంలోనూ ఉమ్మడిగానే నిర్ణయాలు తీసుకుంటాం. మా ప్రాజెక్ట్ వెనక అరవింద్ గారి సపోర్ట్ ఎప్పుడూ ఉంటుంది.

లవ్ స్టోరీస్ చూడటానికి బాగుంటాయి. యూత్, ఫ్యామిలీ ఆడియెన్స్ అంతా చూసి ఎంజాయ్ చేస్తారు. లవ్ స్టోరీస్ లోనే ఏదైనా కొత్తగా ఉండి స్ట్రాంగ్ ఫీల్ ఉంటే అలాంటి సినిమాలు చేయాలని అనుకుంటాం. వుమెన్ సెంట్రిక్ అని కావాలని సెలెక్ట్ చేసుకున్నది కాదు కథ ఆ తరహాలో ఉంటుంది. "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా రియల్ ఇన్సిడెంట్స్ తో ఇన్స్ పైర్ అయి రాసినా, మిగతా అంతా స్క్రిప్ట్ చేసుకున్నదే.






# 'పెద్ది' నుంచి అచ్చియ్యమ్మగా జాన్వీ

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హైలీ యాంటిసిపేటెడ్ రూరల్ యాక్షన్ డ్రామా 'పెద్ది' చిత్రీకరణ శరవేగంగా కొనసాగుతోంది. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్గా నటిస్తోంది. వృద్ధి సినిమాస్ బ్యానర్పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ భారీ ప్రాజెక్ట్ను మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ ప్రతిష్టాత్మకంగా సమర్పిస్తు న్నాయి. ఈ చిత్రం నుండి ఫస్ట్ లుక్ పోస్టర్లు, గ్లింప్స్ , వర్కింగ్ స్టిల్స్ స్ట్రాంగ్ బజ్ను క్రియేట్ చేశాయి. మేకర్స్ రెండు డిఫరెంట్ పోస్టర్ల ద్వారా అచ్చియ్యమ్మగా జాన్వీ కపూర్ ఫస్ట్ లుక్ను విడుదల చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్లో జాన్వీ కపూర్ అద్భుతంగా కనిపించింది. రస్టిక్ ప్రింటెడ్ చీర, సంప్రదాయ నగలు, సన్గ్లాసెస్తో స్టైలిష్గా మైక్ ముందు ధైర్యంగా నిలబడి ఉన్న ఆమె లుక్ చూసి ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. పోస్టర్ పండుగ వాతావరణాన్ని క్రియేట్ చేసింది. రెండో పోస్టర్లో బ్లూ చీరలో జీప్పై నిలబడి, ధైర్యంగా అభివాదం చేస్తూ కనిపిస్తుంది. ఇది ఆమె పాత్రలోని సోషల్ ఇంపాక్ట్ , ఆత్మవిశ్వాసాన్ని చక్కగా ప్రజెంట్ చేసింది. ఫియర్స్ అండ్ ఫియర్లెస్ అనే టైటిల్ కి తగినట్లుగా ఈ పోస్టర్లలో జాన్వీ పూర్తిగా మాసీ లుక్తో ఆకట్టుకుంటోంది. శివ రాజ్కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ ఈ చిత్రంలో ప్రముఖ పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి అకాడమీ అవార్డు విన్నర్ ఎఆర్ రెహమాన్ సంగీతం సమకూరుస్తున్నారు, ప్రఖ్యాత సినిమాటోగ్రాఫర్ ఆర్ రత్నవేలు డీవోపీగా పని చేస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్. పెద్ది మార్చి 27, 2026న గ్రాండ్ పాన్-ఇండియా విడుదల కానుంది.

# వణుకు పుట్టించేలా 'శంబాల' ట్రైలర్

వెర్సటైల్ హీరో ఆదిసాయికుమార్ నటించిన మిస్టికల్ థ్రిల్లర్ 'శంబాల: ఎ మిస్టికల్ వరల్డ్' ప్రస్తుతం అందరిలోనూ బజ్ను క్రియేట్ చేస్తూ ట్రెండ్ అవుతోంది. మరింత హైప్ను పెంచేలా రెబల్ స్టార్ ప్రభాస్ ఈ చిత్రం ట్రైలర్ను ఆవిష్కరించి, బృందానికి తన శుభాకాంక్షలు తెలిపారు. ఈ ట్రైలర్ను చూస్తే ఆడియె న్స్కి ఓ అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్పీరియెన్స్ను అందించబోతోన్నట్టుగా కనిపి స్తోంది. 'కొన్ని వేల సంవత్సరాల క్రితం పరమశివుడికి, అసురుడికి మధ్య జరిగిన ఓ భీకర యుద్ధం.. ఈ కథకి మూలం' అంటూ సాయికుమార్ గంభీరమైన వాయిస్ ఓవర్తో ట్రైలర్ ఆరంభమైంది. 'అగ్ని పురాణం ప్రకారం ఆకాశంలో సంగ్రామం జరిగినప్పుడు దుష్ట శక్తులు జంతువుల్ని సైతం ఆవహిస్తాయి'.. 'వాళ్లేమో చీమ కుట్టినా శివుడి ఆజ్ఞ అని నమ్ముతారు.. విక్రమ్ ఏమో చావులో సైతం సైన్స్ ఉందనే రకం'.. 'మీరు చెబుతున్న శాస్త్రం మితం.. మీరు తెలుసుకోవాల్సిన మా శాస్త్రం అనంతం' అనే డైలాగ్స్, ట్రైలర్ లోని విజువల్స్, బీజీఎం, యాక్షన్ సీక్వెన్స్ చూస్తుంటే సరైన పాన్ ఇండియా కంటెంట్లా కనిపిస్తోంది. ఆది సాయి కుమార్ యాక్షన్, అప్పియరెన్స్ మరింత పవర్ ఫుల్గా కనిపిస్తున్నాయి. యుగంధర్ ముని మేకింగ్, ప్రవీణ్ కె బంగారి విజువల్స్, శ్రీ చరణ్ పాకాల హాంటింగ్ బీజీఎం నెవ్వర్ బిఫోర్ అనేలా ఉన్నాయి.



ఇక నిర్మాతలు రాజశేఖర్ అన్న భీమోజు, మహీధర్ రెడ్డి ఎక్కడా కాంప్ర మైజ్ కాకుండా ఈ మూవీని భారీ ఎత్తున నిర్మించారని ట్రైలర్ చూస్తేనే తెలు స్తోంది. ఇక ఈ ట్రైలర్లో అర్చన అయ్యర్, స్వశిక, రవివర్మ, మధునందన్, శివ కార్తీక్ పోషించిన ఇతర కీలక పాత్రలను కూడా పరిచయం చేశారు. ఇందులో ప్రతి ఒక్కరి పాత్ర కథనానికి డెప్త్ను తీసుకు వచ్చినట్టు అనిపిస్తోంది.

# 'బైకర్' స్టన్నింగ్ ఫస్ట్ ల్యాప్ గ్లింప్స్

చార్మింగ్ స్టార్ శర్వా స్పోర్ట్స్, ఫ్యామిలీ డ్రామా బైకర్ షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని %ఖఎ% క్రియేషన్స్ నిర్మించింది. ఇటీవలే శర్వా స్పోర్ట్స్ గేర్తో బైకర్ అవతార్లో ఉన్నట్లు చూపించిన ఫస్ట్ లుక్ పోస్టర్కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. శర్వా జిమ్ స్టిల్స్ కూడా వైరల్ అయ్యాయి. ఈరోజు, మేకర్స్ సినిమా ఫస్ట్ ల్యాప్ గ్లింప్స్ను లాంచ్ చేశారు."ఇక్కడ ప్రతి బైకర్ కి ఒక కథ ఉంటుంది. సమయంతో పోరాడే కథ. చావుకి ఎదురెళ్ళే కథ. ఏం జరిగినా పట్టువదలని మొండివాళ్ళ కథ' అనే పవర్ ఫుల్ వాయిస్ఓవర్తో గ్లింప్స్ ప్రారంభమవుతుంది. ఈ లైన్స్ బైకర్



లైఫ్ స్టయిల్, ప్రమాదాలు, పోరాటాలని అద్భుతంగా ప్రజెంట్ చేశాయి. గ్లింప్స్ అద్భుతమైన స్టంట్లతో ఆకట్టుకుంటుంది. 'ఇక్కడ గెలవడం గొప్పకాదు. చివరిదాక పోరాటం గొప్ప' అనే లైన్ ఈ సినిమా స్పిరిట్ను పర్ఫెక్ట్గా చూపించింది. దర్శకుడు అభిలాష్ రెడ్డి కంకర 'బైకర్' ఎసెన్స్ ఈ గ్లింప్స్లోనే అద్భుతంగా చూపించారు. డైలాగ్లు స్ట్రాంగ్గా, విజువల్స్ గ్రిప్పింగ్గా ప్రేక్షకులను సీట్ల ఎడ్జ్లో ఉంచాయి. శర్వానంద్ ఈ పాత్ర కోసం కంప్లీట్ గా ట్రాన్స్ఫార్మ్ అయ్యారు. లీన్, అథ్లెటిక్ లుక్తో ఆ పాత్రకు అవసరమైన డిటర్మిన్డ్ పర్సనాలిటీని అద్భుతంగా చూపించారు. మాళవిక నాయర్ హీరోయిన్గా, అతుల్ కులకర్ణి, బ్రహ్మాజీ కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు. హై స్పీడ్ బైక్ రేసింగ్ సన్నివేశాలను జె. యువరాజ్ అద్భుతంగా క్యాప్చర్ చేశారు. విజువల్స్ లైవ్ రేస్ చూస్తున్న ఫీలింగ్ ఇచ్చాయి. జిబ్రాన్ అందించిన బ్యాక్గ్రౌండ్ స్కోర్ రష్ను మరింతగా పెంచగా, యూవీ క్రియేషన్స్ ప్రొడక్షన్ వాల్యూస్ ప్రతీ ఫ్రేమ్లో కనిపించాయి.

# 'వసుదేవసుతం' నుంచి టైటిల్ సాంగ్

మాస్టర్ మహేంద్రన్ హీరోగా బేబీ చైత్ర శ్రీ బాదర్ల, మాస్టర్ యువ్వాంశ్ కృష్ణ బాదర్ల సమర్పణలో ధనలక్ష్మి బాదర్ల నిర్మాతగా వైకుంఠ్ బోను తెరకెక్కించిన చిత్రం 'వసుదేవసుతం'. రెయిన్బో సినిమాస్ బ్యానర్పై నిర్మిస్తున్న ఈ మూవీకి సంబంధించిన పోస్టర్లు, మోషన్ పోస్టర్, గ్లింప్స్, టీజర్ అందరినీ ఆకట్టుకున్న సంగతి



తెలిసిందే. ఇక తాజాగా ఈ చిత్రం నుంచి టైటిల్ సాంగ్ను హీరో ఆకాష్ జగన్నాథ్ రిలీజ్ చేశారు. 'వసుదేవసుతం దేవం' అంటూ సాగే ఈ పాటను ఆకాష్ జగన్నాథ్ విడుదల చేశారు. చైతన్య ప్రసాద్ అందించిన సాహిత్యం, పవన్-శృతిక సముద్రాల గాత్రం అందరినీ ఆకట్టుకునేలా ఉంది. ఇక మెలోడీ బ్రహ్మ మణిశర్మ మరో చార్ట్ బస్టర్ సాంగ్ ఇచ్చినట్టుగా కనిపిస్తోంది. ఈ లిరికల్ వీడియోలో హీరో హీరోయిన్ జంట చూడముచ్చటగా ఉంది. ఊరి వాతావరణం, గుడిలో చిత్రీకరించిన ఈ పాట అందరినీ కట్టి పడేసేలా ఉంది. ఇక తెర అంతా కూడా కలర్ ఫుల్గా కనిపిస్తోంది. కొరియోగ్రాఫీ కూడా ఎంతో చక్కగా కుదిరినట్టు కనిపిస్తోంది. పాటను రిలీజ్ చేసిన అనంతరం ఆకాష్ జగన్నాథ్ మాట్లాడుతూ..లి 'వసుదేవసుతం' మూవీలోని 'వసుదేవ సుతం దేవం' అనే పాట చాలా బాగుంది. టీం అంతా వచ్చి నన్ను కలిసింది. ఈ పాటను నేను రిలీజ్ చేయడం ఆనందంగా ఉంది. చైతన్య ప్రసాద్ గారి సాహిత్యం, మణిశర్మ సంగీతం బాగుంది. మహేంద్రన్ అద్భుతమైన నటుడు. ఈ చిత్రం ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. రిలీజ్ డేట్కు సంబంధించిన వివరాల్ని త్వరలోనే చిత్రయూనిట్ ప్రకటించనుంది.

# "స్కూల్ లైఫ్" ట్రైలర్ లాంచ్

నైనిషా క్రియేషన్స్ బ్యానర్పై గంగాభవని నిర్మాతగా పులివెందుల మహేష్ రచన దర్శకత్వంలో బాలల దినోత్సవ సందర్భంగా నవంబర్ 14 వ తేదీన దేశవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం స్కూల్ లైఫ్. పులివెందుల మహేష్ హీరోగా నటించగా తనతో జంటగా సావిత్రి, షన్ను నటించారు. హీరో సుమన్, ఆమని, మురళీధర్ గౌడ్ తదితరులు ఈ చిత్రంలో కీలకపాత్రను పోషించారు. ధర్మ జిజి ఈ చిత్రానికి



సినిమాటోగ్రాఫర్గా పని చేయగా నందమూరి హరి, ఎన్టీఆర్(సూపర్ గుడ్ ఫిలిమ్స్) ఈ చిత్రాన్ని ఎడిట్ చేశారు. షేక్ బాజీ ఈ చిత్రానికి సంగీతం అందించగా క్రౌడ్ ఫండింగ్ రూపంలో ఈ చిత్రాన్ని ఆర్థికంగా సమకూర్చారు. విడుదల తేదీ దగ్గర అవుతున్న ఈ సమయంలో దర్శకుడు తన తల్లిదండ్రుల చేతుల మీదగా ఈ చిత్ర ట్రైలర్ లాంచ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా హీరో సుమన్ మాట్లాడుతూ... స్కూల్ లైఫ్ అనే సినిమా నాకు ఎంతో ప్రత్యేకమైనది. ఇప్పటికే ఎన్నో వందల సినిమాలలో నేను నటించినప్పటికీ ఈ సినిమాలోని పాత్ర నా మనసుకు చాలా దగ్గరగా అనిపించింది. ఒక రైతు పాత్రలో రైతులకు అండగా నిలబడేలా నా పాత్ర ఉండబోతుంది. సినిమా షూటింగ్ సమయంలో నాకు ఒక యాక్సిడెంట్ వల్ల కొన్ని రోజులు షూటింగ్ చేయలేకపోయాను. వేరే ఎవరితో అయినా షూటింగ్ చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ మహేష్ ఎక్కడా కాంప్రమైజ్ అవ్వకుండా కేవలం ఆ పాత్రను నేను మాత్రమే చేయాలని పట్టుదలతో నా కోసం వెయిట్ చేసి ఆ పాత్రను నాతో నటించేలా చేశారు. ఆ పాత్ర కోసం నేను పులివెందుల వెళ్లి అక్కడ లొకేషన్స్ లో షూటింగ్ చేస్తున్నప్పుడు అక్కడ ప్రజలను ఎంతగానో అభిమానించారు. ఈ చిత్రంలో ఆమని నాకు భార్యగా నటించారు. ఈ చిత్ర టైటిల్ విషయానికి వస్తే స్కూల్ లైఫ్. అందరికీ ఎప్పటికీ గుర్తుండిపోయే జీవితం అది. ఆ వయసులో ప్రేమ చాలా స్వచ్ఛంగా ఉంటుంది. ఈ చిత్ర షూటింగ్ సమయంలో ఎన్ని కష్టాలు వచ్చినా మహేష్ వాటిని ఎదుర్కొని ఈ చిత్ర షూటింగును సవ్యంగా పూర్తి చేశారు. అందుకే అతను పబ్లిక్ స్టార్ పులివెందుల మహేష్ అయ్యారు. తల్లిదండ్రుల చేతుల మీదగా ఈ చిత్ర టైలర్ లంచ్ చేయడం అనేది ఎంత గొప్ప విషయం. అలాగే ఈ చిత్రానికి ఇతర కాస్ట్, సాంకేతిక నిపుణులు కూడా ఎంతో అద్భుతంగా సపోర్ట్ చేస్తూ వచ్చారు. ఈ చిత్రం ద్వారా ఎంతో మంది కొత్త ఆర్టిస్టులు సినీ పరిశ్రమకు పరిచయం కాబోతున్నారు.

# 'ఛాంపియన్' స్పెక్టాక్యులర్ స్ట్రైకింగ్ టీజర్

యంగ్ హీరో రోషన్ పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా 'ఛాంపియన్'తో అలరించబోతున్నారు. జాతీయ అవార్డు గ్రహీత ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్నారు. జీ స్టూడియోస్ సమర్పణలో స్వప్న సినిమాస్, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ , కాన్సెప్ట్ ఫిల్మ్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. కథల ఎంపికలో, ప్రతిసారీ బ్లాక్బస్టర్లను అందించడంలో స్వప్న సినిమాస్ వెరీ స్పెషల్. ఇప్పటికే విడుదలైన రోషన్, అనస్వర రాజన్ ఫస్ట్ లుక్ పోస్టర్స్, గ్లింప్స్ మంచి హైప్ క్రియేట్ చేశాయి. ఇప్పుడు టీజర్ రిలీజ్ చేశారు మేకర్స్. స్వాతంత్ర్యానికి ముందు హైదరాబాద్లో నివసించే ఆర్మీ మాన్, ఫుట్బాలర్ మైఖేల్ సీ. విలియమ్స్. మైదానంలో ప్రత్యర్థులను సవాలు చేస్తూ తన ప్రతిభను ప్రదర్శించే ఈ యంగ్మ్యాన్కి ఇంగ్లండ్లో రాణి ఎలిజబెత్ను కలుసుకునే అవకాశం దక్కుతుంది. దేశం కోసం ఆడే అవకాశమొచ్చినా, అతని మనసు మాత్రం తన ప్రేయసి వద్దే ఉంటుంది. కానీ జీవితం అతనికి మరిన్ని సవాళ్లు, భావోద్వేగాలు, యుద్ధం, ప్రేమ.. అన్నీ ఒకేసారి ఎదురుచూపిస్తుంది. ఫుట్బాలర్గా రోషన్ పూర్తిగా కొత్త లుక్లో కనిపించాడు. హైదరాబాదీ యాసలో హిందీ మిక్స్ చేసిన అతని డైలాగ్ డెలివరీ చాలా న్యాచురల్గా, క్యారెక్టర్కి తగినట్టుగా ఉంది. యాక్షన్ సన్నివేశాల్లో ఎనర్జీ, రొమాంటిక్ సీన్స్లో ఫినెస్, ఆత్మవిశ్వాసంతో కూడిన అటిట్యూడ్తో రోషన్ ఆకట్టుకున్నాడు. అనస్వర రాజన్ అందంగా కనిపించింది. ఇద్దరి కెమిస్ట్రీ మనసుకు హత్తుకునేలా ఉంది. దర్శకుడు ప్రదీప్ అద్వైతం స్పోర్ట్స్, డ్రామా, యాక్షన్, రొమాన్స్, వార్ అన్నీ ఎలిమెంట్స్లో అద్భుతమైన నారేషన్తో ఆకట్టుకున్నాడు. ప్రొడక్షన్ వాల్యూస్ అద్భుతంగా ఉన్నాయి. ప్రొడక్షన్ డిజైనర్ తోట తరణి ప్రీ-ఇండిపెండెన్స్ కాలాన్ని అద్భుతంగా రీక్రియేట్ చేశారు. సినిమాటోగ్రాఫర్ ఆర్. మధీ వండర్ ఫుల్ విజువల్ క్యాప్చర్ చేశారు.



# రొమాంటిక్ థ్రిల్లర్ "అగ్లీ స్టోరీ"

నందు, అవికా గోర్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'అగ్లీ స్టోరీ'. రియా జియా ప్రొడక్షన్స్ పతాకం మీద సీహెచ్ సుభాషిణి, కొండా లక్ష్మణ్ ఈ చిత్రాన్ని నిర్మించగా ప్రణవస్వరూప్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రానికి శ్రీసాయికుమార్ దారా సినిమాటోగ్రఫీ చేయగా శ్రవణ్ భరద్వాజ్ సంగీతాన్ని అందించారు. శ్రీకాంత్ పట్నాయక్, మిథున్ సోమ ఎడిటింగ్ చేశారు. ఇప్పటికే ఈ చిత్రం నుండి విడుదలైన టైటిల్ గ్లింప్స్, టీజర్, పాటలకు మంచి స్పందన లభించింది. కాగా ఈ చిత్రం నవంబర్ 21వ తేదిన ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు చిత్ర బృందం తెలిపారు. రొమాంటిక్ థ్రిల్లర్ జోనర్ లో రానున్న ఈ చిత్రం కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044